

పాఠకులు, ప్రకటనకర్తలు, ఏజెంట్లు, శ్రేయోభిలాషులకు 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
-డాక్టర్ గిరీష్ కుమార్ సంఘీ
'వార్త' చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్


epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

నిజామాబాద్

: fb.com/vaartha Digital

Published from Nizamabad, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

15-8-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 195 పేజీలు: 10+4 వెల: 6.50



వికసిత్‌భారత్ సందేశంతో పంద్రాగస్టు వేడుకలు
తెలంగాణకు ఒక గ్యాలంటరి, రెండు ప్రెసిడెంట్ మెడల్స్ 2




## పంద్రాగస్టుకు గోల్కొండ ముస్తాబు

### మువ్వన్నెల జెండా ఎగురవేయనున్న సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు14:** ఆగస్టు 15వ తేదీన జరిగే స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో రాష్ట్రానికి చెందిన ప్రముఖులు ఆయా జిల్లాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించనున్నారు. ఈ మేరకు సిఎం రామకృష్ణారావు జిల్లాల్లో ఆవిష్కరించే ప్రముఖుల పేర్లను పేర్కొంటూ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. సిఎం రేవంత్‌రెడ్డి గోల్కొండ కోటలోని రాణిమహల్ దగ్గర ఉదయం 10 గంటలకు జాతీయ జెండాను ఆవిష్కరించనున్నారు. >>2



జాతినుద్దేశించి ప్రసంగిస్తున్న రాష్ట్రపతి ముర్ము

## 'ఆపరేషన్ సిందూర్' చరిత్రాత్మకం

### స్వాతంత్ర్య దినోత్సవ సందేశంలో రాష్ట్రపతి ముర్ము

**న్యూఢిల్లీ, ఆగస్టు 14:** భారత రక్షణ చరిత్రలో 'ఆపరేషన్ సిందూర్' ఒక చారిత్రాత్మక మైలురాయిగా నిలుస్తుందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కొనియాడారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం జాతినుద్దేశించి ఆమె ప్రసంగిస్తూ, ఉగ్రవాదంపై భారత్ అనుసరిస్తున్న కఠిన వైఖరిని స్పష్టం చేశారు. కశ్మీర్‌లోని పహల్గామ్‌లో అమాయక యాత్రికులపై జరిగిన ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించారు. ఈ సంవత్సరం దేశం ఉగ్రవాద >>2

## మేఘ విస్ఫోటం జమ్ము- కాశ్మీర్‌లో వర్షబీభత్సం

### కిష్టావర్, పహాల్గాంలో క్లౌడ్ బరస్ట్

### మాచైల్ యాత్ర మార్గంలో 50 మంది యాత్రికులు మృతి

### 220 మందికి పైగా ఆచూకీ గల్లంతు

### హిమాచల్‌లోనూ కుంభవృష్టి



జమ్మూలోని కిష్టావర్ డివిజన్‌లో క్లౌడ్ బరస్ట్ దృశ్యం

**శ్రీనగర్, ఆగస్ట్ 14:** జమ్మూ కాశ్మీర్ కిష్టావర్ జిల్లా పద్దార్ సబ్ డివిజన్ పరిధిలోని చిషోటీ గ్రామ పరిసర ప్రాంతంలో గురువారం మేఘ విస్ఫటనం సంభవించింది. ఆ క్రమంలో 40 మంది మరణించారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. మాచైల్ మాతా యాత్ర మార్గంలో ఈ గ్రామం ఉండడంతో మృతుల సంఖ్య మరింతగా పెరగవచ్చని ప్రభుత్వ అధికారులు భావిస్తున్నారు. సుమారు 220మందికిపైగా ఆచూకీ గల్లంతయినట్లు అధికారులు >>2



మహబూబ్‌నగర్ జిల్లా మూసాపేట మండలంలో గొర్రెలను వరదనీటినుండి కాపాడుతున్న పోలీసులు

## మరో మూడు రోజులు అతి భారీ వర్షాలు

### కుండపోత వానలతో తెలంగాణ అతలాకుతలం

### సహాయక చర్యలు ముమ్మరం చేసిన అధికారులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు14:** తెలంగాణలో మరో మూడురోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. పశ్చిమ మధ్య బంగాళాఖాతం, దాన్ని ఆనుకొని ఉన్న వాయువ్య బంగాళాఖాతంలో ఉత్తరాంధ్ర, దక్షిణ ఒడిశా తీరాలను ఆదనుకొని ఉన్న అల్పపీడన ప్రాంతం కొనసాగుతుందని.. దీనికి అనుబంధంగా ఉపరితల ఆవర్తనం సగటు సముద్రమట్టానికి 7.6 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి.. దక్షిణదిశగా వొంగి ఉందని పేర్కొంది. రాబోయే 24గంటల్లో దక్షిణ ఒడిశా, ఉత్తర కోస్తాంధ్ర మీదుగా పశ్చిమ >>2

## ఆ 65 లక్షల మంది ఓటర్ల జాబితా వెల్లడించండి 2

### ఇసికి సుప్రీం కోర్టు ఆదేశం

## పొంగిపొర్లుతున్న ఊసీ, మూసీ

### తెగిన దారులు, చెర్వు కట్టలు

### నదిలో మునిగిన శివాలయం



ధారూరు మండలం అంపల్లిలో గండిపడిన చెరువు

**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** వర్ష భీభత్సానికి వికారాబాద్ జిల్లా అతలాకుతలమైంది. రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఎటు చూసినా జలమే జలం. బుధవారం రాత్రి జలాశయాలు ఉప్పొంగి ప్రవహించాయి. ప్రాజెక్టులు తమ సామర్థ్యానికి మించి జలం ప్రవహిస్తోంది. చెర్వులు, కుంటలు, కత్వలు అలుగెల్లిపోయాయి. కోటపల్లి, జుంటుపల్లి, లఖ్నాపూర్, శివసాగర్, జినుగుర్తి, కొంశెట్టిపల్లి, సర్పన్‌పల్లి తదితర సాగునీటి ప్రాజెక్టులు నిండిపోయాయి. రాజధానికి మంచినీటిని అందించే ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్‌ల ప్రధాన ఆధారమైన ఈసీ, మూసీ నదులు ఉధృతంగా ప్రవహించాయి. వికారాబాద్‌లో జన్మించి నవాబ్‌పేట మండలం మీదుగా ప్రవహించే మూసీ నది, పూడూరు మండలం నుంచి ఈసీ నది ప్రవాహంతో జలాశయాలకు పుష్కలంగా నీరు చేరింది. జిల్లాలో అత్యధికంగా పరిగి మండలంలో 13 సెం.మీ వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు.బంట్వారం మండలంలో 2 సెం.మీ మాత్రమే నమోదైంది. దోమ మండలంలో 11 సెంటీమీటర్లు, పూడూరు, ధారూరులో 10, వికారాబాద్‌లో 8, కొడంగల్‌లో 7.5, బషీరాబాద్‌లో 7.3 సెంటీమీటర్ల చొప్పున నమోదైంది. బొంరాస్‌పేట పెద్ద చెర్వు, దోమ చెర్వులు అలుగెల్లి ప్రవహించాయి. జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్, ఎస్పీ నారాయణరెడ్డి జిల్లా అంతటా పర్యవేక్షించారు. పరిస్థితిని సమీక్షించి సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. తాండూరు, బషీరాబాద్, యాలాల, ధారూరు మండలాల మీదుగా ప్రవహించే కాగ్నా, కాకరవేణి నదులో గంటల తరబడి ఉప్పొంగి ప్రవహించాయి. ఈజలాలు కర్ణాటకలోని యాద్గిర్ వద్ద బీమా ఉపనదిలో సంగమించి కృష్ణా నదిలో కలుస్తాయి. కాగ్నా ఉధృతికారణంగా కోకట్, ధారూరు ప్రాంతాలలో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. వాహనాలు వెళ్లకుండా రెవెన్యూ, పోలీసులు కట్టుదిట్టంగా వ్యవహరించారు. బషీరాబాద్ మండలం జీవన్గి వద్ద కాగ్నానదిలో వెలసినరామలింగేశ్వర ఆలయం నీటిలో మునిగిపోయింది. ప్రతియేటా భారీ వర్షాలకు ఈ ఆలయం నీట మునుగుతుంది. కొడంగల్ నియోజకవర్గంలో ముశ్రిఫా – కొస్గి మార్గంలో తాత్కాలిక వంతెన కొట్టుకుపోయింది. దాంతో రాకపోకలను నిలిపివేశారు. రుద్రారం పరిసరాలలో నూతనంగా నిర్మిస్తున్న రహదారి వర్షాలకు భారీగా దెబ్బతిన్నది. ధారూరు మండలం అంపల్లి వద్ద చెర్వు ప్రమాద స్థితికి చేరుకుంది. ఈ చెర్వుకు భారీగా గండిపడింది. సీఎం రేవంత్‌రెడ్డి, స్పీకర్ ప్రసాద్‌కుమార్, ఎమ్మెల్యేలు రామ్మోహన్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి ఎప్పటికప్పుడు పరిస్థితి తెలుసుకున్నారు. ప్రజలకు ఎలాంటి ఆపద రాకుండా చూడాలని సీఎం అధికారులను ఆదేశించారు.




79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా, స్వదేశీని స్వీకరించి, స్వావలంబన భారతదేశాన్ని నిర్మించాలని ప్రతిజ్ఞ చేయండి.



**ఆర్థిక స్వాతంత్ర్యం** ఆక్స్‌ఫామ్ గ్లోబల్, యు.కె. మరియు మరికొన్ని ఏజెన్సీలు నిర్వహించిన ఆర్థిక స్వేచ్ఛ సర్వేలు 1765 మరియు 1900 మధ్య కాలంలో విదేశీ కంపెనీలు మరియు దురాక్రమణదారులు భారతదేశం నుండి 100 ట్రిలియన్ డాలర్లకు పైగా విలువైన ఆస్తులను దోచుకున్నాయని వెల్లడించాయి. నేటికీ, అనేకవిదేశీ కంపెనీలు వాణిజ్యం పేరుతో దేశం నుండి లక్షల కోట్ల రూపాయలను దోచుకుంటున్నాయి. ఈ దోపిడీని స్వదేశీ ద్వారా ఆపివేసి భారతదేశాన్ని ఆర్థిక సూపర్ పవర్‌గా మారుస్తామని స్వామీజీ ప్రతిజ్ఞ చేశారు. దాతృత్వానికి సంపద - పతంజలి తన లాభాలలో 100% భారత మాత సేవలో పెట్టుబడి పెడుతోంది. అది అలాగే చేసింది, చేస్తోంది కూడా మరియు అలాగే కొనసాగుతుంది. నేడు, స్వాతంత్ర్య దినోత్సవం నాడు, మాతృదేశం కోసం అమరవీరుల కలల సాఫల్యానికి 100% స్వదేశీని స్వీకరించాలని ప్రతిజ్ఞ చేద్దాం.

**విద్యా స్వేచ్ఛ** 1835లో మెకాలే తీసుకొచ్చిన బానిసత్వానికి దారితీసే విద్యా వ్యవస్థను కూల్చివేయండి. మీ పాఠశాలలను భారతీయ శిక్షా బోర్డు (BSB)తో అనుబంధించండి. గొప్ప వ్యక్తిత్వాలు, నాయకత్వ నైపుణ్యాలు మరియు వ్యక్తిత్వం కలిగిన యువతరాన్ని పెంచడానికి భారతమాతను బానిసత్వ విద్య నుండి విముక్తి చేయడానికి BSBతో అనుబంధించబడిన పాఠశాలల్లో మీ పిల్లలకు విద్యను అందిస్తామని ప్రతిజ్ఞ చేయండి.

**వైద్య స్వేచ్ఛ** పతంజలి మరియు ఆయుర్వేదాన్ని అప్రతిష్టపాలు చేయడానికి డ్రగ్ మాఫియా మరియు వైద్య మాఫియా చేసిన కుట్ర విఫలమైంది. చివరికి నిజం గెలిచింది. వ్యాధులను నిర్వహించడానికి సింథటిక్ మందులను బహిష్కరించండి. యోగా మరియు ఆయుర్వేదంతో వ్యాధులను వదిలించుకోవడానికి, దేశవ్యాప్తంగా విస్తరించి ఉన్న 10,000 కంటే ఎక్కువ పతంజలి కేంద్రాలలో వైద్య చికిత్స తీసుకోండి. పతంజలి పరిశోధన మరియు ఆధారాల ఆధారిత మందులను స్వీకరించండి. ఉచిత వైద్య సంప్రదింపుల కోసం సంప్రదించండి: 18002961111

ఉత్తమ ఇంటిగ్రేటెడ్ చికిత్స కోసం పతంజలి వెల్నెస్, యోగగ్రామ్, నిరామయంకు రండి. బుకింగ్ కోసం సంప్రదించండి: 8954666111, 8954666222 %ఔ%ఉదయం 6 నుండి రాత్రి 10 వరకు%ి

**సైద్ధాంతిక మరియు సాంస్కృతిక స్వేచ్ఛ** సనాతన ధర్మాన్ని యుగ ధర్మంగా స్థాపించడానికి పతంజలి సంస్థ మరియు వ్యవస్థలో చేరండి, శాశ్వత విలువలు, ఆదర్శాలు మరియు జీవన సూత్రాలను రూపొందించడం ద్వారా సనాతన ధర్మం ప్రతి వ్యక్తి జీవనశైలి. యోగా గురువు స్వామి రామ్‌దేవ్ జీని ప్రతిరోజూ ఉదయం 5:00 నుండి 7:30 వరకు మరియు రాత్రి 8:00 గంటలకు आस्था LIVE ఛానెల్‌లో చూడండి. ఛానల్ లేదా ప్రతి ఉదయం 7:56 గంటలకు INDIA TV ఛానల్ & రాత్రి 9:00 గంటలకు संस्कार THE CHANNEL OF INDIA



**దంత సంరక్షణ** దేశంలోనే నంబర్ 1 టూత్‌పేస్ట్ మరియు తాజాదనం యొక్క కొత్త అవతార్ దంత్ కాంతి ఫ్రెష్ యాక్టివ్ జెల్.

**కేశ సంరక్షణ** ఈ ఉత్పత్తులు జుట్టు రాలడం మరియు చుండ్రు మొదలైన వాటిని ఆపడానికి మూలికల శక్తితో సహజ పోషణను అందిస్తాయి.

**వ్యక్తిగత సంరక్షణ** కలబంద, పసుపు, గులాబీ మొదలైన వాటి అద్భుత లక్షణాలను కలిగివున్న ఉత్పత్తులతో సహజంగా మెరిసే చర్మాన్ని పొందండి.



**ఆహార ఉత్పత్తులు** ఈ శ్రేణిలో దేశంలోనే నంబర్ 1 ఆవు పాల బిస్కెట్లు, ట్రాన్స్ ఫ్యాట్స్ లేని మరియు శుద్ధి చేసిన పిండి ఆరోగ్యకరమైన కుకీలు మరియు నూడుల్స్, దేశంలో నంబర్ 1 ఆవు నెయ్యి, ఆవాల నూనె, రైస్ బ్రాన్ ఆయిల్ మరియు ఇతర ఆరోగ్యకరమైన ఉత్పత్తులు ఉన్నాయి.

**ఆరోగ్య సంరక్షణ** పతంజలి మందులన్నింట దేనిపైనా నిషేధం లేదు. మా అన్ని మందులు పతంజలి కేంద్రాలు మరియు ప్రధాన దుకాణాలలో అందుబాటులో ఉన్నాయి.

**ఇంటింట సంరక్షణ** హానికరమైన రసాయనాలతో తయారు చేసిన ఉత్పత్తులను బహిష్కరించండి మరియు దేశ సేవకు దోహదపడటానికి పతంజలి స్వదేశీ మరియు సాత్విక ఉత్పత్తులను స్వీకరించండి.



ఇటీవల వీధి కుక్కలపై సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను వ్యతిరేకిస్తూ గురువారం ముంబయిలో ఆందోళన జరిపిన టివి నటి మోనా వాసు, వివిధ జంతు హక్కుల సంస్థల కార్యకర్తలు

# హైదరాబాద్-శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్

### రూ.7,668 కోట్లతో నిర్మాణానికి కేంద్రం సమ్మతి

**హైదరాబాద్, ఆగస్టు 14, ప్రభాతవార్త:** హైదరా బాద్ నుంచి శ్రీశైలం (ఎన్ హెచ్ 765) వరకు నాలుగు లేన్ల ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పచ్చజెండా వూపి నట్లు తెలిసింది. నల్లమల అటవీ ప్రాంతం, అమ్రాబాదన టైగర్ రిజర్వ్ నల్లమలఅటవీ ప్రాం తం కావడంతో వన్యప్రాణుల ఆవాసం దెబ్బతిన కుండా రూ.7,668 కోట్ల వ్యయంతో నిర్మాణం కోసం చేసిన ప్రతిపాదనలకు సమ్మతి లభించిన ట్లు తెలిసింది. హైదరాబాద్-శ్రీశైలం మార్గం లో రాత్రి 9 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు ఎలాంటి వాహనాలు రాక పోకలు చేయ కుండా నిషేధం అమలు సాంప్రదాయంగా వస్తున్నది. రాత్రివేళల్లోనే పెద్ద పులులు, వన్యప్రాణులు ఎక్కువ సంచరిస్తాయి. ఎలివేటెడ్ కారిడార్ అనేది నిర్మిస్తే వన్యప్రాణులపై ప్రభావం పడుతుందని నిపుణులు భావిస్తున్నారు. ఆ ప్రతిపాదన రాగానే జాతీయ పులుల సంరక్షణ మండలి అనుమతి లభించదని భూగర్భ రహదారి ఏర్పాటు



చేయొచ్చన్న ప్రచారం కూడా జరిగింది. ఎల్ఎల్బిసి సొరంగంలో సహాయ చర్యల్ని పరిశీలించేందుకు వచ్చిన కేంద్ర ఉపరితల రవాణా శాఖ ముఖ్య అధికారి ఒకరు ఈ రహదారి విస్తరణకు భూగర్భ మార్గం నిర్మాణంపై అధ్యయనం చేయాలని కేంద్ర ఉపరితల రవాణా ప్రాంతీయ అధికారికి సూచించారు. హైదరాబాద్ శ్రీశైలం నేషనల్ హైవేను మన్ననూరు నుంచి ఫర్హాబాద్, వటవర్లపల్లి, దోమలపెంట మీదుగా పాతాళగంగ వరకు రోడ్డు విస్తరించాలని అధికారులు ప్లాన్ చేశారు. ఇందుకు మొత్తం దూరం 62.5 కి.మీ నిర్మాణం జరగనుంది. కేవలం మన్ననూరులోనే 3.7 కి.మీ రోడ్ల నిర్మాణం. అటవీయేతర మార్గం కూడా ఉంది. మిగతా 58.8 కి.మీ. టైగర్ రిజర్వు పరిధిలోకి వస్తుంది. ఈ మార్గంలో భూగర్భం గుండా నిర్మాణంపై అధ్యయనం చేస్తున్నారు. ప్రస్తుతం రహదారి అనేక మలుపులతో ఉండగా, భూగర్భం గుండా అయితే నేరుగా ఉంటుందని అధికారులు భావించారు. ఇందుకు దూరం కూడా 12 కి.మీ. వరకు తగ్గే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో కొద్ది వారాల్లోనే ప్రైవేటు సంస్థతో అధ్యయనం చేయించి నారు. ఎస్ఎల్బిసి ప్రమాద సంఘటనను కూడా పరిగణలోకి తీసుకొని షీర్‌జోన్స్ అధికంగా ఉండటంతో గతంలో ప్రతిపాదించిన ఎలివేటెడ్ కారిడార్‌కే స్వల్ప మార్పులతో కేంద్రం త్వరలో ఆమోదం తెలిపేందుకు సన్నద్ధమైనట్లు తెలిసింది. శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్‌ను 45.2 కి.మీ ప్రతిపాదించారు. ఎట్-గ్రేడ్ మొత్తం పొడవు 9.7 కలిపి మొత్తంగా 54.915కిమి నిడివితో ఈ కొత్త నిర్మాణం ఉండబోతుంది.

# ఆ 65 లక్షల మంది ఓటర్ల జాబితా వెల్లడించండి

### ఇసికి సుప్రీం కోర్టు ఆదేశం

### తొలగించిన ఓటర్ల పేర్లు 19 తేదీలోగా వెబ్‌సైట్‌లో ఉంచాలన్న కోర్టు

**న్యూఢిల్లీ, ఆగస్టు 14:** బీహార్‌లో ఓటర్ల ప్రత్యేక సవరణకు సంబంధించిన వివాదంపై ఎన్నికల కమిషన్ సుప్రీంకోర్టుకు గురువారం తన వాదలను సమర్పించింది. నిర్ణయాలు తీసుకునే అధికారం తమకు ఉందని ఈసీ పేర్కొంది. చనిపోయిన, వలస వచ్చిన, బదిలీ అయిన ఓటర్ల జాబితాను సుప్రీంకోర్టుతో పంచుకునేందుకు ఈసీ అంగీకరించింది. ఈ సందర్భంగా ఈ నెల 19 వరకు ఓటర్ల జాబితా నుంచి తొలగించబడిన 65లక్షల మంది ఓటర్ల గుర్తింపును బహిర్గతం చేయాలని సుప్రీంకోర్టు ఈసీని ఆదేశించింది. ఈనెల 22 నాటికి సమ్మతి నివేదికను సమర్పించాలని సూచించింది. విచారణ సందర్భంగా రాజకీయ ద్వేషపూరిత వాతావరణంలో పని చేస్తున్నప్పటికీ వివాదాస్పదం కానీ నిర్ణయం ఏదీ లేదని ఈసీ పేర్కొంది. రాజకీయ పార్టీల మధ్య సంఘర్షణలో చిక్కుకున్నామని వారు గెలిస్తే ఈవీఎంలు మంచివని అంటారని లేకపోతే నిందలు వేస్తారని ఆరోపించింది. ఓటర్ల ప్రత్యేక సవరణ నేపథ్యంలో బీహార్‌లో దాదాపు 6.5కోట్ల మంది ఎలాంటి పత్రాలు సమర్పించాల్సిన అవసరం లేదని ఎన్నికల సంఘం తెలిపింది. అయితే, చనిపోయిన, వలసవచ్చిన, బదిలీ ఓటర్ల వివరాలను ఎందుకు చెప్పడం లేదని ఈసీని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. డిస్‌ప్లే బోర్డులు, వెబ్‌సైట్‌లో ఈ పేర్లను ఎందుకు అందుబాటులో ఉంచలేదని నిలదీసింది. దాంతో బాధితులు 30 రోజుల్లో దిద్దుబాటు చర్యలు తీసుకునేందుకు వీలుంటుందని చనిపోయిన, బదిలీ అయిన, వలస వెళ్లిన వ్యక్తుల జాబితాను రాజకీయ పార్టీలకు ఇచ్చామని ఈసీ సర్వోన్నత న్యాయసానికి తెలిపింది.

## బంజారాహిల్స్ పెద్దమ్మ గుడి వివాదం.. ఆదేశాలు జారీ చేసిన హైకోర్టు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు14:** బంజారాహిల్స్ రోడ్ నెం.12 పెద్దమ్మ గుడి కూల్చివేతపై గురువారం) హైకోర్టు విచారణ చేపట్టింది. పెద్దమ్మ తల్లి విగ్రహాన్ని భద్రంగా భద్రపరచాలని సూచించింది. విగ్రహం కూల్చివేతపై పూర్తి వివరాలు సమర్పించాలని ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను ఈ నెల 18కు వాయిదా వేసింది. పెద్దమ్మ గుడి కూల్చివేతపై హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ నమోదైంది. అక్రమంగా కూల్చిన ఆలయాన్ని తక్షణమే నిర్మించాలని పల్లె వినోద్ కుమార్ అనే న్యాయవాది పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై గురువారం విచారణ చేపట్టిన న్యాయస్థానంవిగ్రహాన్ని భద్రపరిచి..కూల్చివేతలకు గల ఆధారాలను సమర్పించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. బంజారాహిల్స్‌లోని పెద్దమ్మగుడి కూల్చివేతపై కొద్ది రోజులుగా వివాదం సాగుతోంది. కూల్చివేతకు నిరసనగా హిందూ సంఘాలు పెద్దఎత్తున నిరసనలు తెలిపారు.ఈ మేరకు గత మంగళవారం కుంకుమార్చాన పూజకు పిలుపునిచ్చారు హిందూ సంఘాల ప్రతినిధులు.ఈ పిలుపుతో పోలీసులు అప్రమత్తమయ్యారు. బంజారాహిల్స్‌కు వెళ్లే అన్ని మార్గాలనూ మూసివేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పెద్దమ్మగుడి దగ్గర భారీగా పోలీసులను మోహరించారు. కాగా, తాజాగా ఈ ఘటనపై హైకోర్టులో విచారణ జరిగింది.

# 'ఆపరేషన్ సిందూర్' చరిత్రాత్మకం

>> భూతాన్ని ఎదుర్కోవలసి వచ్చిందని రాష్ట్రపతి ఆవేదన వ్యక్తం చేశారు. పహల్గామ్‌లో అమాయకులైన పర్యాటకులపై జరిగిన దాడి పిరికి పందల చర్య, అత్యంతఅమానుషమని అన్నారు. అయితే, ఈ దాడికి భారత్ అత్యంత వేగంగా, నిర్ణయాత్మకంగా బదులిచ్చిందని తెలిపారు. మన సాయుధ బలగాలు స్పష్టమైన వ్యూహంతో, సాంకేతిక సామర్థ్యంతో సరిహద్దు ఆవల ఉన్న ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేశాయి. ఉగ్రవాదంపై మానవాళి చేస్తున్న పోరాటంలో ఆపరేషన్ సిందూర్ చరిత్రలో నిలిచిపోతుందని రాష్ట్రపతి వివరించారు. భారత్ తన పౌరుల రక్షణ విషయంలో ఎట్టిపరిస్థితుల్లోనూ వెనుకాడబోదని ఆమె తేల్చిచెప్పారు. మేము ఎప్పుడూ దురాక్రమణకు పాల్పడము, కానీ మా పౌరులను కాపాడుకోవడానికి, ప్రతీకారం తీర్చుకోవడానికి ఏమాత్రం వెనుకాడబోమన్న ధృఢనిర్ణయాన్ని ప్రపంచం గుర్తించిందని ముర్ము పేర్కొన్నారు. ఈ విషయాన్ని వివిధ దేశాలకు వివరించడంలో పార్లమెంటరీ ప్రతినిధి బృందాలు కీలక పాత్ర పోషించాయని, ఇది దేశ ఐక్యతకు నిదర్శనమని ప్రశంసించారు. రక్షణ రంగంలో 'ఆత్మనిర్భర్ భారత్' సాధించిన పురోగతికి ఆపరేషన్ సిందూర్ ఒక పరీక్షలా నిలిచిందని రాష్ట్రపతి అభిప్రాయపడ్డారు. దేశంలో తయారీ రంగం కీలక స్థాయికి చేరుకుంది. భద్రతా అవసరాల్లో చాలా వరకు మనం స్వయం సమృద్ధి సాధించామని అన్నారు. అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రస్తావిస్తూ, డిజిటల్ చెల్లింపులు, పట్టణ మౌలిక వసతులు, వ్యవసాయ సంస్కరణల్లో దేశం సాధించిన ప్రగతిని అభినందించారు. అమృత్ వంటి పథకాలు, 4జీ కనెక్టివిటీ విస్తరణ గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజల జీవితాలను మెరుగుపరిచాయని అన్నారు. పర్యావరణ పరిరక్షణపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని, భూమి, నదులు, పర్వతాలు, జీవరాశులతో మన సంబంధాన్ని పునర్నిర్వచించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రసంగం చివరలోసైనికులు, పోలీసులు, ప్రభుత్వ ఉద్యోగులు,న్యాయవ్యవస్థ సభ్యులు, దౌత్యవేత్తలు,ప్రవాసభారతీయులకు ఆమెస్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## వారం - వర్జ్యం

15-08-2025,శుక్రవారం
(స్వాతంత్ర్య దినోత్సవం, శ్రీకృష్ణాష్టమి)
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
శ్రావణ మాసం, దక్షిణాయణం
వర్ష ఋతువు, కృష్ణపక్షం
సప్తమి రా.11.50
అశ్విని ఉ.7.36
వర్జ్యం : సా.4.36-6.06
దు.ఉ.8.24-9.15, 2) మ.12.38-1.29
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం :** ఉద్యోగాలలో ప్రోత్సాహకరంగా ఉంటుంది. వృత్తి, వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు.

**వృషభం :** రాజకీయ, పారిశ్రామిక రంగాలలోని వారికి ప్రోత్సాహకరంగా ఉంటుంది.

**మిథునం:** ఆకస్మిక ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి. దూరప్రాంతాల నుండి శుభవార్తలు అందుకుంటారు.

**కర్కాటకం :** బంధువులు, సోదరులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. వస్తు సేకరణ.

**సింహం:** మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది.

**కన్య :** నూతన పెట్టుబడులకు తగిన ఫలితం దక్కుతుంది. ఆస్తి విషయంలో ఒప్పందాలు కుదురుతాయి.

**తుల :** ఉద్యోగులకు పదోన్నతులు పొందుతారు. నూతన కాంట్రాక్టులు దక్కుతాయి.

**వృశ్చికం:** రాజకీయ, కళారంగాలలోని వారికి విదేశీపర్యటన యోగం.

**ధనుస్సు:** పనులు సకాలంలో పూర్తిచేస్తారు. బంధువులనుండి శుభవార్తలు అందుకుంటారు.

**మకరం:** సంఘసేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. ఆభరణాలు కొనుగోలుచేస్తారు.

**కుంభం:** నూతన కార్యక్రమాలు చేపట్టి విజయవంతంగా పూర్తిచేస్తారు. వాహన యోగం.

**మీనం :** సంఘసేవా కార్యక్రమాలలో పాల్గొంటారు. నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# జమ్ము- కాశ్మీర్‌లో వర్షబీభత్సం

>>చెపుతున్నారు. 70 మందిని ఇప్పటివరకూ సహాయక బృందాలు రక్షించాయి. ఈ ఘటనపై సమాచారం అందుకున్న జిల్లా యంత్రాంగం ఆ ప్రాంతానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టింది. అలాగే ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, భద్రతా దళాలు, పోలీసులు సంయుక్తంగా ఈ సహాయక చర్యలో పాల్గొన్నారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయని కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ వెల్లడించారు. అయితే ఈ వర్షాల కారణంగా మరణించిన వారి సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కిష్టావర్ డిప్యూటీ కమిషనర్ పంకజ్ కుమార్ శర్మ సహాయక చర్యలను దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. జమ్మూ కశ్మీర్ గవర్నర్ మనోజ్ సిన్హా స్పందించారు. భారీ వర్షాల కారణంగా 38 మంది మరణించడం పట్ల ఆయన దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలు ఆయన సానుభూతి తెలిపారు. అలాగే సహాయక చర్యలు తీసుకోవాలంటూ పౌర, పోలీస్, ఆర్మీ, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ అధికారులకు ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు. మరోవైపు ఈ ఘటనపై జమ్మూ కశ్మీర్ గవర్నర్ మనోజ్ సిన్హా స్పందించారు. భారీ వర్షాల కారణంగా 38 మంది మరణించడం పట్ల ఆయన దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలు ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే సహాయక చర్యలు యుద్ధ ప్రాతిపదికన తీసుకోవాలంటూ పౌర, పోలీస్, ఆర్మీ, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ అధికారులకు ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు. ఇంకోవైపు దేశ రాజధాని ఢిల్లీతోపాటు హిమాచల్‌ప్రదేశ్‌లలో ఎడ తెరపి లేకుండా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ రోజు అంటే గురువారం ఢిల్లీ, పరిసర ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ వెల్లడించింది. ఇక హిమాచల్ ప్రదేశ్ అంతటా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా రాష్ట్రంలో మౌలిక సదుపాయాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. రాష్ట్రంలో రుతుపవనాలు ప్రవేశించిన నాటి నుంచి ఇప్పటి వరకు 241 మంది మరణించారని రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించింది. వారంతా వర్షాధార విపత్తులతో మరణించారని వివరించింది.

**హిమాచల్‌ను వణికిస్తున్న కుంభవృష్టి వర్షాలు**

పర్వతశ్రేణుల రాష్ట్రం హిమాచల్ ప్రదేశ్‌ను మరోసారి భారీ వర్షాలు బీభత్సం సృష్టించాయి. కొండ ప్రాంతంలో క్లౌడ్‌బరస్ట్ కారణంగా కుండపోత వర్షం కురిసింది. ఈ వర్షం కారణంగా సంభవించిన వరదలు విధ్వంసం సృష్టించాయి. అనేక వంతెనలు కొట్టుకుపోయాయి. రోడ్లు ధ్వంసమయ్యాయి. సిమ్లా, లాహౌల్, స్పితి జిల్లాల్లో అనేక వంతెనలు కొట్టుకుపోయాయి. రాష్ట్రం అంతటా రెండు జాతీయ రహదారులు సహా 300కిపైగా రోడ్లను అధికారులు మూసివేశారు. గన్వి రావైన్‌లో తాజా వరదలకు ఓ పోలీసు పోస్ట్ కూడా కొట్టుకుపోయింది. అయితే, ఈ విపత్తులో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని అధికారులు తెలిపారు. లాహౌల్, స్పితి జిల్లాలోని మాయాడ్ లోయలో గల కార్పట్, చాగుంట్, ఉడ్గోస్ నాలాలో మేఘావృతం కారణంగా సంభవించిన వరదల కారణంగా మరో రెండు వంతెనలు కొట్టుకుపోయినట్లు అధికారులు తెలిపారు. కార్పట్ గ్రామానికి ప్రమాదం పొంచి ఉందని అధికారులు అలర్ట్ చేశారు. ఈ మేరకు ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. భారీ వర్షాల కారణంగా రాష్ట్రవ్యాప్తంగా రెండు జాతీయ రహదారులు సహా మొత్తం 325 రోడ్లను మూసివేసినట్లు అధికారులు తెలిపారు. స్టేట్ ఎమర్జెన్సీ ఆపరేషన్ సెంటర్ ప్రకారం మండి జిల్లాలో 179, కులు జిల్లాలో 71 రోడ్లు ఉన్నాయి. జూన్ 20న రుతుపవనాలు ప్రారంభమైనప్పటి నుండి రాష్ట్రవ్యాప్తంగా కురిసిన భారీ వర్షాలకు రూ.2,031 కోట్ల నష్టం వాటిల్లిందని అధికారులు అంచనా వేశారు. ఇక వర్ష సంబంధిత ఘటనల్లో 126 మంది మరణించారు. దాదాపు 36 మంది గల్లంతయ్యారు. రాష్ట్రంలో ఇప్పటి వరకూ 63 ఆకస్మిక వరదలు, 31 క్లౌడ్‌బరస్ట్‌లు, భారీగా కొండచరియలు విరిగిపడిన ఘటనలు 57 చోటు చేసుకున్నాయి. అలాగే దేశరాజధాని ఢిల్లీలోసైతం వర్షాలు జనజీవనాన్ని అతలాకుతలంచేసాయి. రోడ్లన్నీ మోకాలిలోతు నీళ్లలో మునిగిపోవడంతోటూవీలర్లు, త్రీవీలర్లు, కార్లు వంటి వాటికి భారీ నష్టం వాటిల్లింది. కొన్ని రైలు సర్వీసులు నిలిపివేయగా ఢిల్లీ అంతర్జాతీయ విమానాశ్రయంనుంచి విమాన సర్వీసులను కూడా నిలిపివేసారు.

## తెలంగాణకు ఒక గ్యాలంటరి, 2 ప్రెసిడెంట్ మెడల్స్

### స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ పోలీస్ పురస్కారాలను ప్రకటించిన కేంద్రం

**హైదరాబాద్,ఆగస్టు14, ప్రభాతవార్త:** స్వాతంత్ర్య దినోత్సం పురస్కరించుకుని ఉత్తమ సేవలందించిన పోలీస్ అధికారులకు గురువారం కేంద్రం అవార్డులను ప్రకటించింది. ఇందులో తెలంగాణ రాష్ట్రానికి ఒక గ్యాలంటరి, రెండు ప్రెసిడెండ్ అవార్డులు దక్కాయి. మరో 11 మెరిటోరియస్ సర్వీస్ మెడల్స్ వరించింది. 'గ్యాలంటరీ అవార్డు'కు సైబారాబాద్ మాదాపూర్ ఎస్వోటి కానిస్టేబుల్ కాత్రవత్ రాజు ఎంపిక కాగా ప్రెసిడెంట్ అవార్డులు ఎఎస్సై సైదులు (సిఐడి, సంగారెడ్డి), ఎఎస్సై నిడమనూరి హుస్సేన్ (సిఐడి, హెడ్‌కానిస్టేబుల్)లు ఉన్నారు. ఇక మెరిటోరియస్ అవార్డుల్లో అడ్మిన్ అదనపు డిసిపి (వరంగల్) నల్లమల రవి, హెడ్‌క్వార్టర్స్ అదనపు డిసిపిలు టి.కరుణాకర్ (హైదరాబాద్), ఎస్‌కె.షమీర్ (సైబారాబాద్), ఎఎస్సై రాజేషుని శ్రీనివాస్ (జగిత్యాల), మల్లియాల్ పోలీస్‌స్టేషన్ ఎఎస్సై రుద్రక్రిష్ణకుమార్, ఎఎస్సై మహ్మద్ మోజిద్దున్ (మహబూబ్‌నగర్), ఎఆర్ఎఎస్సైలు మేకల అబ్రహం, ఎం. దశరథ్‌లు ((8వ బెటాలియన్,కొండాపూర్),ఎఆర్ఎఎస్సై రామ్‌దులార్‌సింగ్(7వబెటాలియన్, డిచ్ పల్లి,నిజామాబాద్),హైదరాబాద్ఇంటలిజెన్స్ ఎఆర్ఎఎస్సై షిండే ప్రకాశ్‌లుఉన్నారు. అదేవిధంగా హోంగార్డు విభా గంలో పోలీస్‌అకాడమీలోవిధులు నిర్వర్తిస్తున్నహోంగార్డులు జొన్నాడ రాజు,పిసరిసంగం(గ్రేహౌండ్స్)లు వరించాయి.



గురువారం విద్యుద్దీపకాంతుల్లో గొల్కొండ కోట

# పంద్రాగస్టుకు గోల్కొండ ముస్తాబు

>> రాష్ట్ర మంత్రులు,ఇతర ప్రముఖులు జిల్లాల్లో ఉదయం 9-30 గంటలకు ఆయా జిల్లాల ప్రధాన కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేసి గార్డ్ ఆఫ్ హానర్‌లో గౌరవ వందనం స్వీకరించనున్నారు. ఈ మేరకు రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్లు తదనుగుణంగా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

**ఎర్రకోటలో స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలకు పంచాయతీ కార్యదర్శులు**

రాష్ట్రంలో ఉత్తమ గ్రామ పంచాయతీలు ఎంపికైన గ్రామాలకు చెందిన గ్రామ పంచాయతీ కార్యదర్శులను ఢిల్లీలో జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొనే అవకాశాన్ని కేంద్ర ప్రభుత్వం కల్పించింది. ఈ మేరకు రాష్ట్రానికి చెందిన ఐదుగురు గ్రామ పంచాయతీ కార్యాదర్శులను ఢిల్లీకి ఆహ్వానించింది.పంచాయతీ కార్యదర్శులు జె.షర్మిల,ఆర్,శ్రీనివాస్‌రెడ్డి,వి.శ్రీనివాస్,ఎం.దస్తగిరి,ఆర్.రాంకిషోర్,వైవీ రాజులు ఢిల్లీకి వెళ్లిన వారిలో ఉన్నారు. వీరు ప్రధాన మంత్రి నరేంద్రమోడీ జాతీయ జెంగా ఎగురవేసే ఎర్రకోటలో వీరు పాల్గొంటారు. ఈ కార్యక్రమంతో పాటుగా గురువారం సాయంత్రం కేంద్ర పంచాయతీరాజ్ శాఖ నిర్వహించిన సమావేశంలోనూ పాల్గొన్నారు. గ్రామ పంచాయితీలను ఇదే స్పూర్తితో ఉత్తమ గ్రామ పంచాయితీలుగా తీర్చిదిద్దాలని కేంద్ర పంచాయతీ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ పేర్కొన్నారు.

# వికసిత్‌భారత్ సందేశంతో పంద్రాగస్టు వేడుకలు

### 11వేల మందితో ఎర్రకోట చుట్టూ భారీ బందోబస్తు

### 1500 మందికిపైగా కేంద్రపాలితప్రాంతాలు, రాష్ట్రాలనుంచి అతిథులు

**న్యూఢిల్లీ, ఆగస్టు 14:** స్వాతంత్ర్యదినోత్సవ సంబరాలకోసం ఎర్రకోట ముస్తాబయింది. 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జాతీయ జెండాను ఆవిష్కరించిన తర్వాత ఎర్రకోట బురుజుపైనుంచి ప్రధాని నరేంద్రమోడీ చేసే కీలక ప్రసంగంపైనే అందరూ ఆసక్తిచూపుతున్నారు. ప్రతి ఏటా స్వాతంత్ర్యదినోత్సవ ప్రసంగంలో ఏదో ఒక కొత్త ప్రతిపాదనను ప్రకటించే మోడీ ఈ సారి ఏం ప్రకటిస్తారన్న ఉత్కంఠ పెరిగింది. మొత్తం ఐదువేలమందికిపైగా విశిష్ట అతిథులు వస్తారని అంచనా. వీరిలో 1500 మందికిపైగా వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలితప్రాంతాలనుంచి సాంప్రదాయ వస్త్రధారణతో వస్తారని కేంద్ర సమాచారశాఖప్రకటించింది. కేంద్ర మంత్రులతోపాటు వివిధ రంగాల ప్రముఖులు కూడా హాజరవుతారు. వికసిత్‌భారత్-2047, నవీనభారత్ రూపొందిద్దాం అన్న సందేశాత్మక నినాదంతో ఈసారి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుగుతున్నాయి. 2047 నాటికి స్వాతంత్ర్యం సిద్ధించి 100 ఏళ్లు అవుతున్నందున అదే సందేశంతో అభివృద్ధిదిశగా ముందుకు వెళ్లే సందేశం ఇవ్వాలని ఎన్డీయే సర్కారు నిర్ణయించింది. ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఎర్రకోటవద్దకు వచ్చినవెంటనే రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ఇతరసీనియర్ అధికారులు ఆయనకు స్వాగతం పలుకుతారు. 96 మందిసిబ్బంది ఉన్న ఉమ్మడి సాయుధ దళాల బృందం గౌరవ వందనం స్వీకరిస్తారు. ఆ తర్వాత ఫ్లాయింగ్ అధికారి రషిక శర్మ పిఎంను జాతీయ పతాకం ఎగరవేసేందుకు తోడ్కొని వెళతారు. నేషనల్ ఫ్లాగ్ గార్డ్, దేశభక్తి వందనం చేస్తుంది. ఎయిర్‌ఫక్షర్స్ బ్యాండ్, అగ్నివీర్‌వాయు సంగీతకారులు జాతీయ గీతం ఆలపిస్తారు. రెండు ఎంఐ-17 హెలికాప్టర్లు పైనుంచి పూలు జల్లుతాయి. ఆపరేషన్ సిందూర్ కనిపించేవిధంగా మరో హెలికాప్టర్ జాతీయ జెండాను ఎగురవేస్తాయి. ఈసారి పంద్రాగస్టువేడుకల్లో ఆపరేషన్ సింధూర్‌ప్రాధాన్యం పెరిగింది. జ్ఞాన్‌పథ్‌వద్ద భారీ కటౌట్ కనిపిస్తోంది. ఆహ్వానపత్రాల్లోకూడా ఆపరేషన్ సిందూర్ లోగోతోపాటు చీనాబ్ వంతెనను కూడా ముద్రించారు. 2025 ఒలింపిక్స్ ప్రత్యేక బృందం, పిఎం ఆవాస్‌యోజన గ్రామీణ లబ్ధిదారులు, లక్‌పతీ దీదీ లబ్ధిదారులు, అంగన్‌వాడి వర్కర్లు, గిరిజన చిన్నారులుకూడా ఈ వేడుకలకు వస్తున్నారు. 11 వేలమందికిపైగా రక్షణ సిబ్బందిని రెడ్‌ఫోర్ట్‌పరిసరాల్లో నియమించారు. ఢిల్లీ నగరం మొత్తం నిఘాను పెంచారు.



వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం జీవన్గి వద్ద కాగ్నాలో మునిగిన ఆలయం

## మైనర్ బాలికపై అత్యాచారం, హత్య

# నిందితుడికి ఉరిశిక్ష

**నల్గొండ ప్రతినిధి, ఆగస్టు14, ప్రభాతవార్త:** పదకొండు సంవత్సరాల మైనర్ బాలికపై అత్యాచారం చేసి హత్య చేసిన నిందితుడికి అదనపు జడ్జిఎస్ సి, ఎస్ టి కోర్టు ఉరిశిక్ష విధించినట్లు నల్లగొండ జిల్లా ఎస్ పి శరత్ చంద్ర పవర్ తెలిపారు, ఈ సందర్భంగా ఎస్ పి వివరాలను వెల్లడించారు ప్రకారం నల్లగొండ జిల్లా కేంద్రం లో 2013 ఏప్రిల్ 28న వన్ టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో 11 ఏళ్ల మైనర్ బాలికపై మన్యం చెల్కలోని హైదర్ ఖాన్ గూడ లో అత్యాచారం చేసి, చున్నీతో ఉరి వేసి చంపి మురికి కాలవలో పడేసిన కేసులో నిందితుడు మహమ్మద్ ముక్రం పైన మృతురాలి తండ్రి పిర్యాదు చేయగా, నల్లగొండ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో యు/ ఎస్ 376ఏ 302, 201 ఐపిసి సెక్షన్ల తో పాటు పోక్సో చట్టం 2012లోని సెక్షన్ 6 కింద కేసు నమోదు చేసి పూర్తి దర్యాప్తు చేసి అనంతరం కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేయగానేడు అదనపు జడ్జి2 , ఎస్ సి. ఎస్ టి కోర్టు అత్యాచారం పొక్సో కేసుల కోర్ట్ నిందితునికి దోషిగా నిర్ధారించి, తీర్పులో భాగంగా హత్య కేసులో మరణశిక్ష, ఫోక్సో కేస్ లో మరణశిక్షతో పాటు 1,10,000 రూపాయల జరిమానా విధించి,బాధిత కుటుంబానికి 10 లక్షల రూపాయల పరిహారం ప్రకటిస్తూ తీర్పు వెల్లడించినట్లు పేర్కొన్నారు, తప్పు చేస్తే ఎంతటి వారికైనా శిక్ష తప్పదు అని అన్నారు.అలాగే ఎలాంటి కేసులో అయిన సాక్షులను భయపెట్టడం గాని, తప్పుదోవ పట్టించడం గాని రాజీ పడాలని ఎవరైనా ఒత్తిడి చేస్తే పోలీస్ వారి దృష్టికి తీసుకురావాలని, అట్టి వారి పై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# అతి భారీ వర్షాలు

>> వాయువ్య దిశగా కదిలే అవకాశాలున్నాయని పేర్కొంది. ఈ నేపథ్యంలో తెలంగాణలో మూడురోజులు భారీ వర్షాలు కురిసే పడే సూచనలున్నాయని వివరించింది. శుక్రవారం ఆదిలాబాద్, భూపాలపల్లి, కామారెడ్డి, ఆసిఫాబాద్, మంచిర్యాల, మెదక్, ములుగు, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, వరంగల్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు పడే అవకాశం ఉందన్న ఐఎండీ.. ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్‌ను జారీ చేసింది. కొత్తగూడెం, హన్మకొండ, జగిత్యాల, జనగాం, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే సూచనలున్నాయని చెప్పింది. శనివారం ఆదిలాబాద్, కొత్తగూడెం, భూపాలపల్లి, ఆసిఫాబాద్, మంచిర్యాల, ములుగు, నిర్మల్, నిజామాబాద్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు పడుతాయని చెప్పింది. ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్‌ను జారీ చేయగా.. హన్మకొండ, జగిత్యాల, కరీంనగర్, ఖమ్మం, మహబూబాబాద్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, వరంగల్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ అంచనా వేసింది. ఆయా జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24గంటల్లో ఆదిలాబాద్, వికారాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, నారాయణపేట, వనపర్తి, నాగర్ కర్నూల్, సూర్యాపేట, ఖమ్మం, కొత్తగూడెం జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిశాయి. నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తిలో 19.8 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైందని టీజీడీపీఎస్ వివరించింది. సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు మండలం కందిబండ మీదుగా కోదాడ వైపు వెళ్లే రోడ్డుపై వరద ప్రవహిస్తోంది. పాలకవీడు మండలం కల్మెట్ తండా చింతవాగు దాటుతున్న క్రమంలో మూడు బైక్‌లు కొట్టుకుపోయాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాను సైతం వరద వీడలేదు. ముంపునకు గురైన ప్రాంతాల్లో అధికారులు సహాయక చర్యలు చేపడుతున్నారు. ములుగు జిల్లా వెంకటాపురం మండలం లక్ష్మీపురం వద్ద బండ్లవాగులో ఆశా వర్కర్ ఇర్ప లక్ష్మీ గల్లంతై మృతి చెందారు. వాగులో స్థానికులు గాలించగా మృతదేహం లభ్యమైంది. వనపర్తి జిల్లాలో వాగుల ఉధృతికి గోపాల్ పేట చెన్నూరు మధ్య రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. మహబూబ్ నగర్ కార్పొరేషన్ పరిధిలో వరద ప్రభావిత ప్రాంతాలను ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస రెడ్డి అధికారులతో కలిసి పరిశీలించారు. రామయ్యబౌలి, అప్పన్నపల్లి, ఎదిర, దివిటిపల్లిలలో ముంపు బాధితులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. వరద నీరు సాఫీగా సాగేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్‌ను ఆదేశించారు. దివిటిపల్లి సమీపంలోని కోతకు గురైన ఐటి పార్క్ రహదారిని పరిశీలించారు. దెబ్బతిన్న పంటపొలాలను పరిశీలించి బాధిత కర్షకులకు అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని అటవీ ప్రాంతాల గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. పలుచోట్ల వాగులు, వంకలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. జిల్లాలో హెచ్చరికలు జారీ చేసిన అధికారులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కొమురం భీం ప్రాజెక్టులో వరద భారీగా వచ్చి చేరుతుంది. అధికారులు ఐదు గేట్లు ఎత్తి నీటిని దిగువకు వదిలారు. వికారాబాద్ జిల్లాలో ఎడతెరిపిలేని వర్షాలకు వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. కోటపల్లి ప్రాజెక్టులోకి భారీగా వరద చేరగా నిండుకుండలా మారింది. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం దేవరంపల్లి వద్ద ఈసీ వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. భారీ వర్షాల కారణంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సింగరేణిలో బొగ్గు ఉత్పత్తికి ఆటంకం ఏర్పడింది. టేకులపల్లి మండలం కోయగూడెం ఉపరితల గనిలో 12 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తికి అంతరాయం కల్గింది.

# రాష్ట్రంలో దేవాలయాల అభివృద్ధికి 779.74 కోట్లు

### 502 చిన్న ఆలయాలకు రూ 579 కోట్లు

### 9 ప్రముఖ పుణ్యక్షేత్రాలకు రూ. 200 కోట్లు

**హైదరాబాద్, ఆగస్టు 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని పలు దేవాలయాల అభివృద్ధిపై దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ ప్రత్యేక దృష్టి సారించారు. వాటిని అభివృద్ధి చేయ డమే కాకుండా తద్వారా ఒకవైపు భక్తుల సంఖ్యను పెంచడంతో పాటు టూరి జంను అభివృద్ధి చేయడం ద్వారా కూడా ఆదాయాన్ని పెంచేందుకు ప్రణాళికలను సిద్ధం చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఇందులో భాగంగా రాష్ట్రంలోని పలు దేవాలయాల అభివృద్ధికి మొత్తం రూ.779.54 కోట్లను వ్యయం చేయనున్నారు. వీటిలో సుమారు రూ.200 కోట్లను 9 ప్రముఖ ఆలయాలపై వెచ్చించనుండగా మరో రూ.579.74 కోట్లను రాష్ట్రంలోని 502 చిన్న దేవాయలకు వెచ్చించ నున్నారు. వీటి ద్వారా ఆలయాల అభివృద్ధికి నిధులివ్వ డమే కాక.. దేవాలయాల భూములను కాపాడేందుకు డిజిటలైజేషన్ మొదలు పెట్టారు. ఈ సంస్కరణలు దేవస్థానాల పరి పాలనలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని పెంచుతాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణలోని దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఉన్న దేవాలయాల అభివృద్ధి, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రభు త్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. ఈ క్రమంలో.. రాష్ట్రంలోని తొమ్మిది ప్రముఖ దేవాలయాల కోసం ఒక సమగ్ర మాస్టర్ ప్లాన్‌ను రూపొందించింది. దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఈ వివరాలను మీడియాకు వెల్లడించారు. సిజిఎఫ్, ఇతర నిధుల నుంచి మొత్తం రూ. 779.74 కోట్లతో ఈ అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు ఆమె తెలిపారు. తెలంగాణలో 48 ఆలయాల్లో ఎస్డీఎఫ్ పనులకు రూ.64 కోట్లకు పైగా నిధులు కేటాయించ నున్నారు. ఆర్ అండ్ బీ వర్క్ కింద 24 దేవాలయాల్లో రూ.7.86 కోట్లు ఇవ్వనున్నారు. వీటితో పాటు..తెలంగాణలో చిన్న చిన్న ఆలయాలకు రూ.502 కోట్లను సీజీఎఫ్ నిధుల కింద కేటాయించనున్నారు.

ఈ మాస్టర్ ప్లాన్‌లో చేర్చిన తొమ్మిది ముఖ్య దేవాలయాలు ఇలా ఉన్నాయి. వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయం, భద్రాచలం సీతారామచంద్రస్వామి ఆలయం, బాసర జ్ఞానసరస్వతి దేవస్థానం, కొండగట్టు ఆంజ నేయస్వామి ఆలయం, కొడంగల్ లక్ష్మీవెంకటేశ్వర స్వామి దేవస్థానం, ఆలంపూర్‌లోని జోగులాంబ బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయం, కీసరగుట్ట రామ లింగేశ్వరస్వామి ఆలయం, ధర్మపురి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం, చెర్వుగట్టు పార్వతిజడల రామలింగేశ్వరస్వామి ఆలయం. ఈ దేవాలయాల అభివృద్ధి కోసం ఇప్పటికే వేములవాడకు రూ. 111.25 కోట్లు, బాసరకు రూ. 50 కోట్లు, భద్రాచలానికి రూ. 34 కోట్లు, కొడంగల్‌కు రూ. 30 కోట్లు వంటి నిధులు కేటాయించారు. ఇది ఆలయాల్లో మౌలిక వసతులను మెరుగుపరచడమే కాకుండా, పర్యాటక రంగానికి కూడా ఊతమిస్తుంది. దేవాదాయ భూముల పరిరక్షణ.. దేవాలయాల అభివృద్ధిపై దృష్టి సారించడంతో పాటు, దేవాదాయ భూముల పరిరక్షణకు కూడా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది.

హైదరాబాద్ లోని బొగ్గులకుంట ఎండోమెంట్ కార్యాలయంలో జరిగిన బోనాల వేడుకల్లో పాల్గొన్న సందర్భంగా మంత్రి సురేఖ, కడ్తాల్ గ్రామంలో ఎండోమెంట్ ల్యాండ్స్ డిజిటలైజేషన్ ప్రక్రియను ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఈ ప్రక్రియను ఏడాదిలోగా పూర్తి చేస్తామని ఆమె తెలిపారు. ఈ చర్యల ద్వారా దేవాదాయ భూముల ఆక్రమ ణలకు అడ్డుకట్ట వేయవచ్చని ప్రభుత్వం భావి స్తోంది. అలాగే.. దేవాదాయ శాఖలో ఫైళ్ల క్లియరెన్స్‌ను వేగవంతం చేయడానికి ఈ ఆఫీసు విధానాన్ని ప్రవేశపెట్టారు. ఈ నూతన విధానం వల్ల పెండింగ్‌లో ఉన్న ఫైళ్లు పారదర్శకంగా ముందుకు వెళ్తుడటమే కాకుం డా ఈ సంస్కరణలు దేవాదాయ శాఖలో మరింత జవాబుదారీతనాన్ని, సమర్థతను పెంచే అవకాశాలు ఉన్నా యనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

## హెచ్‌సిఎ కేసులో కీలక మలుపు..

### ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 14:** హైదరాబాద్ క్రికెట్ అసో సియేషన్ నిధుల దుర్వినియోగం కేసులో సీఐడీ దూకుడు ప్రదర్శిస్తుంది. ఈ మేరకు సీఐడీ ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహణకు సిద్ధం అయ్యింది. ఆడిట్ నిర్వహించి నిధుల దుర్వినియోగంపై క్లారిటీకి రానుంది. జగన్ మోహన్ రావ్ హెచ్‌సీఏ అధ్యక్షుడు అయిన నాటి నుంచి బిసిసిఐ నుంచి హెచ్‌సిఏ కు రూ. 240 కోట్లు నిధులు మంజూరు చేశారని సిఐడి తెలిపింది ఇప్పుడు హెచ్‌సిఏ ఖాతాలో కేవలం రూ.40 కోట్లు మాత్రమే ఉందని సీఐడీ పేర్కొంది. 20 నెలలో 200 కోట్లు ఖర్చు చేసినట్లు గుర్తించామని చెప్పు కొచ్చింది. దేని కోసం ఖర్చు చేశారో.. ఫోరెన్సిక్ ఆడిట్ ద్వారా బయట పడనుందని స్పష్టం చేసింది. 2014 నుండి హెచ్‌సిఏ అక్రమాలపై ఇప్పటికే రెండు సార్లు ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహించినట్లు అధికారులు గుర్తు చేశారు. తాజాగా మరోసారి హెచ్‌సిఏ కేసులో భాగంగా ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహిస్తున్నట్లు సిఐడి వెల్లడించింది. హెచ్‌సీఏ నిధుల గోల్‌మాల్ కేసులో నకిలీ బిల్స్‌తో బీసీసీఐ గ్రాంట్లు, హెచ్‌సీఏ నిధులను కొల్లగొట్టినట్లు ఇటీవల సీఐడీ అధికారులు తెలిపారు. హెచ్‌సీఏ సెక్రటరీ దేవరాజ్ రామ్‌చందర్ నుంచి సీఐడీ అధికారులు కీలక సమాచారం రాబట్టినట్లు పేర్కొన్నారు. ఈ కేసులో రెండో నిందితుడిగా ఉన్న దేవరాజ్‌ను గత నెల 25న పుణెలో అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. కోర్టు అనుమతితో ఈ నెల 7 నుంచి 13 వరకు కస్టడీలోకి తీసుకుని అధికారులు ఆయన నుంచి కీలక సమాచారం రాబట్టినట్లు సమాచారం. శ్రీచక్ర క్రికెట్ క్లబ్ పేరుతో జగన్మోహన్‌రావు నకిలీ పత్రాలు సృష్టించారు. గౌలిపురా క్రికెట్ క్లబ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి సి.కృష్ణయాదవ్ సంతకాన్ని శ్రీచక్ర క్లబ్ ప్రెసిడెంట్ కవిత ఫోర్జరీ చేసి ఆ పత్రాలను జగన్మోహన్‌కు అందించారు. ఆ పత్రాలను ఉపయోగించి జగ న్మోహన్‌రావు హెచ్‌సిఏ అధ్యక్షుడయ్యారు. ఆ తర్వాత హెచ్‌సిఏలో నిధుల దుర్వినియోగం జరిగిందని టీసీఏ అధ్యక్షుడు గురువారెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు అయిన విషయం తెలిసిందే.

## ఢిల్లీ మెట్రో రైల్లో కేంద్రమంత్రి బండి సంజయ్ దంపతుల ప్రయాణం

**హైదరాబాద్, ఆగస్టు 14, ప్రభాతవార్త:** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ దంపతులు న్యూఢిల్లీలో మెట్రో రైల్‌లో ప్రయాణించారు. గురువారం సాయంత్రం న్యూఢిల్లీలోని జంతర్ మంతర్‌లోని తన నివాసం నుండి అంత ర్జాతీయ విమానా శ్రయానికి బయలుదేరాల్సి ఉంది. అయితే భారీ వర్షాలు, ట్రాఫిక్ రద్దీవల్ల ఢిల్లీలో ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీనిని దృష్టిలో ఉంచుకున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ తన ప్రోటోకాల్ కాన్వాయ్‌ను పక్కనపెట్టి సతీమణి బండి అపర్ణతో కలిసి సమీపంలోని శివాజీ స్టేడియం వద్దనున్న మెట్రో స్టేషన్‌కు వెళ్లారు.




అక్కడ టిక్కెట్ తీసుకుని మెట్రో రైల్‌లో ప్రయాణం చేసి ఢిల్లీలోని ఏరో మెట్రో స్టేషన్ కు చేరుకున్నారు. అక్కడి నుండి నేరుగా ఎయిర్ పోర్టులోకి వెళ్లి ఫ్లైట్ ఎక్కి హైదరాబాద్ పయనమయ్యారు.

## వృత్తి కూలీ.. ప్రవృత్తి గన్ విక్రయాలు!

### బీహార్ నుంచి తీసుకొచ్చి హైదరాబాద్‌లో అమ్మకాలు

### చర్లపల్లి రైల్వేస్టేషన్‌లో అదుపులోకి తీసుకున్న పోలీసులు

### 3 తుపాకులు.. 10 రౌండ్ల బుల్లెట్లు స్వాధీనం

### రాచకొండ సిపి సుధీర్‌బాబు వెల్లడి



వివరాలను వెల్లడిస్తున్న రాచకొండ సిపి సుధీర్‌బాబు

**హైదరాబాద్, ఆగస్టు 14, ప్రభాతవార్త:** అతడో కూలీ.. బీహార్ రాష్ట్రం నుంచి బతుకు దెరువు కోసం నగరానికి వచ్చి చర్లపల్లి ప్రాంతంలో కుటుం బంతో సహా నివాసముం టున్నాడు. కూలీ (హమా లీ)పనులతో వచ్చే ఆదాయం సరిపోక పోవడంతో గన్‌లు విక్రయించాలని పథకం రచిం చాడు. తీరా పోలీసులకు చిక్కి కటకటాల పాలయ్యాడు. ఈ మేరకు గురువారం ఎస్వోటీ డీసీపీ రమణారెడ్డి, అదనపు డీసీపీ నంద్యాల నర్సింహారెడ్డితో కలిసి రాచకొండ సీపీ సుధీర్‌బాబు ఎల్బీనగర్‌లోని తన క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి వివరాలను వెల్లడించారు. సీపీ తెలిపిన వివరాల ప్రకారం.. బిహార్‌కు చెందిన శివకుమార్(32) చర్లపల్లి ప్రభుత్వ పాఠశాల సమీపంలో కుటుంబంతో కలిసి నివాసముంటూ, మేడిపల్లిలోని శ్రీకర ఫెర్టిలైజర్స్ కంపెనీలో కూలీగా పనిచేస్తున్నాడు. ఈ నెల 6న శివకుమార్ రాఖీ పండగ కోసం బీహం కు వెళ్లాడు. కూలీ పనితో వస్తున్న ఆదాయం సరి పోక ఆర్థిక కష్టాలు పెరగడంతో తన బావ కృష్ణ పాశ్వాన్ (28)తో కలిసి హైదరాబాద్‌లో అసాం ఘిక శక్తులకు తుపాకులు అమ్మేందుకు పథకం రచించాడు. తన బావ దగ్గర నుంచి 3 తుపా కులు, 10 బుల్లెట్లను తీసుకొని నగరానికి వచ్చా డు. గురువారం మధ్యాహ్నం వాటిని విక్ర యించేందుకు చర్లపల్లి రైల్వేస్టేషన్ వద్ద అనుమా నస్పదంగా సంచరి స్తుండ గా రాచకొండ ఎస్‌ఓటీ, చర్లపల్లి పోలీసులు కలిసి అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా అతడి వద్ద 3 తుపా కులు, 10 బుల్లెట్లు లభ్యమ య్యాయి. దీంతో నిందితుడిపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసిన పోలీసులు, అరెస్ట్ చేసి రిమాండ్‌కు తర లించారు. అయితే శివకుమార్ 2022లో హైదరాబాద్‌కు వలస వచ్చాడని, గతంలో కూడా గంజాయి చాక్లెట్లు విక్రయిస్తూ పోలీసులకు పట్టుబడి జైలుకు వెళ్లినట్లు తేలింది. ఈ ఘటనను సంబంధమున్న నిందితుడి బావ కృష్ణ పాశ్వాన్‌ను అరెస్ట్ చేసేందుకు టీమ్స్ రంగం లోకి దిగాయని సీపీ సుధీర్‌బాబు వెల్లడించారు. శివకుమార్ ఫోన్‌ను కూడా పోలీసులు తనిఖీ చేసి ఎవరైనా తుపాకులను కొనుగోలు చేసేందుకు సంప్రదిం చారనే కోణంలో దర్యాప్తు చేపట్టినట్లు పేర్కొ న్నారు. నిందితుడిని పట్టుకున్న పోలీసు సిబ్బందిని సీపీ ప్రత్యేకంగా అభినందించారు.

hmda
**హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ**
4వ అంతస్తు, స్వర్ణ జయంతి కమర్షియల్ కాంప్లెక్స్, అమీర్‌పేట, హైదరాబాద్

బహిరంగ ప్రకటన HMDA చట్టం 2008 యొక్క 15(4) సెక్షన్ క్రింద
**(G.O.Ms.No.163 MA & UD విభాగం, తేది: 24.07.2025)**

G.O.Ms.No.288, MA & UD తేది: 03.04.2008, సదరు సెక్షన్ యొక్క సబ్-సెక్షన్ (1)చే అవసరమైనట్లు, దాని ప్రకారం ప్రభుత్వంచే అనుమతింపబడిన యంజాల్ సెగ్మెంట్‌కు ప్రకటించబడిన ZDP ప్రకారం సూచించబడిన భూమి వినియోగానికి ప్రభుత్వం ఇందుమూలముగా హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ చట్టం, 2008 (2008 యొక్క చట్టం నం.8) యొక్క సెక్షన్ 15 యొక్క సబ్-సెక్షన్ (1)చే సంక్రమించబడిన అధికారాలను వినియోగిస్తూ ఈ క్రింది మార్పు చేస్తోంది.

G.O.Ms.No.288, MA & UD, తేది 03.04.2008 ప్రకారం అనుమతింపబడి యంజాల్ సెగ్మెంట్‌కు ప్రకటించబడిన ZDP ప్రకారం ఉత్పత్తి వినియోగంగా ప్రస్తుతం ఏదైతే గుర్తింపబడిందో దాని యొక్క స్థలం సర్వే నం.60, 61 & 62/P లోనిది గుండ్ల పోచంపల్లి (గ్రా), గుండ్ల పోచంపల్లి మునిసిపాలిటీ, మేడ్చల్ (మం), మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలోని 53,591.5 చ.మీ. లేదా ఎక.13.09 గుంటలు విస్తీర్ణ స్థలం నివాస వినియోగానికి ఇప్పుడు నియమించబడి నిర్దేశించబడటానికి ప్రతిపాదించబడింది.

పై సంబంధిత వివరాలు వెబ్‌సైట్‌లు http://gazette.telangana.gov.in// మరియు http://hmda.gov.in// లో అందుబాటులో ఉన్నాయి.

సం/- ప్లానింగ్ ఆఫీసర్ (GR) HMDA

**DIPR.No.6547-PP/CL/Advt/1/2025-26, తేది: 14.08.2025**

**BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL - II**
**AT: TRIVENI COMPLEX, 1st FLOOR, ABIDS, HYDERABAD**

O.A. No. 589 of 2025

Between
IDBI Bank Ltd Chintal Branch, Hyderabad
Rep by its Deputy General Manager ...Applicant
And
Mrs.Kummari Sunitha, & another ... Defendants

**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**

To, 1.Mrs.Kummari Sunitha,Female w/o Sri Kumandi Venkatesh aged 49 years, Block C, Flat No.506, Vasanthi Navya Apts, Gandhi Nagar, Medchal-Malkajgiri, T.G. 500 037
2. Mr.Kummari Dilip Kumar, Male, s/o. Sri.Kumandi Venkatesh, aged 28 years, Block C, Flat No.506, Vasanthi Navya Apts, Gandhi Nagar, Medchal-Malkajgiri, T.G. 500 037 ....Defendants

Please take the summons in the above O.A. No.589/2025 filed by the applicant for recovery of money of **Rs.40,67,534.30/-** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in "VAARTHA" daily newspaper and posted the matter to 19/09/2025.

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;
i)to show cause within thirty days of the service of summons as to why relief as prayed for should not be granted;
(ii) to disclose particulars of properties or assets other than Properties and assets Specified by the Applicant under Serial Number 3 A of the Original Application
(iii) you are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
(Iv) you shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest in created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(v) you shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are directed to appear before Debts Recovery Tribunal - II, 1sr Floor, Triveni Complex, Abids, Hyderabad - 500001 in person or through an Advocate and file written statement on **19/09/2025 at 10.30 a.m**. and show cause as to why the relief prayed for should not be granted.

Take Notice that in case of default the Application will be heard and determined in your absence.

Given under my hand and seal of this Tribunal on this day 12th day of August, 2025

**(By order of the DRT II, Hyderabad)**
**Signature of the Officer Authorized to issue Summons**

## బిఎడ్ కాలేజీల్లో చేరడానికి 20 దాకా గడువు

### మొదటి విడతలో 9,955 మందికి సీట్ల కేటాయింపు

**హైదరాబాద్, ఆగస్టు 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు బీఈడీ కాలేజీల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఎడ్ సెట్-2025 కౌన్సెలింగ్‌లో భాగంగా మొదటి విడత సీట్ల కేటాయింపు పొందిన విద్యార్థులు కాలేజీల్లో చేరడానికి గడువును పొడిగించారు. ఈ నెల 14 వరకు ఉన్న గడువును కాస్త ఈ నెల 20 వరకు పొడిగించినట్టు అడ్మిషన్ల కన్వీనర్ ప్రొఫెసర్ ఐ పాండురంగారెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలి పారు. రాష్ట్రంలో 14,295 కన్వీనర్ కోటా సీట్లు అందుబాటులో ఉన్నాయి. వాటి కోసం 17,151 మంది వెబ్ ఆప్షన్లు ఇచ్చారు. వెబ్‌ఆప్షన్లు ఇచ్చిన వారిలో 9955 మందికి సీట్ల కేటాయింపు చేశారు. ఈ నెల 10న సీట్ల కేటాయింపు చేయగా.. వారు కాలేజీల్లో ఈ నెల 11 నుంచి 14 వరకు చేరడానికి అవ కాశం ఇచ్చిన విషయం తెలిసిందే. అయితే రాష్ట్రంలో గత నాలుగైదు రోజు లుగా కురుస్తున్న భారీవర్షాల నేపథ్యంలో.. కాలేజీల్లో చేరడానికి విద్యార్థులకు ఈ నెల 20 వరకు అవకాశం కల్పించినట్టు కన్వీనర్ తెలిపారు.



వార్త

బలీయమైన విశ్వాసాలకు, నైతిక సూత్రాలకు కట్టుబడని వారు ఏ పార్టీలో ఉన్నా వారికి ఆ పార్టీకి కూడా క్షేమం కలగదు.

-ఆండర్సన్

# అవినీతే అసలు సమస్య!


ధర్మాధర్మాలు తెలియవని కాదు, ఒకటి ఒంట బట్టడం లేదు, మరొకటి వదిలిపెట్టడం లేదు అన్నట్లుగా ఉంది అవినీతి విషయంలో పెద్దలు వ్యవహరిస్తున్న తీరు. ఏ కోణంలో చూసినా అవినీతికి పాల్పడడం ధర్మంకాదని అందరికి తెలిసిందే. పైగా అది చట్టప్రకారం నేరం కూడా. అందులో అది సాధారణ నేరం కాదు. ప్రజల దైనందిన జీవితాలను దుర్భరం చేసే మహాపాతకం. ఆనందకరమైన, ఆరోగ్యకరమైన జీవనానికి అవసరమైన వనరులు, అవకాశాలు న్యాయం వంటి వాటిని సామాన్య జనం అందుకునే అవకాశం లేకుండా చేసే దుష్టశక్తి అది. స్వాతంత్ర్య పోరాటం తర్వాత అవినీతిని పారద్రోలేందుకు నడుం కట్టాల్సిన అవసరం ఉందని సాక్షాత్తు మహాత్ముడే ఆనాడే పిలుపునిచ్చారు. కానీఅవన్నీ మాటలకే మిగిలిపోయాయి. అవినీతికి పాల్పడేవారిసంఖ్య ప్రస్తుతం దేశంలో కోట్లల్లో ఉన్నారు. అవినీతి నిర్మూలనకు దశాబ్దాల తరబడి ప్రయత్నాలు చేస్తున్నామనిపాలక పెద్దలు చెప్పుకుంటున్నా అది అంతకంతకు పెరుగుతున్నదే తప్ప తగ్గడంలేదు. దేశ ప్రధాని నరేంద్రమోడీతో సహా అనేక మంది ముఖ్యమంత్రులు,అవినీతిపై యుద్ధమే ప్రకటించారు. అవినీతికి పాల్పడినట్లు రుజువు అయితే ఎంతటివారినైనా వదలిపెట్టే ప్రసక్తే లేదని సందర్భాలు వచ్చినప్పుడల్లా పాలకులు పదేపదే వల్లిస్తున్నారు. ఎంత మంది నేతలు ఎన్నిరకాల విన్యాసాలతో చెప్పినా, హెచ్చరికలు జారీచేసినా అవినీతి అంతకంతకు పెరిగిపోతున్నది. ముఖ్యంగా ఉన్నతస్థాయిలో ప్రధానంగా రాజకీయ అవినీతికి అడ్డుకట్టవేయలేకపోతున్నారు. కొందరు నేతలు అవినీతి కూపంలో దిగబడి కేసులతో జైళ్లపాలైనా అవినీతి మాత్రం ఆగడం లేదు. ప్రధానంగా గత మూడు, నాలుగు దశాబ్దాలుగా అవినీతి అదుపు తప్పుతుందనే చెప్పొచ్చు. ఆశయం, నైతిక విలువలు, మానవత్వం వంటివి రానురాను అడుగంటిపోతున్నాయి. ఈ అక్రమ సంపాదనలో మంచి, చెడులు పట్టించుకోవడం లేదు. అందుకే ప్రభుత్వం చేపడుతున్న అనేక పథకాలు, క్షేత్ర స్థాయిలో పూర్తిగా అమలుకు నోచుకోలేకపోతున్నాయి. ఏ పథకాన్ని అయినా తీసుకోండి. ప్రాజెక్టులైనా పరిశీలించండి. అవినీతి ఆరోపణలు అన్నీఇన్నీ కావు. ప్రభుత్వాలు మారి కొత్త ప్రభుత్వాలు వచ్చినప్పుడు అవినీతి ఆరోపణలపై విచారణ చేయించడం సర్వసాధారణమైంది. వాటిలోకూడా సమర్థవంతంగా దర్యాప్తు నిర్వహించి రుజువులతో న్యాయస్థానాల ముందు దోషులుగా నిలబెట్టలేకపోతున్నారు. నిరుపేదలకు ఇచ్చే ఇళ్ల కేటాయింపులు, రేషన్ కార్డుల్లో కానీ, వృద్ధాప్య పింఛన్లు, సంక్షేమ కార్యక్రమాల్లో దేశవ్యాప్తంగా దళారులతో ఈ అవినీతి అధికారులు చేయి కలిపి ప్రజాసొమ్మును ఎలా భోంచేస్తున్నారో తెలియని విషయం కాదు. అందుకే అభివృద్ధి, అవినీతి కలిసి పయనించలేవు. అవినీతి పెరిగే కొద్దీ అభివృద్ధికి తూట్లు పడకతప్పదు. అభివృద్ధి ముందుకు నడిచే కొద్దీ అవినీతి వెనక్కి గుంజుకుంటుంది. కానీ అభివృద్ధి ఎక్కడ ఉంటుందో అవినీతి అక్కడే ఏదోఒక రూపంలో ఉంటుంది. అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి నిధులు వెచ్చించకపోతే అసలు అవినీతి తలెత్తే ప్రసక్తే ఉండదు. కానీ మనది ప్రజాసంక్షేమ ప్రభుత్వం. ప్రజల అవసరాలు, సమస్యలను పరిష్కరిస్తూ పురోగాభివృద్ధివైపు పయనించాల్సిందే. అందుకే దేశవ్యాప్తంగా లక్షలాది కోట్ల రూపాయలతో కార్యక్రమాలు చేపడుతూనే ఉన్నారు.ప్రాజెక్టులు, రహదారుల నిర్మాణం ఒకటేమిటి? ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినా ఈ అవినీతిని నియంత్రించకపోతే నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకోలేరు. అవినీతిని అడ్డుకొని ప్రజాధనాన్ని కాపాడేందుకు ఏనాటినుంచో ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయి. అవినీతిని నియంత్రించేందుకు దాదాపు ఏడు దశాబ్దాల క్రితమే రాష్ట్రాల్లో అవినీతి నిరోధకశాఖను కేంద్రస్థాయిలో కేంద్ర దర్యాప్తు సంస్థ (సిబిఐ)ని నెలకొల్పారు. ఇవికాక మరెన్నో నిఘా విభాగాలున్నాయి. ఎన్నో చట్టాలుచేశారు. కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నారు. వేలాది మంది అధికారులను వలపన్ని పట్టుకుంటున్నారు. మరెందరినో ఆదాయానికి మించిన ఆస్తులను కూడబెట్టినందుకు అరెస్టులు చేసి జైళ్లకు పంపారు. చివరకు ఆస్తులను రికవరీ చేస్తున్నారు. కానీ అవినీతి ఏమాత్రం తగ్గడం లేదు. ఒర్లిఒర్లి వారుపోతారు, వండకతిని మనం పోతాం అన్నట్లుగా అవినీతి అధికారులు వ్యవహరిస్తున్నారు. ఎన్ని చట్టాలు చేసినా, ఎంతమంది అధికారులను నియమించినా మరెంత మందిపై చర్యలు తీసుకున్నా అవినీతి ఆగడం లేదు. రోజురోజుకు విజృంభిస్తున్నది. చిన్నచిన్న అధికారులను పట్టుకున్నా వందలాది కోట్ల రూపాయలు అక్రమ ఆస్తులు కనుగొంటున్నారు. అవినీతి అధికారుల్లో భయభక్తులు లేకుండాపోతున్నది. కీలకపదవులు నిర్వహిస్తున్న కొందరు అధికారులు మరికొందరు రాజకీయ నాయకులవల్లనే ఈ పరిస్థితిఏర్పడుతున్నది.వారి రాజకీయ అధికారం ధాటికి సమర్థులైన అధికారులు సైతం నిస్సహాయంగా ఉండిపోతున్నారు. అన్నిటికంటే ముఖ్యంగా రాజకీయ అవినీతిని అరికట్టకుండా దేశంనుంచి అవినీతి పారద్రోలడం అంత సులభం కాదు. అందుకు నడుంకట్టడం అంటే గొంగడిలో కూర్చొని వెంట్రుకలు ఏరుకున్నట్లుగా ఉంటుంది. ఏదిఏమైనాఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి మరెన్నో సంస్థలను, బ్యాంకులనుఒప్పించి,మెప్పించి దేశవ్యాప్తంగా అప్పుతెచ్చుకుంటున్న లక్షలాది కోట్లరూపాయలకు వడ్డీతోసహా ప్రతిపైసా చెల్లించాల్సింది ప్రజాధనం నుండే అనే విషయాన్ని విస్మరించరాదు.అప్పులు తెచ్చుకుంటున్న ఈ నిధులు దుర్వినియోగం కాకుండా చూడాల్సిన బాధ్యత పాలకులపై ఉంది.

ఇంద్రియ పరమైన విషయాలతో ఎంతగా మనిషి తెగ తెంపులు చేసుకుంటాడో, అంతగా అతడు భగవంతుని పట్ల ఆకర్షితుడవుతాడు.



రమణ మహర్షి

ఇతరుల దోషాలను చూసినట్లు తమ దోషాలను చూసుకోగలిగితే చెడు అనేది సమసిపోతుంది.



సోక్రటీస్

# ప్రజావాక్కు



### ఆహార పదార్థాల కల్తీ

తెలుగు రాష్ట్రాలలో ఆహారపదార్థాల కల్తీ విపరీతంగా పెరిగిపోతూ వున్నది.ముఖ్యంగా హోటల్స్, బేకరీలు, ఫ్రైసెంటర్స్‌లో ఎక్కువగా కల్తీపదార్థాలు విక్రయిస్తు వున్నారు. ఆహార పదార్థాల్లో రుచి కోసం రంగులు కలపడం, మసాలాలు అధికంగా వాడటం వల్ల అవి తిన్న వారికి జీర్ణావస్థలో మార్పులు వచ్చి జీర్ణాశయం దెబ్బ తినడం, అల్సర్ల్,కాలేయ వ్యాధులు సంభవించి మృత్యు వాతపడుతూ వున్నారు. సంబంధిత ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు లేకపోవడంవల్ల వారు ఇష్టానుసారంపదార్థాలు తయారు చేసి విక్రయిస్తువున్నారు. ముఖ్యంగా యువత, విద్యార్థులు వీరి బారిన పడి అనారోగ్య సమస్యలు తెచ్చుకొని డబ్బులు కూడా విపరీతంగా ఖర్చు పెడుతూ వున్నారు. కల్తీ ఆహార పదార్థాల సెంటర్‌ల మీద దాడులు చేసి వానిని సీజ్ చేయాలి.

- కామిడి సతీష్ రెడ్డి, భూపాల్ పల్లి జిల్లా

### జీఓలో రిటైర్మెంట్ లేని వారికి రిటైర్మెంటా?

ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్‌వ్యవస్థలో 2000 సంవత్సరంలో ఇంటర్ విద్యార్థులకు తరగతులు బోధించుటకు కాంట్రాక్ట్ అధ్యాపక పోస్టులను ప్రవేశపెట్టి, పి.జి.లో 50 శాతం మార్కులున్నవారు అప్లై చేసుకోవచ్చునని, ఎం.ఫిల్.,పి.హెచ్.డి. ఉన్నవారికి, రిటైర్డ్‌పర్సన్స్‌కు మొదటి ప్రాధాన్యత ఇవ్వబడునని నోటిఫికేషన్లో ఇచ్చి త్రీమెన్ కమిటీల ద్వారా కాంట్రాక్ట్ అధ్యాపకులను నియమించి యున్నారు. రిటైర్మెంట్‌కు ఇంత వయసుండాలని నియమం మాత్రం ఆ జి.ఓ.లో పేర్కొనలేదు.

- డా.దన్నాన అప్పలనాయుడు, చీపురుపల్లి

### ఉపాధి హామీని అవకాశంగా తీసుకోవాలి

తెలంగాణలో బీడు భూములు దాదాపు 5శాతం ఉన్నాయి. గాలిలో తేమ పెరిగిన నేపథ్యం లో వర్షం కూడా సమృద్ధిగా కురుస్తుంది కావున నీటి పారుదల వసతులు పెరగడం మూలంగా బీడుగా ఉన్న భూములు సాగులోకి తేవడంవల్ల రైతులకు ఉపయోగకరంగా ఉంటుంది. ప్రభుత్వం నుండి వచ్చేసాయం అందుతుంది.అందువల్ల సంపూర్ణ మాగానం తయారు అవుతుంది. దానికి ప్రధాన కారణం ఉపాధి హామీ అని గుర్తు పెట్టుకోవాలి. ఉపాధి హామీలో భూమి అభివృద్ధి కార్యక్రమం చేపట్టాలి.

- భారత అవినాష్, జనగాం

### భారీ వర్షాలతో జాగ్రత్త

హైదరాబాద్ నగరానికి వాతావరణశాఖ హెచ్చరిక జారీచేసింది. ఈ నాలుగు రోజులు సాయంత్రం సమయంలో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని, రానున్న కాలంలో కూడా అడపాదపా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలియజేసింది.ప్రజలకు ఎప్పటికప్పుడు సేవలు అందించడానికి పోలీస్ సిబ్బంది, ట్రాఫిక్ సిబ్బంది, హైడ్రా, విద్యుత్ అధికారులు, వైద్య సిబ్బంది, అగ్నిమాపక సిబ్బంది, ఇతర అన్ని ప్రభుత్వ శాఖలు సిద్ధంగా ఉన్నాయి. ప్రజలు ఎవ్వరికి వాళ్లు ఖచ్చితమైన జాగ్రత్తలు తీసుకోవాలి. అత్యవసరం అనుకుంటేనే బయటకు రావాలి. వాతావరణ శాఖ అధికారులు ఇచ్చే సూచనలను ఎప్పటికప్పుడు పరిశీలించుకోవాలి. మీ వాహనాలు సరైన కండిషన్‌లో ఉన్నాయో లేదా సరిచూసుకోండి. వర్షం నీళ్ల నిలిచి ఉండే ప్రాంతాలకు దూరంగా ఉండాలి.

-డాక్టర్. వై. సంజీవ కుమార్, హైదరాబాద్

### జంప్ జిలానీలకు చెక్ ఎప్పుడు ?

ఇటీవల సుప్రీం కోర్టు తెలంగాణ రాష్ట్ర శాసనసభాధ్యక్షునికి, మరో పార్టీలో చేరిన 10 మంది శాసన సభ్యుల విషయమై మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలని ఆదేశించడం ఒక చారిత్రాత్మక తీర్పు. ఇదిప్రజాస్వామ్యవ్యవస్థలో నైతిక ప్రమాణాలను కాపాడే దిశగా ఒక బలమైన అడుగు అయినప్పటికీ, ఈ తీర్పు ఒకపెద్ద ప్రశ్నను కూడా లేవనెత్తింది.ఎప్పటికప్పుడు జరుగుతున్న పార్టీ మార్పులను పూర్తిగా అరికట్టేలా బలమైన రాజ్యాంగ నిబంధన ఎందుకు ఉండకూడదు? ఎన్నికల్లో గెలిచిన వెంటనే లేదా పదవీకాలంలో మధ్యలో,చాలామంది ప్రజా ప్రతినిధులు తమ పార్టీలను విడిచి మరొక పార్టీలో చేరుతున్నా రు. ఇది ఓటర్ల నమ్మకాన్ని తుంచడమే కాకుండా, ప్రజాస్వామ్య వ్యవస్థ పునాదులను కదిలించే చర్య.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### బాధ్యతలు చేపట్టాలి

తెలంగాణ రాష్ట్రంలోని ఎస్సీఎస్టీ బీసీ మైనారిటీ గురుకులలోని హై స్కూల్, జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాలలో ప్రతి విద్యా సంస్థలలో ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్‌లకు వేరు వేరు చేసి నియామకాలు చేయాలి. ఈ విధానం వలన పని విభజన జరుగుతుంది. ఎప్పటి కప్పుడు పనులు పూర్తి అవుతాయి. డాక్టరేట్ పట్టా పొందిన వారిని గుర్తించి తగిన గుర్తింపు ఇవ్వాలి. ఇన్చార్జి బాధ్యతలు కూడా ఏర్పాటు చేయాలి. మూడవ ప్రిన్సిపాల్‌గా నియమించాలి.

-రాపాక రవీందర్, జనగాం

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# స్వాతంత్ర్య ఫలాలు అందరికా! కొందరికేనా?

**ఆనాటి తరం నిస్వార్థం,త్యాగాల రాజకీయ విలువలను నిలువునా పాతరేసి, అవినీతి జాతర చేస్తూ కనిపించేదంతా మనదే అన్నట్లుంది మన నాయకుల పనితీరు. ఇలా నీతి తప్పిన ఆకలి ఎన్ని కంచాలల్లో తిన్నా కడుపు నిండదు. ఈ దురా శను కఠిన చట్టాలతో కట్టడి చేసినప్పుడే ఎన్నికల్లో గెలుపు గుర్రాల పేరిట నేరచరిత్ర,అవినీతి నేతలకు ఎన్నికల్లో అభ్య ర్థిత్వాలు కట్టబెడుతున్న పార్టీలకు వగ్గాలు పడుతాయి. కళం కిత నేతలను కట్టడి చేయకపోతే,ప్రజాధనం దోపిడి ఆగదు. అంతేకాదు. మనదేశాన్ని, వివిధ రాష్ట్రాలను పట్టిపీడిస్తున్న అనైతిక, అవినీతి రాజకీయాలు సమూలంగా నిర్మూలించ బడాలి.గుప్పెడు మంది చేతిలో ఉన్న దేశ (జాతి)సంపద సమంగా పంచబడినప్పుడే నాటి త్యాగాలకు సార్థకత చేకూరుతుంది. ఆ వైపుగా ఇక నుంచి అయినా ప్రజాస్వా మ్యాన్ని పరిరక్షి స్తూ రాజ్యాంగంపై పదవి ప్రమాణం చేసిన మేరకు ప్రజా ప్రతినిధులు రాజ్యాంగబద్ధ పాలన అందించా లి. స్వాతంత్ర్య ఫలాలు కొందరికే కాదు, అందరికీ అనేలా పాలనలో నిరూపించబడాలి. ఇదే నాటి సమరయోధుల త్యాగాలకిచ్చే నిజమైన గౌరవం అవుతుంది.**



మేకిరి దామోదం

భారత దేశంలో ముష్కర బ్రిటిష్ నిరంకుశ పాలనను అంతం చేయడానికి మన సమరయోధుల చైతన్యం, ఉత్తేజం,పోరాటం, త్యాగం అనన్య సామాన్యం. ఆ తర్వాత ప్రజాస్వామ్య పాలనలో అభివృద్ధి జరిగింది గోరంత, జరగాల్సింది కొండంత ఉంది. మన తర్వాత స్వాతంత్ర్యం పొందిన చిన్న దేశాలు అభివృద్ధిలో మనకంటే ముందు ఉన్నాయి. పాలకుల ప్రచారం చేస్తుంది నాణేము(క్రైన్)కి ఒకవైపే, మరోవైపు దేశంలో అసమానతలు, పేదరికం,అవినీతితో జాతి సంపదంతా కొద్దిమంది నాయకుల, వ్యాపార కార్పొరేట్ దిగ్గజాల చేతిలో ఇంకెన్నాళ్లు? నాటి స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తితో సంపదను వారి చెర నుండి విడిపించి సమంగా పంచేలా భరతజాతి నిర్లిప్తత వీడి మరో పోరాటానికి సిద్ధమవ్వాలి. దేశానికి స్వాతంత్ర్యం సాధించి పెట్టిన సమరయోధులు నిస్వార్థంగా వారి ఆస్తిపాస్తులను, లక్షల్లో సంపాదించే వృత్తులని వదులుకొన్నారు. ఆకలి, అవిద్య, నిరుద్యోగం, పేదరికం వంటివి నిర్మూలించబడాలని పరితపించారు. అలా భారతీయుల జీవితాల్లో స్వేచ్ఛా, స్వాతంత్ర్యాల కోసం ప్రజాసేవకు అంకితమైన ఆనాటి నాయకులు తమ సర్వస్వం ధారపోసినారు. వారి త్యాగాలకు వెలకట్టలేం, అలా కష్టపడి సాధించిన స్వేచ్ఛా, స్వాతంత్ర్యాన్ని ఆ తర్వాత ప్రజాపాలన కాలంలో 'చీమలు పెట్టిన పుట్టలోకి పాములు దూరినట్లు' రాజకీయాల్లోకి నేరగాళ్లు, వ్యాపారులు, ప్రజాసేవ పేరుతో నాయకులై జాతి వనరుల(సంపద)ను పప్పు బెల్లాల్లా వంతుల వారీగా పంచుకు తింటున్నారు. మనదేశానికి స్వాతంత్రం సిద్ధించి 78ఏళ్లకు చేరిన ప్రజాపాలనలో సామాన్యుల ధన, మాన, ప్రాణాలకు కనీస రక్షణలేని పరిస్థితులు దాపురించాయి. స్వేచ్ఛా, స్వాతంత్ర్యాల భావన ఢిల్లీ నుండి పల్లె దాకా ప్రతి ఇంటికి నమ్మకాన్ని నింపిందా అంటే లేదని చెప్పక తప్పదు. ఎందుకంటే? ఒకరి చేతిలో లక్షల కోట్ల సంపద ఉండగా, మరొకరి చేతిలో భిక్ష పాత్ర ఎందుకు ఉంది? విద్య, వైద్యం పేదలకు, సంపన్నులకు ఎందుకు వేరువేరుగా ఉన్నాయి.? ఆర్థిక, సామాజిక, రాజకీయ అవకాశాల్లో అంతరాలు, అసమానతలు అధికంగా ఉన్న సమాజంలో ప్రగతి ఫలాలు అందరికీ సమానంగా పంపిణీ కావట్లేదన్నది ఎవరు కాదనలేని వాస్తవం. మనం ఏర్పరుచుకున్న అత్యున్నత రాజ్యాంగంలోని నిర్దేశాలైన ఆర్థిక, సామాజిక, రాజకీయ సమన్యాయాన్ని అందించడంలో వ్యక్తి గౌరవాన్ని, స్వేచ్ఛను కాపాడడంలో రాజ్యం ఎవరి పట్ల ఎలాంటి వివక్ష చూపకూడదన్న అంశాలు నేటికీ సంపూర్ణంగా అమలుకు నోచుకోవడం లేదనేది చేదు నిజం. దేశవ్యాప్తంగా నేరగ్రస్త, స్వార్థపూరిత రాజకీయంలో తాజా మాజీ ప్రజాప్రతినిధులపై నమోదైన అన్ని కేసుల్లోనూ ప్రజాస్వామ్య సంస్కరణల సంఘం (ఏడిఆర్) నిరుటి నివేదిక ప్రకారం దేశవ్యాప్తంగా 16మంది ఎంపీలు,135 మంది ఎమ్మెల్యేలు మహిళలపై దాష్టికాల కేసులో నిందితులుగా ఉన్నారు. ఏడీఆర్ క్రోడీకరించిన సమాచారం మేరకు 28 రాష్ట్రాలకు చెందిన1861 మంది శాసనసభ్యులు, 251మంది లోక్‌సభ ఎంపీలు వివిధ నేరాభియోగాలు నెత్తిన మోస్తు




న్నారు. ఈ ఏడాది ఆరంభం నాటికి తాజాగా,మాజీ ప్రజా ప్రతినిధులపై దేశవ్యాప్తంగా 4,732 క్రిమినల్ కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. అనర్హులను ఇలా అందలాలు ఎక్కిస్తున్న నేరమయ రాజకీయాలు మన ప్రజాస్వామ్యాన్ని ప్రపంచ వ్యాప్తంగా అపహాస్యం చేస్తున్నాయి. వీరిపై విచారణను వేగవంతం చేసి అపరాధులుగా తేలిన నేతలకు త్వరగా శిక్ష పడేలా చేస్తేనే నేర రాజకీయాల ధృతరాష్ట్ర కౌగిలి నుంచి దేశానికి విముక్తి లభిస్తోంది. సామాజిక అంతరాలకు అతీతంగా ప్రజలందరి బాగుకోసం విద్య, వైద్యం, మౌలిక సదుపాయాల వృద్ధికి, ఉద్యోగ, ఉపాధి కల్పనకు, పేదరిక నిర్మూలనకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన విధానాలు ప్రజాపాలనలో చిత్తశుద్ధితో అమలు జరగాలి. అవినీతి వటా వృక్షానికి తల్లివేరు రాజకీయ అవినీతే అంటూ ఎన్నో నివేదికలు ఉటంకించినాయి. ఆ మేరకు ప్రజాపనుల్లో అక్రమాల మేటలు వేస్తూ ప్రజాపాలనా కార్యాలన్నింటిలో అవినీతి, దుర్గంధం విస్తృత దుష్ప్ర భావం చూపుతోంది. భారీస్థాయి అవినీతి భాగోతాలు జాతి నిర్మాణ కార్యక్రమాలకు ఆటంకాలవుతున్నాయి. 'పనిమంతుడు పందిరేస్తే కుక్క తోక తగిలి కూలి పోయిందట'!. అడ్డదారిలో అక్రమాలకు పాల్పడిన అవినీతి సొమ్మును తినమరిగిన అధికారులు,రాజకీయ నాయకులు ప్రజలిచ్చిన అధికారాన్ని అడ్డుపెట్టుకొని అవినీతికి పాల్పడుతున్నారు.జనం సొమ్ముతో వారు చేపడుతున్న నిర్మాణాలు ఎన్నో మూన్నాళ్లకే పేకమేడల్లా కూలిపోతున్నాయి. నాణ్యత విలువల సంగతి దేవుడెరుగు,కనీస భద్రత ప్రమాణాలను పాటించకుండా పనిచేస్తున్న కాంట్రాక్టర్ల తీరును వేడుక చూస్తున్న సర్కారు విధానాల మూలంగా సామాన్యుల ప్రాణాలు పోతున్నాయి. మనదేశంలో ప్రజాపనులన్నింటా లోపాలే. ప్రణాళికల నుంచి పర్యవేక్షణ వరకు ప్రతి దశలోనూ వైఫల్యాలే. సాధారణ మురుగు కాల్వలు మొదలు భారీ సాగునీటి ప్రాజెక్టుల దాకా ఏవి ఇందుకు అతీతం కాకపోవడమే దురదృష్టకరం. ఇలా అవినీతి వ్యవస్థాగతమైన భారతావని ప్రజా పనుల్లో అక్రమాలు అన్ని రాష్ట్రాలకు విస్తరించాయి. ప్రభుత్వాల ఉదాసీనత, పెడపోకడల వల్లే ప్రజాధనం దొంగల పాలౌతుంది. ఇలా అవినీతి గజ్జెగట్టి ఆడుతున్న విధానాలతో దేశ ప్రగతి పడకేస్తూ అసమానతలు, పేదరికం పెరుగుతోంది. మన రాష్ట్రంలో కాళేశ్వరం ప్రాజెక్టు కూడా ఆ కోవలోకే వస్తోంది. ప్రజాస్వామ్య దేశంలో ప్రజలకు సేవ చేస్తామని పాలకులైన నాయకులు సమాజానికి ఆదర్శప్రాయులుగా ఉండాల్సినవారే, అవినీతి, నేరాలు, అరాచకత్వంతో రాజ్యమేలుతున్నారు. వ్యక్తిత్వహీనులు చట్టసభల్లోకి అడుగు పెడితే,ప్రజాప్రయోజనాలకు తీవ్ర నష్టం జరుగుతుంది. దాన్ని నివారించేందుకు ప్రజా ప్రతినిధులపై ఉన్న కేసుల విచారణకు కాలపరిమితి విధించేలా వ్యవస్థాగత సంస్కరణలు తీసుకురావాలి. ఆనాటి తరం నిస్వార్థం,త్యాగాల రాజకీయ విలువలను నిలువునా పాతరేసి, అవినీతి జాతర చేస్తూ కనిపించేదంతా మనదే అన్నట్లుంది మన నాయకుల పనితీరు. ఇలా నీతి తప్పిన ఆకలి ఎన్ని కంచాలల్లో తిన్నా కడుపు నిండదు. ఈ దురాశను కఠిన చట్టాలతో కట్టడి చేసినప్పుడే ఎన్నికల్లో గెలుపు గుర్రాల పేరిట నేరచరిత్ర,అవినీతి నేతలకు ఎన్నికల్లో అభ్యర్థిత్వాలు కట్టబెడుతున్న పార్టీలకు పగ్గాలు పడుతాయి. కళంకిత నేతలను కట్టడి చేయకపోతే,ప్రజాధనం దోపిడి ఆగదు. అంతేకాదు. మనదేశాన్ని, వివిధ రాష్ట్రాలను పట్టిపీడిస్తున్న అనైతిక, అవినీతి రాజకీయాలు సమూలంగా నిర్మూలించబడాలి.గుప్పెడు మంది చేతిలో ఉన్న దేశ (జాతి)సంపద సమంగా పంచబడినప్పుడే నాటి త్యాగాలకు సార్థకత చేకూరుతుంది. ఆ వైపుగా ఇక నుంచి అయినా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిస్తూ రాజ్యాంగంపై పదవి ప్రమాణం చేసిన మేరకు ప్రజా ప్రతినిధులు రాజ్యాంగబద్ధ పాలన అందించాలి. స్వాతంత్ర్య ఫలాలు కొందరికే కాదు, అందరికీ అనేలా పాలనలో నిరూపించబడాలి. ఇదే నాటి సమరయోధుల త్యాగాలకిచ్చే నిజమైన గౌరవం అవుతుంది. •

# పర్యాటక రంగం అభివృద్ధికి కృషి అవసరం


ఐ.ప్రసాదరావు

క్లౌడ్ బరస్ట్‌తో మరుభూమిగా మారిన దైవభూమిగా పిలువబడే ఉత్తరాఖండ్ రాష్ట్రం మరోసారి ప్రకృతి ప్రతీకారానికి చిరునామాగా మరోసారి వార్తల్లోకి ఎక్కింది. ముఖ్యంగా గత ఇరవై ఐదు సంవత్సరాలుగా అనగా 2000 సంవత్సరం నుంచి మనదేశంలో తరచూ క్లౌడ్ బరస్ట్‌లతో, వరదలతో దేశంలో చాలా ప్రాంతాలు ఆస్తి నష్టం, ప్రాణనష్టాలతో సతమతం అవుతున్న పరిస్థితి. దీనికి ప్రధాన కారణం మానవ తప్పిదాలు. ముఖ్యంగా అడవులు నరికివేత, అక్రమ మైనింగ్,కొండలను తొలచడం, అక్రమ నిర్మాణాలు, కొండవాలు ప్రాంతాల్లో భారీ ఎత్తున నిర్మాణాలు చేపట్టడం, వాతావరణ కాలుష్యం, పెట్రోలు డిజిటల్ వాడకం పెరగడం, ప్లాస్టిక్ వ్యర్థాలు, ఈ వేస్ట్, వ్యవసాయంలో పెస్టిసైడ్ వాడకం, కొండలను తొలిచి భారీ ప్రాజెక్టులు నిర్మాణం, విద్యుత్ ఉత్పత్తి చేసే ప్రాజెక్టులు నిర్మాణం, ఆధునికీకరణ పేరుతో చెట్లను నరకడం, రోడ్లు నిర్మాణం, ప్రకృతి వనరులు దోపిడి, పర్యాటకం అభివృద్ధి పేరుతో అడవులు కొండలు లోయలు కనుమరుగు చేస్తూ వివిధ నిర్మాణాలు చేపట్టడం, గ్లోబల్ వార్మింగ్ పెరగడం ఒకటా రెండా ఇలా అనేక విధ్వంసకరమైన నిర్ణయాల వలన తరచూ క్లౌడ్ బరస్ట్, అకస్మాత్తుగా వరదలు రావడంతో లోతట్టు ప్రాంతాలు, అక్కడ ఉన్న గ్రామాలు, ప్రజలు, ఆస్తులు క్షణాల వ్యవధిలోనే కనుమరుగవుతున్నాయి. వందల కొద్దీ, వేలకొద్దీ ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి. ఇలా గత ఇరవై ఐదు సంవత్సరాలుగా పలు విపత్తులు సంభవిస్తున్నా ఎక్కడా తగ్గేదేలే అన్నట్లు ప్రభుత్వాలు, ప్రజలు, పర్యాటకులు ప్రవర్తించడంతో పలు విపత్తులు సంభవిస్తున్నాయి. ఇకనైనా మారకుంటే, భారీ మూల్యమే ఇంతకు పది రెట్లు చెల్లించుకోవాల్సి వస్తుంది అని తెలుపుటలో అతిశయోక్తి లేదు. తస్మాత్ జాగ్రత్త పౌర సమాజమా మేల్కొనండి. ఇటీవల ఉత్తరాఖండ్ రాష్ట్రంలో అకస్మాత్తుగా సంభవించిన క్లౌడ్ బరస్ట్‌తో ధరాలీ గ్రామం చూస్తుండగానే కాలగర్భంలో కలిసిపోయింది. గతంలో కేరళలో వాయినాడ్‌లో సంభవించిన క్లౌడ్ బరస్ట్, వరదలు, హిమాచల్‌ప్రదేశ్‌లో తరచూ సంభవిస్తున్న క్లౌడ్ బరస్ట్‌లు, వరదలనుంచి ఎవరూ సరైన గుణపాఠాలు నేర్చుకున్న దాఖలాలు కనిపించడం లేదు. గతంలో చెన్నైలో,ముంబైలో,బెంగళూరులో, హైదరాబాద్‌లో క్షణాల్లో కురిసిన విపరీతమైన భారీ వర్షాలకుసంభవించిన వరదలు వలన ఎంత భారీ నష్టం జరిగిందో మన అందరికీ తెలియనిదికాదు. గత ఏడాది బుడమేరు, తదితర వాగులు పొంగడం,కృష్ణానది వలన దాదాపు నెల రోజుల పాటు విజయవాడ నగరం, పరిసర ప్రాంతాలు వరద నీటిలో చిక్కుకుని విలవిలలాడిన పరిస్థితి మన కళ్లముందే కదలాడుతుంది. అయినా ప్రకృతిపరిరక్షణ కోసం పరితపించే పరిస్థితి కనిపించడం లేదు. ఇటీవల కాలంలో తరచూ హైదరాబాద్ నగరం వరద నీటిలో మునుగుతూ తేలుతూఉంది. కేవలం కొన్నిగంటల వ్యవధిలో పదులసంఖ్యలో సెంటీమీటర్ల వర్షపాతం నమోదవుతూ మహానగ రాలు ముంపునకు గురవుతున్నాయి. దీనికిప్రధాన కారణం మానవ తప్పిదాలు, వాతావరణ మార్పులు.పర్యావరణ పరిరక్షణకు ఇకనైనా పటిష్టమైన చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వాలు కఠినమైన నిబంధనలు నిర్ణయాలుతీసుకోవాలి. సక్రమంగా చట్టాలు అమలు చేయాలి.అభివృద్ధిపేరుతోపర్యావరణాన్ని పాడుచేయరాదు. పర్యాటక రంగం అభివృద్ధికి, ప్రభుత్వాలు ఆదాయంకొరకు పచ్చని చెట్లను,అడవులను నిర్మూలన చేస్తే అంతిమంగా ప్రకృతి ప్రకోపానికి మనం అందరం బలికాక తప్పదు. •

# భారత్ స్వాతంత్ర్య స్ఫూర్తికి దర్పణం గాంధీజీ

డా॥ విజయకుమార్

భారత స్వాతంత్ర్య పోరాట సంగ్రామ చరిత్రకు ముఖచిత్రం మన మహాత్మాగాంధీనే! ఇది వివాదరహితం! స్వాతంత్ర్య పోరాట ఫల పుష్పాలు వికసించిన తరుణంలో, దేశమంత సంబరపడుతున్న సమయాన, ఒక మత విద్వేషి జరిపిన కాల్పుల్లో మన మహాత్ముడు నేలకొరగడం చరిత్రలో చెరగని విషాద ఘట్టం. 1948 జనవరి 30వ తారీఖు సాయంత్రం 5.17 గం॥లకు బాపూజీ న్యూఢిల్లీలోని బిర్లా మందిరంలో సర్వమత ప్రార్థనచేస్తున్న సమయంలో నాథూరాం వినాయక్ గాడ్సే అనే హిందూఛాందస వ్యక్తి పాయింట్ బ్లాంక్ రేంజిలో మూడు రౌండ్లు గాంధీ ఛాతీపై కాల్చాడు. జాతిపిత ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. ఆకాశం నల్లబడింది, దేశ జన హృదయాల్లో కన్నీటి కలకలంసముద్రమై ఉప్పొంగింది. ఆ ఘటన నేటికీ ప్రజల హృదయాల్ని ఘోష పెడుతూనే వుంది. ఆ మహనీయుడిని ఒకసారి స్మరించుకొంటూ రెండు కన్నీటి బొట్లతో తర్పణం వదలుదాం. 75 సం॥ నిండినా ఆ మహనీయుని స్ఫూర్తి ప్రపంచ దేశాలెన్నింటిలోనో ఆదర్శంగా నిలుస్తున్నది. ఏయే దేశం వెళ్లినా ఆయన విగ్రహం మనకు కన్పిస్తుంది. ప్రపంచ మంతటా వందలాది విగ్రహాలు, గాంధీ బోధనలు స్మరణకు తెస్తూనే వున్నాయి. అమెరికా దేశంలో ఏ రాష్ట్రానికి వెళ్ళినా మనకు ఆయన విగ్రహం దర్శమిస్తుంది. మహాత్ముని చరిత్రకు ఎలాంటి సంబంధం లేకపోయినా, ఆ దేశంలో ఆయన పర్యటించక పోయినా ఆయన విగ్రహాలు మాత్రం కనిపిస్తుంటాయి. ఈ దేశంలో 30కిపైగా ఆయన విగ్రహాలు నెలకొల్పబడ్డాయి. భారతదేశానికి ఆవల ప్రపంచంలో ఎక్కువగా మహాత్మా గాంధీ విగ్రహాలు నెలకొన్న దేశం అమెరికా కావడం చాలా గొప్ప విషయమే! న్యూయార్క్‌ని స్క్వైర్ పార్క్లో 1986లో మొట్టమొదటి బాపూ విగ్రహాన్ని నెలకొల్పారు. మొట్టమొదటి సారిగా వాషింగ్టన్ డి.సి.లో ఆరంభించిన గాంధీ స్మారక సెంటర్ ఈ రోజుకు కూడా ఎంతో చురుకుగా పని చేస్తుండడం విశేషం. స్క్వైర్ పార్క్లో అనేక మంది స్వాతంత్ర్యయోధుల విగ్రహాలు నెలకొని వుంటాయి. శ్రీ రజ్‌డమ్ అధ్యక్షతన అట్లాంటా కేంద్రంగా ఏర్పడ్డ అమెరికా గాంధీ ఫౌండేషన్ దేశమంతటా అనేక విగ్రహాలు నెలకొల్పేందుకు దోహదపడింది. ఈ కృషికే రజమ్ 2013లో కేంద్రం ప్రవాసీ భారతీయ సమ్మాన్ అవార్డ్ కూడా ఇచ్చింది.మానవ హక్కుల కోసం ఎంతో పోరాటం చేసిన మార్టిన్ లూథర్కు, ఒబామాకు కూడా గాంధీ ఆదర్శవంతంగా నిలిచాడు. 2000 సం॥ సెప్టెంబర్ 16వ తేదీన వాషింగ్టన్ డి.సి. దౌత్య కార్యాలయానికి ఎదురుగా ఏర్పరిచిన మహాత్మాగాంధీ విగ్రహాన్ని వాజ్పేయి,బిల్ క్లింటన్‌తో కలిపి ఆవిష్కరించారు. తర్వాత కాలిఫోర్నియా, మసాచూట్స్, శాన్ఫ్రాన్సిస్కో, చికాగో, టెక్సాస్‌లలో కూడా గాంధీ విగ్రహాలు నెలకొల్పారు. 2012 లో ఫ్లోరిడాలో ఏర్పరచిన 7 అడుగుల గాంధీజీ కాంశ్య విగ్రహాన్ని అబ్దుల్ కలాంగారు ఆవిష్కరించారు. అమెరికాలో విగ్రహాలు నెలకొల్పడం అంత సులువు కాదు. పట్టుదల, కృషి, అంకిత భావం అన్నీకావాలి. అక్కడ విగ్రహాల సంస్కృతి చాలా తక్కువ, మనలాగా ఎక్కడ పడితే అక్కడ వీధి వీధుల్లోనూ విగ్రహాలు నెలకొల్పేందుకు



మహాత్మాగాంధీ

అనుమతించరు. రకరకాల అనుమతులు అవసరం అవుతాయి. నిర్వాహకులే నిర్మాణ వ్యయాన్ని భరించాలి. అలా ఎంతో శ్రమతో, అంకిత భావంతో పట్టుదలతో దాదాపు 5 ఏళ్ల కృషితో టెక్సాస్లో మహాత్మా గాంధీ విగ్రహాన్ని నెలకొల్పింది గాంధీ ఫౌండేషన్ సంస్థ. ఈ సంస్థకు అధ్యక్షులు తోటకూర ప్రసాద్. నిలువెత్తుగాంధీ విగ్రహం స్థాపన వెనుక శ్రమ, వ్యథ కూడా దాగి వుంది. 2010లో ఒకానొక రోజు ప్రసాద్‌కు మహాత్మా గాంధీ విగ్రహాన్ని టెక్సాస్లో నెలకొల్పాలన్న ఆలోచనా భావం కల్గింది. ఇదే విషయాన్ని ఈయన ఇండియన్ అమెరికన్ కౌన్సిల్లో లేవనెత్తారు. ఈ ఆలోచనను కౌన్సిల్లో అందరూ బలపరిచారు. వెంటవెంటనే విగ్రహ స్థాపన కోసం ప్రసాద్ అధ్యక్షతన ఒకస్టీరింగ్ కమిటీ, ఫండ్ రైజింగ్ కమిటీలు కూడా ఏర్పాటు అయ్యాయి. ఈ విగ్రహ ప్రతిపాదనను ప్రసాద్ ఇర్వింగ్ సిటీ అధికార్ల ముందుకు తీసుకెళ్ళారు. విగ్రహాల సంస్కృతి ఇక్కడ లేదని, అనుమతులివ్వడం కుదరదని విచారం వ్యక్తం చేశారు. అసలు ఆయన పేరుతో నెలకొల్పిన పార్కులో ఆ జఫర్సన్ విగ్రహం కూడా మేము నెలకొల్పలేదన్నారు. ఇతర రాష్ట్రాలలో ఎక్కడైనా గాంధీ విగ్రహాలు నెలకొల్పి వుంటే వాటి బైలాస్ కూడా చూపమన్నారు. పట్టువదలని ప్రసాద్ అతి కష్టం మీద అన్ని ప్రాంతాల్లో శోధించి అక్కడి బైలాస్ తెప్పించి ఇర్వింగ్ అధికార్లకు సమర్పించారు. చివరికి అతికష్టంపై అనుమతులివ్వడం జరిగింది. జఫర్సన్ పార్కులో విగ్రహం నెలకొల్పేందుకు తిరిగి పార్క్ అండ్ రిక్రియేషన్ బోర్డు అనుమతి కావాల్సి వచ్చింది. దానికి మరొక ఏడాది సమయం పట్టింది. బాలారిష్టాలన్నీ తొలగిపోయాయి. ఈ మహా సంకల్పానికి నిధుల సేకరణ అనేది మరో మహాయజ్ఞం. ఇందుకు తోటకూర ప్రసాద్‌తోపాటు,రావ్ కలవలతో కూడిన స్టీరింగ్ కమిటీ ఏర్పడింది. ఇక నిధుల వేటలో నిమగ్నమైపోయారు. మొట్టమొదటగా భారతదేశం నుండి వచ్చి పారిశ్రామిక వేత్తగా నిలదొక్కుకున్న బీహార్‌కు చెందిన రమేష్ భాటియా గడప తొక్కారు. విగ్రహ స్థాపన సంకల్పాన్ని వ్యక్త పరిచారు. భాటియా చెక్‌బుక్ తీసుకొన్నాడు. ప్రసాద్ ఎంత ఇస్తాడు అని ఆసక్తిగా ఎదురు చూస్తున్నాడు. చెక్‌రాసేశాడు. అది పదివేల డాలర్లుగా ప్రసాద్‌కు తోచింది. మరొక సారి ఎన్ని సున్నాలో లెక్కించారు. తీరా చూస్తే అది పదివేలు కాదు లక్ష డాలర్లు. ఆనాటి మారక రేటు ప్రకారం మన భారత కరెన్సీ లెక్కన దాదాపు 80 లక్షల రూపాయలు. ప్రసాద్ ఆశ్చర్యానికి గురయ్యారు. నోటమాట రాలేదు. భాటియానే సంభాషణ కొనసాగిస్తూ ఇంకా ఏ అవసరమొచ్చినా నన్ను కలవండి అని చెప్పాడు. అలా నిధుల వేటలో శుభం ఎదురైంది. నిధులు సమకూరడం వేగం అందుకొంది. డా॥ చంద్ర, డా॥గీత, సరితా నవీన్‌లు తలో పాతిక వేలు డాలర్లు డొనేషన్ ఇచ్చారు. ఎందరెందరో మహానుభావులు తలో చెయ్యి వేశారు. విగ్రహాన్ని విజయవాడలో చెక్కించి తెప్పించారు. సముద్ర ప్రయాణం ద్వారా విగ్రహం నెల రోజులకు ఇర్వింగ్ సిటీకి చేరింది. 2010లో ఆరంభించిన ఈ మహాయజ్ఞం 2014లో ముగిసింది. అక్టోబర్ 2, 2014లో ఈ విగ్రహం అత్యంత వైభవంగా, ఆడంబరంగా ఆరంభించారు. ఈ విగ్రహం కూడా గాంధీ నిలబడినట్లుగా అద్భుతంగా ఉంది. ఈ విగ్రహ స్థాపనకు ప్రభుత్వం 18 ఎకరాల స్థలం కేటాయించింది. జాఫర్‌సన్ పార్క్‌లో అత్యంత సుందరంగా మన మహాత్ముడు దర్శనమిస్తుంటాడు. ఈ పార్క్ చుట్టు ప్రక్కల దాదాపు 80 శాతం భారతీయులే నివసిస్తున్నారు. భారత దేశం నుండి విదేశాలనుండి వచ్చే టూరిస్టు కూడా మహాత్ముడి విగ్రహాన్ని సందర్శించి నివాళులర్పిస్తుంటారు. తెలుగు రాష్ట్రాల నుండి ప్రముఖులు, రాజకీయ నాయకులు,శాసనసభ్యులు, మంత్రులు ఎవరు టెక్సాస్ వచ్చినా మహాత్ముడి విగ్రహాన్ని విధిగా సందర్శిస్తారు. గతంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, గత ఏడాది తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా సందర్శించిన వారిలో ఉన్నారు. •

# మృతదేహాల ఖననంపై ఆలయం నుంచే ఆదేశాలు!

## ధర్మస్థల తవ్వకాల్లో బయటకు వస్తున్న రోజుకో నిజం



**మైసూరు, ఆగస్టు 14:** ధర్మస్థలి మృతదేహాలకు సంబంధించి రోజుకో కొత్త నిజం వెలుగులోకి వస్తోంది. మృతదేహాల ఖననానికి సంబంధించి నేరుగా ఆలయం నుంచే సూచనలు వచ్చాయని మాజీ పారిశుద్ధ్య కార్మికుడు ఆరోపించాడు. సూపర్‌వైజర్లు బలవంతం చేయగా ఈ రెండు దశాబ్దాల కాలంలో ఎంతోమంది పిల్లలు, మహిళలు, పురుషుల మృతదేహాలను ఖననం చేసినట్లు వెల్లడించాడు. అలాగే, తాను ఎల్లప్పుడూ మృతదేహాలను పాత రోడ్లపై లేదా అటవీ ప్రాంతంలో పాతిపెట్టానని చెబుతున్నాడు. సైట్ నంబర్ 13వద్ద 70-80మృతదేహాలను ఖననం చేశానని పేర్కొన్నాడు. కొన్ని శవాలను కొండల్లో పాతిపెట్టినట్లు తెలిపాడు. ఏ ప్రాంతంలో పాతిపెట్టాలనేది ఆలయానికి సంబంధించిన వ్యక్తులే చెప్పేవారని.. అక్కడేపాతిపెట్టేవాడినని అన్నాడు. అలాగే తాము ఎన్నో మార్లు పగటిపూటే మృతదేహాలను పూడ్చిపెట్టడం స్థానికులు చూశారని కానీ ఎవరూ తమని ఆపలేదని లేదా ప్రశ్నించలేదని ప్రధాన సాక్షి చెప్పాడు. చాలా మృతదేహాలపై లైంగిక వేధింపుల సంకేతాలు స్పష్టంగా కనిపించేవని ప్రధాన సాక్షి వెల్లడిస్తున్నాడు. తనతో పాటు మరికొందరు కలిసి బృందంగా ఏర్పడి దాదాపు 100 మృతదేహాలను ఖననం చేయగా వాటిలో 90 మహిళలవేనని అంటున్నాడు. అయితే, ఆలయ మేనేజర్ ఒక రూం బాయ్ ద్వారా మృతదేహాల ఖననానికి సంబంధించిన పనులను పురమాయించేవాడని పేర్కొన్నాడు. కాగా, ఇప్పటివరకు ఒకే ఒక్క ప్రదేశంలోనే మానవ అవశేషాలు బయల్పడడానికి గల కారణం.. భూమి కోతకు గురవ్వడం, అడవుల పెరుగుదల, నిర్మాణ పనులే అయి ఉండవచ్చని చెప్పాడు. ఆలయ ప్రతిష్ఠను భగ్నం చేసేందుకు ప్రయత్నిస్తున్నాడనే ఆరోపణలను మాజీ పారిశుద్ధ్య కార్మికుడు తీవ్రంగా ఖండించారు. ఆలయం పేరును కళంకం చేయడం ద్వారా నాకేంవస్తుంది నేను షెడ్యూల్డ్ కులానికి చెందిన హిందువును అని వాపోయాడు. అపరాధ భావనకు గురికావడం వల్లే 10 సంవత్సరాల తర్వాత ఈ విషయాలు వెల్లడించానని అన్నాడు. సిట్ నిజాయితీగా దర్యాప్తు చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశాడు. కాగా, ఇతడి ఆరోపణలు కర్ణాటక వ్యాప్తంగానే కాదు. దేశవ్యాప్తంగా సంచలనం రేపాయి.ఇప్పటి వరకు15 ప్రదేశాల్లో తవ్వకాలుజరిపారు. అయితే, ఒకేఒక్క ప్రదేశం.. స్పాట్ 6లో మానవ అవశేషాలు లభ్యమయ్యాయి. ధర్మస్థలలో 1995 నుంచి 2014 వరకూ పనిచేసిన ఓ పారిశుద్ధ్య కార్మికుడు జులై 3న పోలీసులను ఆశ్రయించి సంచలన ఆరోపణలు చేశాడు. తాను అక్కడ పనిచేసే సమయంలో అనేకమంది బాలికలు, మహిళలు లైంగిక దాడులకుగురై చనిపోయారని వారి మృతదేహాలను తానే ఖననం చేశానని తెలిపాడు. తన కుటుంబానికే చెందిన ఓ మైనర్ బాలిక పైఅధికారుల లైంగిక వేధింపులకు గురైందని, ఆ ఘోరం తట్టుకోలేకే 2014లో అక్కడ పనిమానేసి వెళ్లిపోయానని పేర్కొన్నాడు. అప్పటి నుంచీ తనను తాను క్షమించుకోలేక పోతున్నానని.. బాధితులకు న్యాయంచేయాలన్న లక్ష్యంతో ఇప్పుడు బయటకు వచ్చానని పేర్కొన్నాడు. ఈ ఆరోపణల ఆధారంగా మంగళూరు పోలీసులు ఫిర్యాదు నమోదు చేశారు. ఈ కేసులో అత్యంత కలకలంరేపిన అంశంఏమిటంటే, మృతదేహాలను త్వరగా కుళ్లిపోయేందుకు కొన్ని నేత్రావతీ నది ఒడ్డు వద్ద ఖననం చేశానని అతడు చెప్పాడు. 2010లో పాఠశాల డ్రెస్‌లో ఉన్న ఓ బాలికను మరోచోట పాతిపెట్టిన విషయాన్ని కూడా వెల్లడించాడు. కొన్ని కేసుల్లో హింస, లైంగిక దాడులకు సంబం ధించిన ఆధారాలు స్పష్టంగా కనిపించాయని తెలిపాడు. జులై 11న బెళ్తంగడి న్యాయస్థానంలో విచారణకు హాజరై ఈ మేరకు వాంగ్మూలం కూడా ఇచ్చాడు.





# కన్నడ నటుడు దర్శన్‌కు బెయిల్ రద్దుచేసిన సుప్రీం

**న్యూఢిల్లీ, ఆగస్టు 14:** అభిమాని హత్య కేసులో కన్నడ స్టార్ నటుడు దర్శన్‌కు భారీ షాక్ తగిలింది. ఈ కేసులో నటుడికి బెయిల్ ఇచ్చేందుకు సుప్రీంకోర్టు ధర్మాసనం నిరాకరించింది. గతేడాది డిసెంబర్‌లో కర్ణాటక హైకోర్టు ఇచ్చిన బెయిల్ తీర్పును సుప్రీం ధర్మాసనం పక్కన పెట్టింది. ఈ మేరకు జస్టిస్ పార్దివాలా, జస్టిస్ ఆర్ మహాదేవన్‌లతో కూడిన ధర్మాసనం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. విచారణ సందర్భంగా ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. దర్శన్‌కు బెయిల్ ఇచ్చేందుకు ఎలాంటి చట్టపరమైన కారణాలు లేవని పేర్కొంది. బెయిల్ మంజూరు చేయడం విచారణపై ప్రభావం చూపుతుందని పేర్కొంది. నిందితులు ఎంతటి వాళ్లైనా చట్టానికి అతీతులేం కాదని వ్యాఖ్యానించింది. కస్టడీలో దర్శన్‌కు ఎలాంటి ప్రత్యేక ట్రీట్‌మెంట్ ఇవ్వాల్సిన అవసరం లేదని జైలు అధికారులకు సూచించింది. అంతేకాదు దర్శన్‌ను త్వరగా అదుపులోకి తీసుకోవాలని ఆదేశించింది.
గతేడాది కర్ణాటకకు చెందిన రేణుకా స్వామి అనే యువకుడు అత్యంత దారుణంగా హత్యకి గురైన విషయం తెలిసిందే. ఈ హత్య కేసులో దర్శన్ ప్రధాన నిందితుడిగా ఉన్నారు. రేణుకాస్వామి హత్య కేసులో దర్శన్‌తో పాటు నటి పవిత్రగౌడ సహా 16మందిని పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. పవిత్ర గౌడకు సంబంధించిన అసభ్యకర ఫొటోలు పంపించాడన్న ఆరోపణల్లో దర్శన్ అండ్ టీం రేణుకాస్వామిని బెంగళూరుకు 250 కిలోమీటర్ల దూరంలో ఉన్న చిత్రదుర్గకు తీసుకెళ్లి దారుణంగా హత్య చేసిందని విచారణలో తేలింది. రేణుకా స్వామిని దారుణంగా కొట్టి, కరెంటు షాక్‌లు ఇచ్చినట్లు పోస్టుమార్టం నివేదికలో వెల్లడైంది.

**దర్శన్‌కేసులో నటి పవిత్రా గౌడ అరెస్టు**

దేశవ్యాప్తంగా సెన్సేషన్ క్రియేట్ చేసిన రేణుకా స్వామి హత్య కేసులో తాజాగా కీలక మలుపు చోటు చేసుకుంది. ఈ కేసులో ప్రధాన నిందితురాలిగా ఉన్న నటి పవిత్రా గౌడను గురువారం బెంగళూరు పోలీసులు అరెస్ట్ చేశారు. సుప్రీం కోర్టు, కర్ణాటక హైకోర్టు ఇచ్చిన బెయిల్‌ను రద్దు చేస్తూ ఆదేశాలు జారీ చేసిన వెంటనే ఆమెను అదుపులోకి తీసుకున్నారు.
అయితే, కర్ణాటక ప్రభుత్వం దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్ పై గురువారం విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు ధర్మాసనం బెయిల్‌ను రద్దు చేస్తూ కీలకవ్యాఖ్యలు చేసింది. హైకోర్టు తీర్పులో స్పష్టమైన లోపాలు ఉన్నాయి. ఆమెకు బెయిల్ ఇవ్వడానికి సరైన న్యాయ కారణాలు లేవు అని జస్టిస్ జేబీ పార్దివాలా,ఆర్ మహాదేవన్ ధర్మాసనం అభిప్రాయపడింది.

# మోడీ నియోజకవర్గంలో ఓటరు జాబితా మాయ

## బ్రహ్మచారి సాధువుకు 50 మంది కుమారులు

**లక్నో ఆగస్టు 13:** ప్రధాని నరేంద్ర మోడీ ప్రాతినిధ్యం వహిస్తున్న ఉత్తరప్రదేశ్‌లోని వారణాసి లోక్‌సభ నియోజకవర్గంలో ఎన్నికల కమిషన్‌కు సంబంధించిన మరో విచిత్రం వెలుగుచూసింది. ఓటు చౌర్యం జరిగిందని ఆరోపిస్తూ ప్రతిపక్షాలు కేంద్ర ఎన్నికల సంఘంపై(ఇసిఐ) రాజకీయ పోరాటం సాగిస్తున్న నేపథ్యంలో ఓ బ్రహ్మచారి సాధువుకు 50 మంది కుమారులు ఉన్నట్లు చూపుతున్న ఓటరు జాబితా వెలుగులోకి వచ్చింది. ఆ స్వామీజీకి ఉన్నట్లు చెబుతున్న కుమారులలో అతి పెద్ద వయస్కుడికి 72 ఏళ్లు, అతి చిన్న వయస్కుడికి 28 ఏళ్లు ఉన్నాయి. తీవ్ర వివాదంగా మారిన ఈ వ్యవహారంపై ఆగ్రహం వ్యక్తం చేసిన కాంగ్రెస్ ఇసి నిష్పాక్షికతపై అనుమానాన్ని వ్యక్తం చేసింది. ఓటరు జాబితాలో పేర్కొన్న వివరాల ప్రకారం వారణాసిలోని రామజానకి ఆలయ వ్యవస్థాపకుడు స్వామి రామ్‌కమల్ దవాస్ 50 మంది ఓటర్లకు తండ్రి. ఆయన చిన్న కుమారుడు రాఘవేంద్రకు 28 ఏళ్లు కాగా పెద్ద కుమారుడు బన్వారీదాస్‌కు 72 ఏళ్లు. 50యేళ్ల స్వామి రామ్‌కమల్‌దాస్ అవివాహితులు. 50 మంది పిల్లలకు తండ్రిగా రామ్‌కమల్ దాస్‌ని ఇసి చూపించింది. చిన్న తప్పిదంగా ఇసి కొట్టిపారేస్తుందా, మోసాన్ని అంగీకరిస్తుందా అని కాంగ్రెస్ ప్రశ్నించింది



# హంటర్ బైడెన్‌పై బిలియన్ డాలర్ల దావా వేస్తా

## యుఎస్ ప్రథమ పౌరురాలు మెలనియా ట్రంప్

**వాషింగ్టన్, ఆగస్టు 14:** అమెరికాలో హైప్రొఫైల్ సెక్స్ కుంభకోణంలోని విషయాలు ఇటీవల మళ్లీ తెరపైకి వస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో అమెరికా ప్రథమ పౌరురాలు మెలనియాను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్‌నకు పరిచయం చేయడంలో ఎప్‌స్టీన్ కీలక పాత్ర పోషించాడంటూ ట్రంప్ జీవిత విశేషాలు రాస్తున్న మైఖెల్ వోల్ఫ్ సంచలన ప్రకటన చేశారు. యుఎస్ మాజీ అధ్యక్షుడు జో బైడెన్ కుమారుడు హంటర్ బైడెన్‌కూడా ఇదే విషయాన్ని ప్రస్తావించారు. దీన్ని తీవ్రంగా పరిగణించిన మెలనియా.. హంటర్‌పై 1 బిలియన్ డాలర్లకు (రూ. 8.7 వేల కోట్లు) దావా వేస్తానని హెచ్చరించారు. మెలనియా తరఫు న్యాయవాది అలెజాండ్రో బ్రిటో ఓ వార్తా సంస్థతో మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్లడించారు. హంటర్ వ్యాఖ్యలు మెలనియా పరువుకు భంగం కలిగించేలా ఉన్నాయన్నారు. దీనిపై చట్టపరమైన చర్యలు తీసుకునే హక్కు ఆమెకు ఉందన్నారు. హంటర్ తన తప్పుడు ప్రకటనలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే మెలానియా ట్రంప్‌నకు కలిగిన పరువు నష్టానికి 1 బిలియన్ డాలర్లు దావా వేయాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ హెచ్చరికపై హంటర్ ఇప్పటివరకు స్పందించలేదు.

# అమెరికా రెండు నాల్కల ధోరణి

## పాక్‌ను ప్రశంసలతో ముంచెత్తిన మార్కో రుబియో



**వాషింగ్టన్, ఆగస్టు 14:** పహల్గాం ఉగ్రదాడి నెత్తుటి మరకలు ఆరకముందే, పాకిస్థాన్‌పై అమెరికా అనూహ్యంగా ప్రశంసల వర్షం కురిపించింది. పాక్ ప్రేరేపిత ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండించిన కొన్ని నెలల్లోనే, అదే పాకిస్థాన్‌కి ఇప్పుడు స్నేహహస్తం చాచడం అంతర్జాతీయ వర్గాలను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. పాకిస్థాన్ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో ఇస్లామాబాద్‌కు శుభాకాంక్షలు తెలుపుతూ, ఉగ్రవాద వ్యతిరేక పోరులో పాక్ భాగస్వామ్యాన్ని మెచ్చుకున్నారు. ఈ ఏడాది ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు జరిపిన దాడిలో 26 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఈ ఘటనను అమెరికా సహా ప్రపంచ దేశాలు తీవ్రంగా ఖండించాయి. దాడికి పాల్పడిన ది రెసిస్టెన్స్ ఫ్రంట్ టీఆర్‌ఎఫ్‌ను ఉగ్రవాద సంస్థగా కూడా అమెరికా ప్రకటించింది. అయితే మే నెలలో అమెరికా పర్యటనకు వెళ్లిన పాక్ ఆర్మీ చీఫ్ ఫీల్డ్ మార్షల్ అసిమ్ మునీర్‌కు ప్రవాస పాకిస్థానీల నుంచి తీవ్ర నిరసన సెగ తగిలింది. కొందరు నిరసనకారులు ఆయన్ను గీదడ్ (నక్క) అని నినాదాలు చేస్తూ అవమానించిన వీడియోలు వైరల్ అయ్యాయి. ఇంత జరిగినప్పటికీ, ట్రంప్ ప్రభుత్వం పాకిస్థాన్ వైపు మొగ్గు చూపడానికి బలమైన కారణం కనిపిస్తోంది. బలూచిస్థాన్‌లోని అపారమైన ఖనిజ, హైడ్రోకార్బన్ నిక్షేపాలపై అమెరికా కన్నేసింది. చైనా ఆధిపత్యంలో ఉన్న రేర్ ఎర్త్ మార్కెట్‌కు పోటీగా, తమ సరఫరా గొలుసును బలోపేతం చేసుకోవడంలో భాగంగా పాకిస్థాన్‌తో ఈ ఒప్పందానికి అమెరికా ఆసక్తి చూపుతున్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. కీలకమైన ఖనిజాలు, హైడ్రోకార్బన్ల వంటి రంగాల్లో పాకిస్థాన్‌తో కలిసి పనిచేయడానికి ఎదురుచూస్తున్నాం. ఇది ఇరుదేశాల ప్రజల భవిష్యత్తుకు మేలు చేస్తుందని రూబియో పేర్కొన్నారు. అయితే, అమెరికా పాకిస్థాన్ మధ్య పెరుగుతున్న ఈ సహకారాన్ని బలోచ్ నేతలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఈ ఒప్పందం వల్ల పాకిస్థాన్ సైన్యం, గూఢచార సంస్థలు మరింత బలపడతాయని, బలూచిస్థాన్ ప్రజల అణచివేత రెట్టింపు అవుతుందని ప్రముఖ బలోచ్ ఉద్యమకారుడు మీర్ యార్ బలోచ్ హెచ్చరించారు. బలూచిస్థాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు తారా చంద్ మాట్లాడుతూ, అసిమ్ మునీర్‌ను మానవత్వానికి శత్రువుఅని అభివర్ణించారు. మతతత్వ నాయకత్వం చేతిలో ఉన్న పాకిస్థాన్ అణ్వాయుధాలు ప్రపంచ భద్రతకు పెను ముప్పు అని, వాటిని తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఉగ్రవాదం, మానవ హక్కుల ఉల్లంఘనల ఆరోపణలు ఉన్నప్పటికీ, చైనాను నిలువరించే వ్యూహంలో భాగంగా అమెరికా తన ఆర్థిక, భౌగోళిక ప్రయోజనాలకే పెద్దపీట వేస్తున్నట్లు ఈ పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి.

# సిఎం యోగిపై ఎస్పీ ఎమ్మెల్యే ప్రశంసల వర్షం

## సమాజ్‌వాదిపార్టీ క్రమశిక్షణ వేటు

**లక్నో ఆగస్టు 14:** ఉత్తరప్రదేశ్ రాజకీయాల్లో ఒక అరుదైన దృశ్యం చోటుచేసుకుంది. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌పై ప్రతిపక్ష సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) ఎమ్మెల్యే పూజా పాల్ ప్రశంసల వర్షం కురిపించారు. మాఫియా నేతగా మారిన అతిక్ అహ్మద్‌పై యోగి ప్రభుత్వం అనుసరించిన కఠిన వైఖరిని ఆమె అభినందించారు. తన భర్త హత్య కేసులో నిందితుడైన అతిక్‌ను యోగి ప్రభుత్వం మట్టిలోకలిపిందని ఆమె భావోద్వేగంతో వ్యాఖ్యానించారు. యూపీ అసెంబ్లీలో విజన్ డాక్యుమెంట్ 2047పై జరిగిన సుదీర్ఘ చర్చ సందర్భంగా ఎస్పీ ఎమ్మెల్యే పూజా పాల్ మాట్లాడారు. ఈసందర్భంగా ఆమె సిఎం యోగి ఆదిత్యనాథ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. నా భర్తను ఎవరు, ఎలా హత్య చేశారో అందరికీ తెలుసు. నన్ను ఎవరూ పట్టించుకోని సమయంలో సిఎం నామాట విన్నారు. ప్రయాగ్ రాజ్‌లో నాలాంటి ఎందరో మహిళలకు ఆయన న్యాయం చేశారు. నేరస్థులను శిక్షించారని పూజా పాల్‌పేర్కొన్నారు. నా భర్త హంతకుడైన అతిక్ అహ్మద్‌ను ముఖ్యమంత్రి మట్టిలో కలిపే పని చేశారు. ఈ న్యాయపోరాటంలో నేను అలసిపోతున్న తరుణంలో ముఖ్యమంత్రి యోగి నాకు న్యాయం చేశారు. ఈ రోజు రాష్ట్ర ప్రజ లందరూ ముఖ్యమంత్రి వైపు ఎంతో విశ్వాసంతో చూస్తున్నారని ఆమె అన్నారు. 2005 జనవరిలో బీఎస్పీ ఎమ్మెల్యేగా ఉన్న రాజు పాల్‌ను కొందరు దుండగులు కాల్చి చంపారు. ఆయనకు పూజా పాల్‌తో వివాహమైన 9 రోజులకే ఈ దారుణం జరిగింది. అలహాబాద్ వెస్ట్ నియోజక వర్గ ఉప ఎన్నికలో అతిక్ అహ్మద్ సోదరుడు అష్రఫ్ అహ్మద్‌పై రాజుపాల్ గెలుపొందారు. ఈ కేసులో అతిక్ అహ్మద్, అతనిసోదరుడు అష్రఫ్‌ప్రధాన నిందితులుగా ఉన్నారు. వేరే కేసులో దోషులుగా తేలిన వీరిద్దరూ ఏప్రిల్ 2023లో పోలీస్ కస్టడీలో ఉండగానే హత్యకు గురైన విషయం తెలిసిందే.

# పరువు హత్యకేసులో మృతురాలికి నీట్‌లో బెస్ట్‌ర్యాంక్!

**అహ్మదాబాద్, ఆగస్టు 14:** గుజరాత్‌లోని బనస్‌కాంతా జిల్లాలో పరువు హత్యకు గురైనట్టుగా భావిస్తున్న 18 ఏళ్ల చంద్రిక చౌదరి, ఇటీవల నిర్వహించిన నీట్ పరీక్షలో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించింది. భవిష్యత్తులో డాక్టర్ కావాలనుకున్న ఈ యువతిని ఆమె తండ్రి, ఇద్దరు బాబాయిలు హత్య చేసినట్టు ఆరోపణలు ఉన్నాయి. నీట్ కోచింగ్ కోసం పాలన్‌పుర్‌లోని ఒక హాస్టల్‌లో ఉన్న సమయంలో చంద్రిక వివాహితుడైన హారేశ్ చౌదరి అనే యువకుడితో ప్రేమలోపడి సహజీవనం ప్రారంభించింది. ఈవిషయం ఇంట్లో తెలియడంతో కుటుంబ సభ్యులు ఆమెను బలవంతంగా ఇంటికి తీసుకువచ్చి కట్టడి చేశారు. అదే సమయంలో ఒక పాత కేసులో హారేశ్‌ను పోలీసులు అరెస్టు చేసి జైలుకుపంపారు. జూన్ 21న జైలు నుంచి విడుదలైన హారేశ్ చంద్రిక ఆచూకీ కోసం గుజరాత్ హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలుచేశాడు. ఈ పిటిషన్ జూన్27న విచారణకు రావాల్సి ఉంది. అయితే, అంతకుమూడు రోజులముందే, జూన్24న చంద్రిక మృతి చెందింది.ఆమెకు పాలలో నిద్రమా త్రలు కలిపిఇచ్చారు.నిద్రలోకి జారుకున్నాక గొంతునులిమి చంపారని ఏఎస్పీ వివరించారు. హారేశ్‌ఫిర్యాదు మేరకుపోలీసులు కేసునమోదు చేశారు. ఈ కేసులో నిందితులైన ఇద్దరిని అరెస్టు చేశామని, పరారీలో ఉన్న మూడో వ్యక్తి కోసం గాలిస్తున్నట్టు పోలీసులు తెలిపారు. ఈ కేసుపై దర్యాప్తు కొనసాగుతోందని అన్నారు.


# పాక్ స్వాతంత్ర్య వేడుకల్లో 'గన్‌ఫైర్' ముగ్గురు మృతి

## వేర్వేరు చోట్ల తుపాకీ కాల్పుల్లో 64 మందికి గాయాలు

**ఇస్లామాబాద్, ఆగస్టు 14:** పాకిస్థాన్‌లో స్వాతంత్ర్య దినోత్సవాలు శ్రుతి మించాయి. కరాచీ నగరవ్యాప్తంగా అనేకచోట్ల 'గన్‌ఫైర్'తో వేడుకలు చేసుకున్నారు. ఈ ఘటనలో ఎనిమిదేళ్ల చిన్నారి సహా ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. నగరంలో వేర్వేరు చోట్ల జరిపిన తుపాకీ కాల్పుల్లో 64 మంది గాయపడ్డారు. బాధితుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. పాకిస్థాన్‌లో వివిధ వేడుకల సందర్భంగా తుపాకులు చేతపట్టి, గాల్లోకి కాల్పులు జరుపుతూ వీరంగం సృష్టించే ఘటనలు సర్వసాధారణం. గతేడాది స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా చోటుచేసుకున్న తుపాకీ కాల్పుల్లో దాదాపు 95మందికి గాయాలు కాగా, అంతకుముందు సంవత్సరం 80 మందికి తీవ్ర గాయాలయ్యాయి. తాజా వేడుకల్లో కరాచీలోని లియాఖతాబాద్, కోరంగి, మెహబూబాబాద్, అఖ్తర్ కాలనీ, బాల్దియా, ఓరంగీ టౌన్‌తోపాటు అనేకచోట్ల గన్‌ఫైర్ చోటుచేసుకుంది. అజీజాబాద్‌లో తూటా తగిలి ఎనిమిదేళ్లచిన్నారి ప్రాణాలు కోల్పోగా, కోరంగి ప్రాంతంలో ఓ వృద్ధుడు చనిపోయాడు. ఈ ఘటనలకు సంబంధించి ఇప్పటివరకు 20 మంది అనుమానితులను అరెస్టుచేసినట్లు స్థానిక పోలీసులు వెల్లడించారు. అయితే, నిందితుల నుంచి అత్యాధునిక ఆయుధాలు, మందుగుండు సామగ్రి స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. వీటిని నిర్లక్ష్య, భయభ్రాంతులకు గురిచేసే చర్యలుగా పేర్కొన్న అధికారులు నిందితులపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

# దశాబ్దాలు గడిచినా కాశ్మీర్‌లో ఆగని హింస

## విభజనలో చిచ్చురేపిన ర్యాడిక్లిఫ్ లైన్



**న్యూఢిల్లీ, ఆగస్టు 14:** భారత్ 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకోవడానికి సిద్ధమవుతున్న తరుణంలో, దేశ చరిత్రలో చెరగని విషాదాన్ని మిగిల్చిన 1947 నాటి విభజన గాయాలు మరోసారి గుర్తుకొస్తున్నాయి. లక్షలాది మంది ప్రాణాలను బలిగొని, కోట్లాది మందిని నిరాశ్రయులను చేసిన ఆవిభజన వెనుక ఉన్నది కేవలం ఒక సరిహద్దు రేఖ. దానిపేరే రాడ్‌క్లిఫ్ లైన్. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, ఈ గీతను గీసిన వ్యక్తికి భారతదేశంతో ఎలాంటి సంబంధం లేదు. విభజన ప్రక్రియ చేపట్టడానికి ముందు ఆయనెప్పుడూ ఇక్కడికి రాలేదు. 1947 జూన్ 3న మౌంట్‌బాటన్ విభజన ప్రణాళిక ప్రకటించాక, బ్రిటిష్ ప్రభుత్వం భారత్ నుంచి నిష్క్రమించే ప్రక్రియను వేగవంతం చేసింది. ఈ క్రమంలో పంజాబ్, బెంగాల్ ప్రావిన్సులను విభజించి భారత్, పాకిస్థాన్ మధ్య సరిహద్దును నిర్ణయించే కీలక బాధ్యతను సిరిల్ రాడ్‌క్లిఫ్ అనే లండన్ న్యాయవాదికి అప్పగించారు. ఆయనకు ఈ పని పూర్తి చేయడానికి కేవలం ఐదు వారాల సమయం మాత్రమే ఇచ్చారు. పాతబడిన జనాభా లెక్కలు, తప్పుదారి పట్టించే నివేదికలే ఆయనకు ఆధారం. క్షేత్రస్థాయి వాస్తవాలు, విభిన్న మతాల ప్రజల మధ్య ఉన్న సామాజిక, ఆర్థిక సంబంధాలను ఆయన ఏమాత్రం పరిగణనలోకి తీసుకోలేదు. రాడ్‌క్లిఫ్ హడావుడిగా గీసిన ఈ సరిహద్దు రేఖ ఇరు దేశాల ప్రజల జీవితాల్లో పెను విషాదాన్ని నింపింది. ముఖ్యంగా పంజాబ్‌లోని సిక్కు సమాజం రెండుగా చీలిపోయింది. ముస్లింలు అధికంగా ఉన్న గురుదాస్‌పూర్ జిల్లాను భారత్‌కు కేటాయించడం పాకిస్థాన్‌కు తీవ్ర ఆగ్రహం తెప్పించింది. స్వాతంత్రం వచ్చిన రెండు రోజుల తర్వాత ఈ విభజన రేఖను అధికారికంగా ప్రకటించడం గందరగోళాన్ని మరింత పెంచింది. దీని పర్యవసానంగా చరిత్రలో కనీ వినీ ఎరుగని హింస చెలరేగింది. శరణార్థులతో బయలుదేరిన రైళ్లు సరిహద్దులు దాటేసరికి శవాల దిబ్బలుగా మారాయి. ఈ ఘోరకలిలో మృతుల సంఖ్య అధికారికంగా 2 లక్షల నుంచి 20 లక్షలవరకు ఉంటుందని అంచనా. సుమారు కోటి మందికిపైగా ప్రజలు తమ ఇళ్లు, ఆస్తులను వదిలి నిరాశ్రయులయ్యారు. ఇది 20వ శతాబ్దంలోనే అతిపెద్ద వలసగా నిలిచిపోయింది. ఈ విభజన ప్రక్రియ సృష్టించిన అతిపెద్ద, సుదీర్ఘ వివాదం జమ్మూ కశ్మీర్. ముస్లిం జనాభా అధికంగా ఉన్న ఈ సంస్థానం మొదట స్వతంత్రంగా ఉన్నప్పటికీ, పాకిస్థాన్ గిరిజనుల దాడితో అక్కడి హిందూ రాజు భారత్‌లో విలీనం కావాలని నిర్ణయించుకున్నారు. ఇది భారత్, పాకిస్థాన్ మధ్య తొలి యుద్ధానికి దారితీసి, నేటికీ ఇరు దేశాల మధ్య అత్యంత సమస్యాత్మక ప్రాంతంగా మిగిలిపోయింది. 79 ఏళ్లు గడిచినా, రాడ్‌క్లిఫ్ గీసిన గీత ఇరుదేశాలమధ్య వైరాన్ని రగిలిస్తూనే ఉంది. సిరిల్ రాడ్‌క్లిఫ్ తనకు అప్పగించిన పని పూర్తిచేశారు కానీ, ఆ గీత వెంబడి నివసిస్తున్న ప్రజలు మాత్రం తరతరాలుగా దాని మూల్యాన్ని చెల్లిస్తూనే ఉన్నారు.

# సంక్షిప్తంగా..

## బిజెపి మహిళా మేయర్‌కు రెండు ఓట్లు



**పాట్నా, ఆగస్టు 14:** బీహార్‌లో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ డ్రైవ్‌పై వివాదం కొనసాగుతున్నది. తాజాగా బిజెపికి చెందిన మహిళా మేయర్‌కు రెండు ఓటరు కార్డులున్నట్లు బయటపడింది. దీంతో ఆ నాయకురాలికి ఎలక్షన్ కమిషన్ నోటీస్ జారీ చేసింది. బీహార్‌లో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. దీంతో ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్)ను ఇసి చేపట్టింది. అయితే కొత్తఓటర్లు భారీగాచేరడం, లక్షల్లో ఓటర్లను తొలగించడంపై విమర్శలు వెల్లువెత్తాయి. ఈ తరుణంలో ముజఫర్‌పూర్ మేయర్, బిజెపి నాయకురాలు నిర్మలా దేవికి రెండు ఓటరు కార్డులున్నట్లు వెలుగులోకి వచ్చింది. దీంతో ఈనెల 16 లోపు వివరణ ఇవ్వాలంటూ ఇసి నోటీస్ జారీ చేసింది. కాగా, బీహార్ డిప్యూటీ సిఎం, బిజెపి నేత విజయ్ కుమార్ సిన్హాకు రెండు ఓటరు కార్డులు ఉన్నాయని ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ ఆరోపించారు.

## పాక్ రక్షణవ్యవస్థలో కొత్తగా 'రాకెట్ ఫోర్స్'

**ఇస్లామాబాద్, ఆగస్టు 14:** భారత్‌తో ఉద్రిక్తతలు కొనసాగుతున్న నేపథ్యంలో పాకిస్థాన్ కీలక నిర్ణయం తీసుకుంది. తమ సైనిక సామర్థ్యాన్ని మరింత పెంచుకునే దిశగా, ప్రత్యేకంగా 'రాకెట్ ఫోర్స్'ను ఏర్పాటు చేస్తున్నట్లు ఆ దేశ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ప్రకటించారు. ఇస్లామాబాద్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నిర్ణయం ప్రకటించారు. అయితే ఈ వ్యవస్థ ఇరు దేశాల మధ్య ఇప్పటికే ఉన్న ఉద్రిక్త వాతావరణాన్ని మరింత తీవ్రతరం చేసేలా ఉంది. అత్యాధునిక సాంకేతికతతో పనిచేసే ఈ దళానికి ప్రత్యేక కమాండ్ ఉంటుందని, యుద్ధ సమయాల్లో క్షిపణుల మోహరింపు, ప్రయోగాన్ని ఇది పర్యవేక్షిస్తుందని పాక్ సైనిక వర్గాలు వెల్లడించాయి. ముఖ్యంగా భారత్‌ను దృష్టిలో ఉంచుకొనే ఈ దళాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఓ సైనికాధికారి ఒక ఆంగ్ల వార్తా సంస్థతో చెప్పడం గమనార్హం. గతంలో జరిగిన 'ఆపరేషన్ సిందూర్' వంటి క్షిపణి దాడులను ఎదుర్కొనే వ్యూహంలో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది.

## సిఎం, డిప్యూటీపై కర్ణాటక గవర్నర్‌కు బిజెపి నేత ఫిర్యాదు!

**బెంగళూరు, ఆగస్టు 14:** కర్ణాటక సిఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సిఎం డికె శివకుమార్‌పై ఆ రాష్ట్ర గవర్నర్ థావర్‌చంద్ గెహ్లోట్‌కు బిజెపి నేత దేవరాజేగౌడ ఫిర్యాదు చేశారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు కోసం డబ్బులు పంచారన్న ఆరోపణల నేపథ్యంలో వారిపై క్రిమినల్ చర్యలు తీసుకునేందుకు అనుమతించాలని కోరారు. హాసన్‌లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం డబ్బులు పంచాలని నిర్ణయించామని మాజీ ఎమ్మెల్యే శివలింగగౌడ మాట్లాడిన ఒక ఆడియో క్లిప్‌ను ఈ సందర్భంగా గవర్నర్ దృష్టికి తీసుకొచ్చారు. హాసన్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి శ్రేయాస్ ఎం.పటేల్ విజయం కోసం ఒక్కో ఓటర్‌కు రూ.500 చొప్పున పంచాలని సిఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సిఎం శివకుమార్, రాజ్యసభ సభ్యుడు ఎన్.చంద్రశేఖర్ సమక్షంలో జరిగిన సమావేశంలో నిర్ణయం తీసుకున్నామని శివలింగగౌడ చెప్పడం ఆ వీడియో క్లిప్‌లో స్పష్టంగా ఉందని దేవరాజేగౌడ తన ఫిర్యాదులో తెలిపారు.

## ఎల్‌ఒసి వెంబడి మూడంచెల భద్రతా వ్యవస్థ



**శ్రీనగర్, ఆగస్టు 14:** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని భారత సైన్యం సరిహద్దుల్లో భద్రతను అప్రమత్తం చేసింది. జమ్మూకశ్మీర్‌లోని కుప్వారా జిల్లా తంగ్ధార్ గ్రామం వద్ద ఎల్‌ఒసి వెంబడి చొరబాట్లను పూర్తిగా అడ్డుకునేందుకు మూడంచెల పటిష్ఠ భద్రతా వ్యూహాన్ని అమలు చేస్తోంది. అత్యాధునిక సాంకేతికతతో పాటు మానవ వనరులను సమన్వయం చేస్తూ ఈ కొత్త రక్షణ వ్యవస్థను ఏర్పాటు చేసింది. ఈ భద్రతా ఏర్పాట్లపై గురువారం ఆర్మీ ఉన్నతాధికారి ఒకరు మాట్లాడుతూ నియంత్రణ రేఖ వెంబడి చొరబాట్లకు ఏమాత్రం ఆస్కారం లేకుండా చూడటమే మా ప్రధాన కర్తవ్యం. ఈ లక్ష్యాన్ని సాధించేందుకు మేము మూడంచెల వ్యవస్థను క్షేత్రస్థాయిలో అమలు చేస్తున్నామని ఆయన వివరించారు. మొదటి దశలో అత్యాధునిక నిఘా పరికరాలను వినియోగిస్తు న్నారు. రాడార్లు, థర్మల్ ఇమేజింగ్ సైట్లు, ఆయుధాలుహెల్మెట్లకు అమర్చే కెమెరాలు, మానవ రహిత వాహనాలు (యుఎవిలు లేదా డ్రోన్లు) వంటి టెక్నాలజీతో సరిహద్దును 24 గంటలూ పర్యవేక్షిస్తారు. శత్రువుల కదలికలను ముందుగానే పసిగట్టడం దీని ముఖ్య ఉద్దేశం. రెండోదశలో చొరబాటుదారులను భౌతికంగా నిలువరించేందుకు అడ్డంకుల వ్యవస్థను ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా కీలకమైన ప్రదేశాల్లో వివిధ రకాల మందుపాతరలతో పాటు ఇతర ఆప్టికల్ వ్యవస్థలను అమర్చారు.చివరిగా మూడో దశలో సైనికులు నేరుగా రంగంలోకి దిగి క్షేత్రస్థాయిలో భద్రతను పర్యవేక్షిస్తారు.

# భూముల మార్కెట్ విలువ పెంపునకు సర్కార్ కసరత్తు

## ముందుగా ఒఆర్ఆర్ లోపలి ప్రాంతంలోనే!

**హైదరాబాద్, ఆగస్టు 14, ప్రభాతవార్త:** తెలంగాణలో భూముల మార్కెట్ విలు వను పెంచేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ముఖ్యంగా హైదరాబాద్ కోర్ అర్బన్ రీజియన్ పరిధిలో భూముల విలువలను పెంచాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. ప్రభుత్వ మార్కెట్ విలువలకు, బహిరంగ మార్కెట్‌లో ఉన్న వ్యత్యాసాన్ని తగ్గించి ఆదాయం పెంచేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు. త్వరలో మంత్రివర్గ సమావేశంలో దీనిపై తుది నిర్ణయం తీసుకుంటారు. తెలంగాణలో భూముల మార్కెట్ విలువలను పెంచేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ మేరకు రెవెన్యూ, స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖలపై సమీక్ష నిర్వహించి అధికారులకు సూచనలు చేశారు. ముఖ్యంగా హైదరాబాద్ కోర్ అర్బన్ రీజియన్ (ఔటర్ రింగ్ రోడ్డు లోపల) పరిధిలో భూముల విలువలను పెంచాలని ప్రాథమికంగా నిర్ణయించారు.

ప్రభుత్వ మార్కెట్ విలువలకు, బహిరంగ మార్కెట్‌లో ఉన్న వాస్తవ విలువలకు మధ్య భారీ వ్యత్యాసం ఉండటమే పెంపుకు కారణంగా తెలుస్తోంది. కోర్ అర్బన్ పరిధిలోని వ్యవ సాయ భూముల ప్రభుత్వ విలువ ఎకరాకు రూ. 20 లక్షలు ఉండగా.. బహిరంగ మార్కెట్‌లో అదే భూమి రూ. 10 నుంచి 20 కోట్ల వరకు అమ్ముడవుతోంది. అదేవిధంగా గజం భూమి ప్రభుత్వ విలువ రూ. 2 వేల2,500 ఉండగా, బయట మార్కెట్‌లో రూ. 3050 వేల వరకు పలుకుతోంది. ఈ వ్యత్యాసాన్ని తగ్గించడం ద్వారా ప్రభుత్వానికి ఆదాయాన్ని పెంచుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది. భూముల విలువలను రెండు నుంచి మూడు రెట్లు పెంచే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

అయితే, ఈ పెంపుపై రాబోయే మంత్రివర్గ సమావేశంలో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ముందుగా కోర్ అర్బన్ రీజియన్‌లో అమలు చేసి ఆ తర్వాత రాష్ట్రవ్యాప్తంగా దీనిని విస్తరించే అవకాశం ఉంది. ఈ ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. కలెక్టర్ల నుంచి నివేదికలు వచ్చిన తర్వాతే దీనిపై ఒక స్పష్టత వస్తుంది.ఇక రాష్ట్రవ్యాప్తంగా అన్ని భూములకు ఖిభూధార్ఖి నంబర్లను కేటాయించేందుకు ప్రణాళికలు రూపొందించాలని సీఎం అధికారులను ఆదేశించారు.

వారసత్వ, ఇతర మ్యుటేషన్ల దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని సూచించారు. లైసెన్స్డ్ సర్వేయర్లు చేసే భూ సర్వేలను రెగ్యులర్ సర్వేయర్లు తప్పనిసరిగా పరిశీలించాలని ఆదేశించారు. కోర్ అర్బన్ పరిధిలో కొత్తగా నిర్మించనున్న 10 సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల నమూనాలను సీఎం పరిశీలించారు. ఈ కార్యాలయాల్లో పార్కింగ్, క్యాంటీన్ వంటి మౌలిక వసతులు ఉండేలా చూడాలని ఆదేశించారు.

## పీపుల్ ఇన్ ఎఐ జాబితాలో మంత్రి శ్రీధర్‌బాబు ఎంపిక హర్షణీయం

### పిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, ఆగస్టు 14, ప్రభాతవార్త:** పీపుల్ ఇన్ ఎఐ జాబితాలో పరిశ్రమలు, ఐ.టి శాఖ మంత్రి శ్రీధర్ బాబుకు చోటు లభించడం హర్షణీయమని టిపిసిసి చీఫ్ ఎమ్మెల్సీ మహేష్ కుమార్‌గౌడ్ అభినందనలు తెలిపారు. ఏ.ఐ విభాగం దేశంలో అత్యంత ప్రభావిత వంద మంది వ్యక్తులతో రూపొందించిన జాబితాలో మంత్రి శ్రీధర్‌బాబు పేరు కూడా ఉందని ఆయన వెల్లడించారు. తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో అన్ని రంగాలలో అత్యంత ప్రతిభ కనబరుస్తూ ప్రజాపాలన సాగిస్తుందని అన్నారు.ప్రపంచ వ్యాప్తంగా ఎఐ రంగం దూసుకుపోతున్న క్రమంలో తెలంగాణలో ఎఐ ఆధారిత కార్యక్రమాలను ప్రోత్సహిస్తూ అనేక చర్యలు చేపడుతున్న మంత్రి శ్రీధర్‌బాబుకు పీపుల్ ఇన్ ఎఐ 2025 జాబితాలో చోటు లభించిందని మహేష్‌కుమార్ భాష్యం చెప్పారు.

## బిసి రిజర్వేషన్లపై వెంటనే అఖిలపక్షం ఏర్పాటు చేయాలి

### బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల

**హైదరాబాద్, ఆగస్టు 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలో బిసి రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని బిసి సంక్షేమ సంఘం డిమాండ్ చేసింది. బిసి రిజర్వేషన్లపై బిజెపి వైఖరిని ప్రజల్లో ఎండగట్టాలి సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రాజకీయ పార్టీలు, బిసి సంఘాలు, మేధావులతో సమావేశం ఏర్పాటు చేయాలన్నారు. సమావేశం తర్వాతనే బిసి రిజర్వేషన్ల పెంపుపై ప్రభుత్వం ముందుకు వెళ్లాలని జాజుల శ్రీనివాస్ గౌడ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గురువారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. బిసిలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో చేసిన బిల్లుకు అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ప్రకటించాయని, తీరా ఢిల్లీలో పార్లమెంటులో చట్టం చేసే విషయంలో బిజెపి పార్టీ ద్వంద విధానం వ్యవహరిస్తుందని మండిపడ్డారు. ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్నారంటూ తప్పుడు ప్రచారం సృష్టించి బిసిల్లో గందరగోళం చేస్తున్న విధానాన్ని ఎండగట్టడానికి, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడానికి తక్షణం అఖిలపక్ష రాజకీయ పార్టీలు, బిసి సంఘాలు, మేధావులు, పౌర సంఘాలతో సమావేశం ఏర్పాటు చేయాలని జాజుల డిమాండ్ చేశారు. బిసిలకు రిజర్వేషన్లు పెంచే బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే అయినప్పటికీ.. ఉల్టా చోర్ కొత్వాల్ అన్న చందంగా ఉందని.. బిసి రిజర్వేషన్లను రాష్ట్ర ప్రభుత్వం పెంచిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలని బిజెపి నేతలు డిమాండ్ చేయడం దయ్యాలు వేదాలు వల్లించిన చందంగా ఉందన్నారు.



గురువారం భారతీయ జనతాపార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎంపి రఘునందన్‌రావు

## కాంగ్రెస్ నాయకులకు ప్రజాస్వామ్యంపై గౌరవం ఉందా?

### పారదర్శకత కోసం మోడీ ప్రభుత్వం పనిచేస్తోంది: ఎంపి రఘునందన్‌రావు

**హైదరాబాద్, ఆగస్టు 14, ప్రభాతవార్త:** కాంగ్రెస్ నాయకులు అంబేద్కర్ గౌరవించరు, భారత రాజ్యాంగాన్ని గౌరవించరు, న్యాయ వ్యవస్థలను గౌరవించరని మెదక్ ఎంపి రఘునందర్‌రావు అన్నారు. గురువారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ నాయకులు ఎలక్షన్ కమిషన్‌ను సైతం గౌరవించడం లేదన్నారు. మరో అగ్రనేత ప్రియాంక గాంధీ జడ్జీల గురించి, న్యాయ వ్యవస్థలపై అగౌరవపర్చేలా మాట్లాడుతున్నారని అన్నారు. రాహుల్ గాంధీకి, కాంగ్రెస్ నాయకులకు ప్రజాస్వామ్యం మీద విలువ లేదు, ప్రజాస్వామ్య వ్యవస్థలపై విలువ లేదు. అందుకే ప్రజలు వాళ్లకు విలువ నివ్వడం లేదనేది అర్థం చేసుకోవాలన్నారు. ఒక వ్యవస్థపై ఆరోపణ చేస్తున్నప్పుడు, ఒక వ్యవస్థని నిందిస్తున్నప్పుడు, లీడర్ ఆఫ్ అపోజిషన్ రాహుల్ గాంధీ శాస్త్రీయంగా ఆ వ్యవస్థపై స్టడీ చేయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓపిక ఉంటే తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థలను బ్యాలెట్ పేపర్లతోనే పెట్టాలని, లేదంటే రాయబరేలిలో రాహుల్ రాజీనామ చేసి, బ్యాలెట్ పేపర్లతోనే ఎన్నికలకు పోవాలని సూచించారు. ప్రజాస్వామ్యాన్ని అవమానించే రీతిలో, విశ్వాసం లేకుండా వ్యవహరించకూడదని అన్నారు. పారదర్శకత కోసం నరేంద్ర మోడీ ప్రభుత్వం కృషి చేస్తుందని, అందుకే గెలిస్తే ఈవిఎంలు మంచివని, ఓడితే తప్పు అనే ఆరోపణలను మానుకోవాలని కాంగ్రెస్ నేతలకు సూచించారు. దురదృష్టవశాత్తూ, ఈ దేశంలో లీడర్ ఆఫ్ అపోజిషన్‌గా ఉన్నటువంటి వ్యక్తికి, కాంగ్రెస్ పార్టీకి దేశంలోని ఏ వ్యవస్థలపై కూడా నమ్మకం లేకపోవడం బాధాకరంగా ఉందని అన్నారు. ఎందుకంటే, రాజీవ్ గాంధీ 1989లో ఓటమి తర్వాత బ్యాలెట్ పేపర్లు మంచివి కావని, బ్యాలెట్ పేపర్లతోనే కాంగ్రెస్ పార్టీ దేశంలో ఓడిపోయిందని, అందుకే, బ్యాలెట్ పేపర్లను తీసేసి, ఈవిఎంలను తీసుకురావాలని నిర్ణయించారు. మొట్టమొదటి సారిగా అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో షాద్ నగర్ అనే నియోజకవర్గంలో పైలట్ ప్రాజెక్ట్ కింద ఎంపిక చేసి, బ్యాలెట్ పేపర్లను రద్దు చేసి, ఈవిఎంల ద్వారా ఎన్నికలు నిర్వహించారు.మూడు రోజుల క్రింద ఒక మీడియా సమావేశంలో ఈ దేశంలో దురదృష్టవశాత్తూ ఎంపి అయ్యానంటూ రాహుల్ గాంధీ మాట్లాడారు. ఆయన బాధ్యత ఏంటో కూడా రాహుల్ కు తెలియకపోవడం సిగ్గుచేటు. ఓటు చోరీ అంటూ మాట్లాడుతున్న రాహుల్ గాంధీ, తను పోటీ చేసి గెలిచిన రాయ్ బరేలిలో రాజీనామా చేసి, బ్యాలెట్ పేపర్లతో ఎన్నికలకు రండి. మాకు అభ్యంతరం లేదు. కానీ, పోటీ చేయడానికి రాజీనామా చేసేందుకు మీకు ధైర్యం ఉందా..?బ్యాలెట్ పేపర్లకు, ఈవిఎంలకు మధ్య తేడా ఏంటని, రాహుల్ గాంధీ, కాంగ్రెస్ ఎప్పుడైనా శాస్త్రీయంగా ఒక స్టడీ చేశారా? అంటూ ప్రశ్నించారు.

## పోలీసులందరూ పట్టభద్రులు కావాల్సిందే



గురువారం హైదరాబాద్ డిజిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎంఒయు కార్యక్రమంలో ఒప్పందపత్రాలు మార్చుకుంటున్న డిజిపి జితేందర్, ఓపెన్ వర్సిటీ విసి ఘంటా చక్రపాణి

### బిఆర్ అంబేద్కర్ ఓపెన్ వర్సిటీ, తెలంగాణ పోలీస్ ఎంఒయు కార్యక్రమంలో డిజిపి జితేందర్

**హైదరాబాద్, ఆగస్టు 14, ప్రభాతవార్త:** తెలంగాణలో పోలీసుందరికీ కనీస విద్యా ర్హత గ్రాడ్యుయేషన్ ఉండాలని నిర్ణయించినట్లు డిజిపి జితేందర్ అన్నారు. ఈ మేరకు గురువారం హైదరాబాద్ డిజిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎంఒయు కార్యక్రమంలో తొలి సారిగా బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ, తెలంగాణ పోలీస్ ఒప్పందం చేసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పది, ఇంటర్ విద్యనభ్యసించి పోలీస్ శాఖలో ఉద్యో గులుగా చేరారని గుర్తు చేశారు. అయితే వీరం దరికీ గ్రాడ్యుయేషన్ చేయించాలనే ఉద్దేశంతో రాజీ కుదుర్చుకున్నట్లు తెలిపారు. డిపార్ట్ మెంట్ లో దాదాపు కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుళ్లసహా 30 వేల మంది గ్రాడ్యుయేషన్ పూర్తి చేయని వారు ఉన్నట్లు తాము గుర్తించామని, వచ్చే ఐదేళ్లలో పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో అందరూ గ్రాడ్యు యేషన్ చేసిన వారిగా ఉండాలని తమ సంకల్పమని జితేందర్ స్పష్టం చేశారు. ఇక అంబేద్కర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఘంటా చక్రపాణి మాట్లాడుతూ.. దేశంలోని అన్ని రాష్ట్రాల పోలీస్ శాఖలకంటే మనం ఉత్తమ స్థానంలో ఉన్నా మని చెప్పారు. పోలీస్ శాఖలో ప్రస్తుతం వివిధ విభాగాల్లో, పలు పోస్టుల్లో పనిచేస్తున్న వారిలో కొందరికి డిగ్రీ అర్హత లేదని తెలిపారు. పలు కారణాలతో డిగ్రీ చేయకపోవడం, మధ్యలోనే ఆపేసిన వాళ్లు సైతం ఉన్నారని వివరించారు. అలాంటి వారికి తమ యూనివర్సిటీ ద్వారా ఓపెన్ డిగ్రీ చేసే అవకాశం కల్పి స్తున్నామన్నారు. అంతే కాకుండా వీళ్లకు అదనంగా పోలీసింగ్‌కి కావాల్సిన శిక్షణ సైతం అందిస్తామని తెలిపారు. ఒకవైపు విధులు నిర్వహిస్తూనే.. మరోవైపు చదువుకునే వెసులుబాటు కల్పించనున్నామని తెలిపారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలోని ట్రైనింగ్ సెంటర్లను పోలీస్ అభ్యర్థుల కోసం వినియోగించుకోనున్నట్లు విసి ఘంటా చక్రపాణి పేర్కొన్నారు.

## రేడియో కాలర్స్‌పై దృష్టి సారించని అటవీ శాఖ

### పులుల గుర్తింపులో కీలకపాత్ర పోషిస్తున్న రేడియో కాలర్స్

### ఖరీదు అధికం కావడంతో దాతల కోసం ఎదురుచూపులు

**హైదరాబాద్, ఆగస్టు 14, ప్రభాతవార్త:** పెద్ద పులులు సంరక్షణలో కీలకపాత్ర పోషించే రేడియోకాలర్స్ వినియోగంలో రాష్ట్ర అటవీశాఖ అంతకగా దృష్టి సారించడం లేదనే విమర్శలు వస్తున్నాయి. పులులు, చిరుతలు ఎక్కడైనా చిక్కినా లేదా ఏదైనా ఘటనలో దొరికినా వెంటనే వాటికి రేడియో కాలర్స్ అమర్చి వాటిని కదలికలను గమనిస్తూ వాటి రక్షణ నిమిత్తం తగు చర్యలు తీసుకుంటారు. మహారాష్ట్రతోపాటు పలు ఇతర రాష్ట్రాల్లో వీటిని వినియోగం సమర్ధవంతంగా ఉండగా రాష్ట్ర అటవీశాఖ మాత్రం వీటి వినియోగంపై అంతగా దృష్టి పెట్టడం లేదనే విమర్శలు వస్తున్నాయి.ఇప్పటి వరకు ఈ రేడియో కాలర్స్ ను పులులకు అమర్చిన దాఖలాలు లేవని సమాచారం.

ఇటీవల కాలంలో రెండు చిరుతలను పట్టుకోగా వాటికి ఈ రేడియో కాలర్స్ ను అమర్చలేదని తెలిసింది రేడియో కాలర్ ఖరీదు రూ.1 లక్షల నుంచి 1.50 వరకు ఉండగా ఆ మొత్తాన్ని వెచ్చించలేకనో ఇతర కారణాలతో వీటిని కొనుగోలు చేసేందుకు అధికారులు ఆసక్తి చూపలేదని తెలుస్తోంది. వీటి కొనుగోళ్లకు ఏవరైనా దాతలు ముందుకు వచ్చే అవకాశం కోసం అధికారులు ఎదురు చూస్తున్నట్లు సమాచారం. అమ్రాబాద్‌లో టైగర్ సంఖ్య 38కి చేరుకోగా, అక్కడ పులుల వృద్ధికి అనుకూల వాతావరణ పరిస్థితులు ఉన్నట్లు స్పష్టంగా తెలుస్తోంది. అదే కవ్వాల్ టైగర్ రిజర్వు రిజర్వులో ఒక్క రెసిడెంట్ (టైగర్ స్థిర నివాసం ఏర్పరుచుకున్న పులి) కూడా లేక పోవడం గత పదేళ్ళలో ఈ ప్రాంతంల మూడు నాలుగు, పులులు వేటగాళ్ళ ఉచ్చులకు బలికావడం వంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. ఈ అంశంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించడం ద్వారా గతంలో పట్టుపడిన పులులు రక్షణ చర్యలతో పాటు వాటి కదలికలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ తదనుగుణంగా చర్యలు తీసుకోవచ్చనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.

## స్వాతంత్ర్యయోధుల త్యాగాలు నేటి తరానికి స్ఫూర్తి కావాలి

### సినీ రచయిత, ఎంపి విజయేంద్రప్రసాద్

### సాలార్‌జంగ్ మ్యూజియంలో ఫొటో ప్రదర్శన ఆరంభం



సాలార్‌జంగ్ మ్యూజియంలో ఫొటో ప్రదర్శనను తిలకిస్తున్న సినీ రచయిత, రాజ్యసభసభ్యుడు వి.విజయేంద్రప్రసాద్, హైదరాబాద్ కేంద్ర విశ్వ విద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ జగదీశ్వరరావు తదితరులు

**హైదరాబాద్, ఆగస్టు 14, ప్రభాతవార్త:** కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సిబిఐ) ఆధ్వర్యంలో తెలుగు స్వాతంత్ర్య సమర యోధులపై సాలార్ జంగ్ మ్యూజియం సెంట్రల్ హాల్‌లో ఏర్పాటుచేసిన 5 రోజుల ఛాయాచిత్ర ప్రదర్శనను గురువారం ప్రముఖ సినీ రచయిత, రాజ్యసభ సభ్యుడు వి.విజయేంద్ర ప్రసాద్, హైదరాబాద్ కేంద్ర విశ్వవిద్యాలయం (యుఒహెచ్) ఉపకులపతి ప్రొఫెసర్ బి.జగదీశ్వర్‌రావు పత్రికా సమాచార కార్యాలయం, సిబిసి అదనపు డైరెక్టర్ జనరల్ శృతిపాటిల్‌తో కలిసి ప్రారంభించారు. ఈ ప్రదర్శనలో 1857 సిపాయిల తిరుగుబాటు కాలం నాటి సమర యోధులతోపాటు కొమరం భీం, కాళోజీ నారాయణరావు, సంగం లక్ష్మీ బాయమ్మ, ముఖ్దుం మొహినుద్దీన్, దాశరథి తదితర 40 మంది స్వాతంత్ర్య సమరయోధుల వివరాలతో పాటు జాతీయ పతాకం రూపొందిన తీరుపై వివరాలతో కూడిన చిత్రాలు ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు వి.విజయేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ నాటితరం చేసిన అమూల్యమైన త్యాగాలు నేటి తరానికి స్ఫూర్తినిస్తాయని పేర్కొన్నారు. జాతీయపతాకం అంటే దేశ ప్రజలందరి భావోద్వేగం అన్నారు. ఇలాంటి ప్రదర్శనలు యువతకు మరింత చేరువ చేయాలని ఉపకులపతి ప్రొఫెసర్ జగదీశ్వర్‌రావు కోరారు. ఐదురోజుల ఛాయాచిత్ర ప్రదర్శనను యువత సందర్శించాలని కోరారు. ఛాయాచిత్ర ప్రదర్శన ఆరంభం అనంతరం పత్రికా సమాచార కార్యాలయం, సబిసి అదనపు సం చాలకులు శృతి పాటిల్ అధ్యక్షతన జరిగిన సద స్సులో ఉపకులపతి ప్రొఫెసర్ జగదీశ్వర్‌రావు మాట్లా డుతూ నూతన తరం దేశ ఆర్థిక వ్యవస్థ, ఆవిష్కర ణలలో క్రియాశీల భాగస్వా మ్యంతోనే నిజ మైన వికసిత్ భారత్ సాధ్యం అవుతుందని హైదరాబాద్ కేంద్ర విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ బి.జగదీశ్వర్‌రావు పేర్కొ న్నారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో అగ్రభాగాన నిలవాలంటే నూతన ఆవిష్కరణలు మరింత అవసరమని, నేటి యువత ఆ వైపుగా దృష్టి పెట్టాలని కోరారు. ఈ సంద ర్భంగా సిబిసి హైదరాబాద్‌లోని వివిధ డిగ్రీ, పిజి కళాశాలల విద్యార్థులకు ఆపరేషన్ సిందూర్ ఆత్మనిర్భర్ భారత్ అనే అంశం మీద వ్యాసరచన, కవిత్వం పోటీలు నిర్వహించింది. ఈ పోటీలలో విజేతలకు ఉపకులపతి ప్రొఫెసర్ జగదీశ్వర్‌రావు, రాజ్యసభ సభ్యుడు వి.విజయేంద్‌ప్రసాద్ బహుమతులు, సర్టిఫికెట్‌లు అందజేశారు. ఈ సందర్భంగా కళాకారులు ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

సదస్సులో ప్రభుత్వ సిటీ డిగ్రీ కళాశాల, వివేక వర్ధిని డిగ్రీ కళాశాల విద్యార్థులు స్వాతంత్ర్య పోరాట యోధులపై కవితలు విని పించగా వారిని వి.విజయేంద్ర ప్రసాద్ ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో సాలార్‌జంగ్ మ్యూజియం క్యూరేటర్ ఘన్‌శ్యామ్ కుసుమ్, సిబ్బంది రమణి, పిఐబి ఉపసంచాలకులు డాక్టర్ మానస్ కృష్ణకాంత్, సిబి ఉపసంచాలకులు కరీనా బి.తెంగమామ్, సహాయ సంచాలకులు జి. కోటేశ్వర్ రావు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఆధార్‌కార్డు అప్‌డేట్‌తో

## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఖాతాలో డబ్బు జమ

**హైదరాబాద్, ఆగస్టు 14 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా.. ఆర్థిక సాయం పొందుతున్న లబ్ధిదారులకు ప్రభుత్వం కీలకమైన అలర్ట్ జారీ చేసింది. ఆధార్ వివరాలు సరిగా లేని కారణంగా సుమారు 30 శాతం మందికి చెల్లింపులు ఆగిపోయాయి. దీంతో వారికి ప్రభుత్వం ఒక అవకాశం ఇచ్చింది. వారు రెండు రోజుల్లో ఆధార్, బ్యాంక్ ఖాతా వివరాలను సరిచేసుకోవాలని తెలిపింది. ఈ ప్రక్రియ పూర్తయితే లబ్ధిదారుల ఖాతాల్లోకి డబ్బులు జమ చేయడం సులభమవుతుందని చెప్పుకొచ్చింది. ఆ వివరాలు.. రాష్ట్రంలో సొంతిల్లు లేని పేదవారి కోసం రేవంత్ సర్కార్ ఇందిరమ్మ ఇళ్లు పథకాన్ని అమలు చేస్తోంది. అర్హులైన వారిని ఎంపిక చేసి వారికి ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందిస్తోంది. ఇల్లు కట్టుకోవడానికి జాగా లేని వారికి ప్రభుత్వమే స్థలం కేటాయిస్తుంది. ఇప్పటికే తొలివిడత ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశారు. ఇప్పుడు రెండో విడత లబ్ధిదారులను ఎంపిక చేసే పనిలో ఉన్నారు. ఇంటి నిర్మాణం వివిధ దశలకు అనుకూలంగా ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం అందుతుంది. అయితే తొలి విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల్లో కొందరికి చెల్లింపులు ఆగిపోయాయి. వారికి ప్రభుత్వం కీలక అలర్ట్ జారీ చేసింది. రెండు రోజులు అవకాశం ఇచ్చింది. ఆ వివరాలు.. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల్లో కొందరికి చెల్లింపులు నిలిచిపోయాయి. లబ్ధిదారులు బ్యాంక్ ఖాతా నంబర్లకు ఆధార్ లింక్ లేకపోవడం, రెండు కార్డుల్లో వివరాలు సరిపోలకపోవడం వంటి సమస్యల కారణంగా తొలి విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల్లో సుమారు 30 శాతం మందికి చెల్లింపులు ఆగిపోయాయి. వీరికోసం ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. ఈ లబ్ధిదారులు వారి ఆధార్ కార్డుల్లో తప్పులు ఉంటే సరి దిద్దుకు నేందుకు చివరి అవకాశం ఇచ్చింది. ఈమేరకు హౌసింగ్ సెక్రటరీ వీపీ గౌతమ్ తాజాగా దీని గురించి కలెక్టర్లకు సర్క్యులర్ జారీ చేశారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇకపై డీబీటీ (డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ ఫర్) ద్వారా చెల్లింపులు జరుగుతా యని అధికారులు తెలిపారు. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ), ఏపీబీఎస్ (ఆధార్ పేమెంట్ బ్రిడ్జి సిస్టం) ద్వారా డబ్బులు చెల్లిస్తారు. దీంతో లబ్ధిదారుల జాబితాలో.. ఆధార్‌కార్డుల్లో తప్పులున్న వారి వివరాలను సేకరించి సరిచేయాలని కలెక్టర్లకు వీపీ గౌతమ్ ఆదేశాలు జారీ చేశారు. పేర్లు, ఆధార్ నంబర్లను అప్డేట్ చేయాలని చెప్పారు. దీని కోసం ఆధార్ హెల్ప్ లైన్ నంబర్లు, సిబ్బంది సహాయం తీసు కోవాలని తెలిపారు. పేర్ల మార్పు కోసం ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లకు రెండు రోజుల సమయం ఇచ్చారు. 'ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లలో పేర్లు మార్చుకునేందుకు రెండు రోజులపాటు అవకాశం ఇచ్చామని' వీపీ గౌతమ్ తెలిపారు. ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాత పంచాయతీ సెక్రటరీ, వార్డ్ ఆఫీసర్ లాగిన్లో కొత్త వివరాలు కనిపి స్తాయని, ఆ తర్వాత లబ్ధిదారులు ఖాతాల్లో డబ్బు లు జమ చేయడం సులభమవుతుందని తెలి పారు. ఈక్రమంలో లబ్ధిదా రులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని తమ వివరాలను సరి చేసుకోవాలని సూచించారు.

## రాష్ట్ర ప్రజలకు 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు: మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, ఆగస్టు 14, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రజలకు 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్. స్వాతంత్ర్య సమరయోధుల పోరాట బలం.. అమర వీరుల త్యాగఫలమే స్వా తంత్ర్య దినోత్సవమన్నారు. బ్రిటీష్ పాలకులపై తిరుగులేని విజయం సాధించి.. సామ్రాజ్యవాదుల సంకెళ్ల తెంచుకుని.. భరతజాతి విముక్తి పొందిన చరిత్రాత్మకమైన రోజు ఆగస్టు 15 అన్నారు. ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాస్వామ్యం విరాజిల్లుతూ.. రాజ్యాంగాన్ని రక్షి ంచుకుంటూ ప్రజల గొంతుకు న్యాయం చేస్తూ భవిష్యత్తులో ప్రజల ఆకాంక్షల కొరకు ప్రభుత్వాలు పనిచేస్తూ .. సాధించుకున్న స్వాతంత్ర్యంలో అందరం కలిసి ప్రజాస్వామికంగా రక్షి ం చుకుందామని, అందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

## బిజెపి రాక్షసానందంతో రైతులకు ఇబ్బందులు

### ప్రజలకు అన్యాయం చేస్తున్న పార్టీ రాష్ట్ర శాఖ

### చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**హైదరాబాద్, ఆగస్టు 14, ప్రభాతవార్త:** యూరియా సరఫరా విషయంలో కేంద్ర ప్రభుత్వం తెలంగాణపైన వివక్ష చూపిస్తోంది, రైతులను ఇబ్బంది పెట్టి బిజెపి కేంద్ర పాలకులు శాడిస్టులా రాక్షసానందం పొందుతున్నారని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం విమర్శించారు. గురువారం సిఎల్‌పిలో మీడియాతో మాట్లాడుతూ డిమాండ్‌కు తగ్గట్లు కేంద్ర ప్రభుత్వం సరఫరా చేయడం లేదని ఆగస్టులో 35 శాతం లోటు సరఫరా ఉందని ఆవేదన చెందారు. పది లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయించాలని ఇప్పటికే ముఖ్యమంత్రి, వ్యవ సాయ శాఖ మంత్రి స్వయంగా కేంద్ర మంత్రులను కలిసి కోరారు. వ్యవసాయ శాఖ మంత్రి వారానికో లేఖ రాస్తున్నా స్పందన లేదని ఆయన అన్నారు. తెలంగాణ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్రమంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డి, ఎంపీలు రైతుల కోసం ఎందుకు స్పందించలేదని ఆయన నిలదీశారు. బిజెపి నాయకులను తెలంగాణ ప్రజలు ద్రోహులుగా పరిగణిస్తారని హెచ్చరించారు. బిజెపి, బిఆర్ఎస్‌లు లాలూచీపడి చీకటి ఒప్పందాలు చేసుకు న్నాయని ఆయన ఆరోపించారు. బిఆర్ఎస్ చెప్పుచేతల్లో ఉంటూ బిజెపి రాష్ట్ర శాఖ ప్రజలకు అన్యాయం చేస్తోందని ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు సెమీకండక్టర్ ప్రాజెక్ట్ ఇచ్చి తెలంగాణకు మాత్రం మొండిచేయి చూపించారని ఆవేదన చెందారు. సెమీకండక్టర్ ప్రాజెక్టుల విషయంలో కూడా కేంద్రం తెలంగాణకు అన్యాయం చేసింది. తెలంగాణకు కేంద్రంలోని బిజెపి సర్కార్ తీరని అన్యాయం చేస్తోందని, సవతితల్లి ప్రేమ చూపిస్తోందని అన్నారు.

## రూ.122 కోట్లతో మత్స్య సంపదకు ప్రోత్సాహం

### సెప్టెంబరు 15 నాటి టెండర్లు ఖరారు

**హైదరాబాద్, ఆగస్టు 14, ప్రభాతవార్త:** తెలంగాణ వ్యాప్తంగా నీటి వనరుల్లో మత్స్య సంపద ప్రోత్సహించడానికి రూ.122 కోట్లతో చేప విత్తనం పంపిణీకి అనుమతి లభించిందని ఫిషరీస్ చైర్మన్ మెట్టుసాయికుమార్ తెలిపారు. గాంధీభవన్‌లో విలేఖరులో మాట్లాడుతూ రాష్ట్రంలో గత కొన్నేళ్లుగా కొనసాగు తున్న ఉచిత చేప పిల్లల పంపిణీ పథకాన్ని ఈ ఏడాది అమలు చేసేందుకు అనుమతిస్తూ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీచేసిందని తెలిపారు. 2025-26 సంవత్సరానికి 90 కోట్ల చేప పిల్లలను కొనుగోలు చేసి పంపిణీ చేయాలని కార్యాచరణ పెట్టుకొన్నామని తెలిపారు. ఆగస్టు చివరి వారం వరకు టెండర్లు పిలిచి వచ్చే నెల 15 నాటికి వాటిని ఖరారు చేయాలని మత్స్య శాఖ భావిస్తున్నాదనిమెట్టు సాయికుమార్ వివరించారు. తెలంగాణలో సుస్థిరమైన మత్స్య అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని మత్స్య కార్మికుల ఆదాయం రెట్టింపు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఆయన తెలిపారు.

## రాజీవ్‌జ్యోతికి గాంధీభవన్‌లో ఘనస్వాగతం

**హైదరాబాద్, ఆగస్టు 14, ప్రభాతవార్త:** రాజీవ్‌గాంధీ దేశసమగ్రతను కాపాడేందుకు తన ప్రాణాలను పణంగా పెట్టారని డిసిసిసి రోహన్‌రెడ్డి అన్నారు. గురువారం రాజీవ్‌జ్యోతికి గాంధీభవన్‌లో కాంగ్రెస్ నాయకులు ఘనస్వాగతం పలికారు. ప్రతియేటా శ్రీ పెరంబదూర్ నుంచి ఆగస్టు 20 రాజీవ్ గాంధీ జయంతి నాటికి ఢిల్లీకి చేరుకునేలా చేపట్టే యాత్ర యథావిధిగా హైదరాబాద్‌కు చేరుకుంది. పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారి సూచన మేరకు యాత్రకు గాంధీభవన్‌లో ఘన స్వాగతం పలికారు. డిసిసి అధ్యక్షులు రోహిన్ రెడ్డి, ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయికుమార్, ఉపా ధ్యక్షులు కుమార్ రావ్, నాంపల్లి ఇంచార్జ్ ఫిరోజ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి అల్లం భాస్కర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోహన్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలో ప్రజల హక్కులు ప్రమాదంలో పడ్డాయని రాజ్యాంగ పరిరక్షణ చేయడానికి రాహుల్‌గాంధీ ప్రధానమంత్రిగా ఎన్నుకోవడానికి ప్రజలు సమాయత్తమైనారని చెప్పారు. ఎన్నికల ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు ప్రజలు చైతన్యంతో ఉద్యమిస్తే ప్రజాస్వామిక శక్తులు అధికారంలోకి వస్తాయని ఆయన తెలిపారు.

## ఎన్ఎంసి అప్పీల్ కమిటీ సభ్యుడుగా నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ గంగాధర్

**హైదరాబాద్, ఆగస్టు 14, ప్రభాతవార్త:** నేషనల్ మెడికల్ కౌన్సిల్(ఎన్ఎంసి)లో అప్పిల్ కమిటీని తిరిగి నియమిస్తూ ఎన్ఎంసి ఉత్తర్వులు జారీ చేసింది. చైర్మన్‌తోపాటు ఇద్దరు సభ్యులను నియమిస్తూ ఎన్ఎంసి ఉత్తర్వులు జారీ చేసింది. కమిటీ చైర్మన్‌గా డాక్టర్ అభిజతనచంద్రకాంత్ సేత్‌ను నియ మించగా.. సభ్యులుగా ఢిల్లీలోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(ఎయిమ్స్) డాక్టర్ డికె శర్మను, తెలంగాణ రాష్ట్రం నుంచి నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(నిమ్స్) డైరక్టర్‌గా పనిచేస్తున్న డాక్టర్ గంగాధార్ తాడూరిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఎన్ఎంసి అప్పీల్ కమిటీ కన్వీనర్‌గా ఎన్ఎంసి సెక్రటరీ వ్యవహరిస్తారు.

## దేశసమైక్యత, అఖండతా రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

### ఎమ్మెల్సీ ఎవిఎన్ రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 14, ప్రభాతవార్త:** దేశ సమైక్యత, అఖండతను కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎమ్మెల్సీ ఏవిఎన్ రెడ్డి గురువారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. 800 పైగా సంవత్సరాల పాటు బ్రిటీషర్లు మన భారతదేశాన్ని పాలించారని, లక్షలాది స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాల కారణంగా భారతదేశానికి స్వాతంత్రం లభించిందన్నారు. దీన్ని మనం కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అఖండ భారత్ ముక్కలవడానికి కారణం, గత పాలకుల, గత ప్రభుత్వ నాయకుల స్వార్థ ప్రయోజనాల పాలన కారణం అన్నారు. భారత ప్రజలు ఈ పరిస్థితిని మార్చి మోడీ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకొచ్చారు.ప్రధానమంత్రి మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత దేశ రక్షణకు ప్రాధాన్యత ఇచ్చారని అన్నారు. యువతకు గత చరిత్ర తెలుసుకోవడం ముఖ్యమని, .అందుకే జాతీయ భావాన్ని, దేశభక్తి స్ఫూర్తిగా తిరంగా ర్యాలీలు నిర్వహించ బడుతున్నాయన్నారు. అఖండ భారతదేశంలో, ప్రాంతాలు, కులాలు, మతాలను దాటి, మనందరం కలిసి దేశ ఐక్యతను కాపాడాలి. ఇందులో యువత భాగస్వామ్యం కావాలన్నారు.



హైదరాబాద్‌లో గురువారం హార్ ఘర్ తిరంగా యాత్రను జెండా ఊపి ప్రారంభించి ర్యాలీలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు

## దేశభక్తిని పెంచే తిరంగా యాత్ర

### హర్‌ఘర్ తిరంగా యాత్రను జెండా ఊపి ప్రారంభించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు

**హైదరాబాద్, ఆగస్టు 14, ప్రభాతవార్త:** తిరంగా యాత్ర భారతదేశంలో ప్రతి పౌరుడి గుండెలో దేశభక్తిని నింపుతుందని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్‌రావు అన్నారు. గురువారం 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా ఘనంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు దేశ వ్యాప్తం గా నిర్వహిస్తున్న హర్ ఘర్ తిరంగా హైదరాబాద్ నెక్లెస్ రోడ్‌పై తిరంగా యాత్రను జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీలో జంట నగరాలకు చెందిన బిజెపి నాయకులు, కార్యకర్తలు, వివిధ కళాశాలల విద్యార్థులు, యువకులు, పౌరులు జాతీయ జెండాలను చేతబూని పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రాంచందర్‌రావు మాట్లాడుతూ ప్రతి ఇంటి మీద జాతీయ పతాకం ఎగరేయడం ద్వారా దేశ ఐక్యత, గౌరవం, సమగ్రత, దేశభక్తిని నింపేలా గొప్ప కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. ఇదే నేపథ్యంలో హైదరాబాద్ నెక్లెస్ రోడ్డులో చేపట్టిన తిరంగా ర్యాలీలో యువత, విద్యా ర్థులు, మహిళలు అందరూ పెద్ద ఎత్తున భాగస్వామ్యమయ్యారని అన్నారు.

### రాష్ట్ర ప్రజలకు కెసిఆర్ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 14:** దేశ స్వాతంత్ర్య దినోత్సవం, 15 ఆగస్ట్, పురస్కరించుకుని, రాష్ట్ర ప్రజలకు తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత, కె, చంద్రశేఖర్ రావు శుభాకాంక్షలు తెలిపారు. పరాయి పాలన నుండి దాస్య శృంఖలాలను తెంచుకుని, స్వేచ్ఛా వాయువులతో భరతమాత స్వయంపాలన దిశగా అడుగులేసి,నేటికి 79 ఏండ్లు గడిచినాయని పేర్కొన్నారు. త్యాగనిరతితో ఎందరో అమర వీరులు, దేశ భక్తులు చేసిన ఆత్మార్పణలు మహోన్నతమైనవని కేసీఆర్ తెలిపారు. ఈ సందర్భంగా దేశ స్వాతంత్రం కోసం సాగిన బలిదానాలు, త్యాగాల చరిత్రను కేసీఆర్ స్మరించుకున్నారు. స్వాతంత్య సమరాన్ని నిరాయుధ శాంతియుత పద్ధతిలో నడిపించిన మహాత్మాగాంధీ అహింసా పద్ధతిలో నడిచిన దేశ స్వాతంత్ర్య పోరాట కార్యాచరణ స్ఫూర్తి, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన ఉద్యమం ఇమిడివున్నదని తెలిపారు.

## మన ఊరు-మన బడి పెండింగ్ బిల్లులు రూ.361 కోట్లు విడుదల చేయండి

### సిఎం రేవంత్‌రెడ్డికి మండలి చైర్మన్ గుత్తా లేఖ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 14:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి లేఖ రాశారు. మన ఊరు మన బడి కార్యక్రమంలో పనులు చేసిన కాంట్రాక్టర్లకు నిధులు విడుదల చేయాలని లేఖ ద్వారా తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి కోరారు. బిల్లులు రాక పోవడంతో పనులు చేసిన చిన్న, కాంట్రాక్టర్లు చాలా ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని, తనని కలిసి వారి పరిస్థితిని వివరించుకున్నారని ఆయన చెప్పారు. రాష్ట్రంలో మన ఊరు మన బడి కార్యక్రమం కింద సివిల్ పనులు పూర్తయ్యాయని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు దీనిని ధృవీకరించారని, రాష్ట్రం అంతటా మన ఊరు-మన బడి కార్యక్రమం కింద పూర్తయిన సివిల్ పనులకు పెండింగ్ బిల్లులు రూ.361 కోట్లు ఉన్నాయని వాటిని వెంటనే విడుదల చేసి వారిని ఆదుకోవాలని ఆయన లేఖాలో పేర్కొన్నారు. రాష్ట్రంలోని చిన్న కాంట్రాక్టర్లు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల (స్కూల్ పేరెంట్స్ కమిటీ) అవసరాలను తీర్చడం చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్య కాబట్టి, పెండింగ్‌లో ఉన్న రూ.361.350కోట్ల బిల్లులను విడుదల చేయాలని కోరారు.

## వచ్చే 24 గంటలు మరింత అప్రమత్తంగా ఉండాలి

### వరద సహాయక చర్యలకు జిల్లాకు రూ. కోటి మంజూరు

### కలెక్టర్లు, ఎస్పీలతో మంత్రి పొంగులేటి విడియో కాన్ఫరెన్స్

**హైదరాబాద్, ఆగస్టు 14, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా మరో రెండు మూడు రోజుల పాటు భారీ వర్షాలు ఉంటాయని భారత వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎస్పీలు, పోలీస్ కమీషనర్లు మరింత అప్రమత్తంగా ఉండి ఏవిధమైన ప్రాణ నష్టం, ఆస్థి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, విపత్తుల నిర్వహణ. గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. గత మూడు రోజుల్లో కొన్ని ప్రాంతాల్లో ఊహించిన దానికంటే ఎక్కువ మరికొన్ని ప్రాంతాల్లో తక్కువ వర్షపాతం నమోదైందని, వీటిని దృష్టిలో పెట్టుకొని వచ్చే రోజుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. భారీ వర్షాలపై చీఫ్ సెక్రెటరీ రామకృష్ణ రావుతో కలసి గురువారం సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. గడచిన 24 గంటల్లో 10 సెంటీమీటర్ల కంటే ఎక్కువ వర్షపాతం నమోదైన భద్రాద్రి కొత్తగూడెం, మంచిర్యాల, భూపాలపల్లి,ములుగు, ఆసిఫాబాద్, పెద్దపల్లి, కరీంనగర్ తదితర జిల్లాల్లో నెలకొన్న పరిస్థితులపై కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. రాబోయే 24 గంటల్లో రెడ్ అలెర్ట్‌గా ఉన్నమెదక్, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలలో తీసుకోవలసిన చర్యలపై కలెక్టర్లను అప్రమత్తం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవలసిన సహాయక చర్యల కోసం ప్రతి జిల్లాకు కోటి రూపాయిలు విడుదల చేశామని అవసరమైతే మరిన్ని నిధులు విడుదల చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. సహాయక చర్యలు పర్యవేక్షించేందుకు ఉమ్మడి పది జిల్లాలకు సీనియర్ అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించామన్నారు. సెలవులో ఉన్న అధికారులు, సిబ్బంది సెలవులను రద్దుచేసి వెనక్కు పిలిపించాలని కలెక్టర్లను ఆదేశించారు.

# 'ఆపరేషన్ సిందూర్' ఆఫీసర్లకు గ్యాలంట్రీ అవార్డులు

## మొత్తం 1,090 మంది అత్యున్నత పురస్కారాలకు ఎంపిక




**న్యూఢిల్లీ, ఆగస్టు 14:** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేశ భద్రత కోసం ప్రాణాలను పణంగా పెట్టిన సైనికులకు కేంద్రం అవార్డులను ప్రకటించింది. 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా 16 మంది సరిహద్దు భద్రతా దళ సిబ్బందికి వారి ధైర్యసాహసాలు, అజేయమైన ధైర్యం, విధి పట్ల అంకితభావానికి కేంద్ర ప్రభుత్వం శౌర్య పతకాలను ప్రకటించింది. ఈ సైనికులందరూ పాకిస్థాన్‌పై భారత్ నిర్వహించిన 'ఆపరేషన్ సిందూర్'లో పాల్గొన్నారు. కొంతమంది సైనికులు శత్రువుల డ్రోన్లపై దాడి చేసి నేలమట్టం చేశారు. బీఎస్ఎఫ్ 2,290 కిలోమీటర్ల పొడవైన ఇండోపాక్ అంతర్జాతీయ సరిహద్దులో గస్తీ నిర్వహిస్తుంది. పశ్చిమ భాగంలో నియంత్రణ రేఖ వద్ద సైన్యంతో పాటు బీఎస్ఎఫ్‌ను మోహరించింది. ఆపరేషన్ సిందూర్ సమయంలో సిబ్బంది దృఢ సంకల్పం, అచంచల ధైర్యాన్ని ప్రదర్శించారని బీఎస్ఎఫ్ పేర్కొంది. వైస్ చీఫ్ ఆఫ్ ఎయిర్ స్టాఫ్ ఎయిర్ మార్షల్ నరనందేశ్వర్ తివారీ, వెస్టన్ ఎయిర్ కమాండర్ ఎయిర్ మార్షల్ జితేంద్ర మిశ్రా, డీజీ ఎయిర్ ఆపరేషన్స్ ఎయిర్ మార్షల్ అవధేష్ భారతితో సహ నలుగురు భారత వైమానిక దళ అధికారులకు 'ఉత్తమ యుద్ధ సేవా' పతకాన్ని ప్రదానం చేయనున్నారు. భారత సైన్యంలోని నలుగురు అధికారులకు కీర్తి చక్ర, ఎనిమిది మంది అధికారులకు శౌర్య చక్రను ప్రదానం చేయనున్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో ఖచ్చితమైన దాడులు చేయడం, మన గగనతలాన్ని రక్షించడంలో కీలక పాత్ర పోషించినందుకు భారత వైమానిక దళానికి చెందిన 13 మంది అధికారులకు ప్రతిష్టాత్మక 'యుద్ధ సేవా' పతకాలను ప్రకటించారు. ఎయిర్ వైస్ మార్షల్ జోసెఫ్ సువారెస్, ఏవీఎం ప్రజువల్ సింగ్, ఎయిర్ కమాండర్ అశోక్ రాజ్ ఠాకూర్ ఉన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో ఉగ్రవాద సంస్థ ప్రధాన కార్యాలయాలు, సైనిక స్థావరాలను ధ్వంసం చేసిన తొమ్మిది మంది భారత వైమానిక దళ అధికారులకు 'వీర్ చక్ర' అవార్డులను ప్రకటించారు.

ఇది మూడవ అత్యున్నత శౌర్య పతకం. ఈ ఆపరేషన్‌లో భారత వైమానిక దళం కనీసం ఆరు పాకిస్తానీ విమానాలను కూల్చివేసింది. పాకిస్తాన్‌లోని లక్ష్యాలను ఛేధించే మిషన్లలో పాల్గొన్న ఫైటర్ పైలట్లు పాకిస్తాన్ దాడులను తిప్పికొట్టిన ఎస్-400, ఇతర వైమానిక రక్షణ వ్యవస్థలను అద్భుతంగా నిర్వహించిన అధికారులు, సైనికులు సహా భారత వైమానిక దళానికి చెందిన 26 మంది అధికారులకు, వైమానిక దళ సభ్యులకు 'వైమానిక దళ పతకం' (శౌర్యం) ఎంపిక చేశారు. అలాగే, 21 మంది సిబిఐ అధికారులకు విశిష్ట సేవల కింద రాష్ట్రపతి పోలీస్ పతకం, మెరిటోరియస్ సర్వీస్ కోసం పోలీస్ పతకం ప్రదానం చేయనున్నారు. కేంద్ర హోంమంత్రిత్వశాఖ ఈ సారి 1,090 మంది పోలీస్ సిబ్బందితోపాటు వివిధ విభాగాల్లో పతకాలను ప్రకటించింది. మొత్తం సేవా పతకాల్లో 233 శౌర్య పతకాలు, 99 రాష్ట్రపతి విశిష్ట సేవా పతకాలు, 758 ప్రశంసనీయ సేవా పతకాలు ఉన్నాయి. విధి నిర్వహణలో అసమాన ధైర్యసాహసాలు ప్రదర్శించిన వారికి అందించే శౌర్య పతకాల్లో అత్యధికం జమ్ముకశ్మీర్ సిబ్బందికే దక్కడం విశేషం. ఆ తర్వాతి స్థానాల్లో సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్‌పీఎఫ్), సరిహద్దు భద్రతా దళం (బీఎస్ఎఫ్) సిబ్బంది ఉన్నారు. పోలీసు విభాగంలో 226 మంది అధికారులు, సిబ్బంది శౌర్య పతకాలకు ఎంపికయ్యారు. 89 మందికి రాష్ట్రపతి విశిష్ట సేవ పతకాన్ని అందించనున్నారు. ఇక 635 మంది ప్రతిభ చూపిన సేవ పతకాన్ని అందుకోనున్నారు. ఇక ఫైర్ సర్వీసెస్‌కు 62 అవార్డులు ప్రకటించారు. అందులో ఆరు శౌర్య పతకాలు, ఐదు రాష్ట్రపతి విశిష్ట సేవ పతకాలు, 51 ప్రశంసనీయ సేవా పతకాలు ఉన్నాయి. హోంగార్డు, సివిల్ డిఫెన్స్ విభాగంలో ఒక శౌర్య పతకం, 3 రాష్ట్రపతి విశిష్ట సేవా పతకాలు, 41 ప్రశంసనీయ సేవా పతకాలు ఉన్నాయి. జైళ్ల శాఖలో ఇద్దరు అధికారులకు రాష్ట్రపతి విశిష్ట సేవ పతకం, 31 మందికి ప్రశంసనీయ సేవా పతకాలు అందించనున్నారు. తెలంగాణకు ఒక గ్యాలంటరీ మెడల్, రెండు ప్రెసిడెంట్ మెడల్స్, 11 మెరిటోరియస్ సర్వీస్ మెడల్స్ ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్‌కు రెండు ప్రెసిడెంట్ మెడల్స్, 20 మెరిటో రియస్ సర్వీస్ మెడల్స్ ప్రకటించారు. స్వాతంత్ర్య, గణతంత్ర దినోత్సవాలను పురస్కరించుకొని కేంద్ర హోం శాఖ ఏటా రెండుసార్లు ఈ పోలీసు పతకాలను ప్రకటిస్తుంటుందన్న విషయం తెలిసిందే.

## ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లోనూ స్పాట్ అడ్మిషన్లు

### స్కాలర్‌షిప్, రీయింబర్స్‌మెంట్ ఉండదు!

### త్వరలో స్పాట్ అడ్మిషన్ల షెడ్యూల్

### దోస్త్ కన్వీనర్ బాలకిష్టారెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీలతోపాటు ఎయిడెడ్, యూని వర్సిటీ కాలేజీల్లోనూ స్పాట్ అడ్మిషన్లకు అవకాశం కల్పించను న్నారు. విద్యార్థులకు ప్రయోజనం చేకూర్చడం కోసం ప్రభుత్వ, ప్రైవేట్ ఎయిడెడ్, విశ్వవిద్యాలయ కాలేజీల్లోనూ స్పాట్ అడ్మిషన్లు అవకాశం కల్పిస్తున్నట్టు ఉన్నత విద్యా మండలి ఛైర్మన్, దోస్త్-2025 కన్వీనర్ ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డి, కళాశాల విద్య కమిషనర్ శ్రీదేవసేన గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులకు ప్రయోజనం చేకూర్చడానికి, వారి ఉపాధి నైపుణ్యాలను పెంపొందించడానికి, తెలంగాణ ప్రభుత్వం 2025-26 విద్యా సంవత్సరానికి డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్, తెలంగాణ (దోస్త్) పోర్టల్ ద్వారా ప్రభుత్వ, ప్రైవేట్ ఎయిడెడ్, విశ్వవిద్యాలయ కళాశాలలలో అండర్ గ్రాడ్యుయేట్ (యుజి) కోర్సులకు స్పాట్ అడ్మి షన్లను అందిస్తోందన్నారు. విద్యార్థులకు యుజి కోర్సులలో ప్రవేశం పొందడానికి అదనపు అవకాశాన్ని అందిస్తుందన్నారు. స్పాట్ అడ్మిషన్లు రోస్టర్, స్థానిక రిజర్వేషన్లు మొదలైన అన్ని ప్రభుత్వ రిజర్వేషన్లకు అనుగుణంగా చేపట్టబడ తాయని, పారదర్శకతతో సీట్ల కేటాయింపు నిర్ధా రించ బడుతుందన్నారు. స్పాట్ అడ్మిషన్ల ద్వారా ప్రవేశం పొందిన విద్యార్థులు స్కాలర్‌షిప్‌లకు (ఆర్‌టిఎఫ్, ఎంటిఎఫ్) అర్హులు కారని తెలిపారు. స్పాట్ అడ్మిషన్ల కోసం వివరణాత్మకమైన షెడ్యూల్‌ను త్వరలో విడుదల చేయనున్నట్టు తెలిపారు.

## మున్సిపల్ చట్టసవరణ ఆర్డినెన్స్‌కు గవర్నర్ ఆమోదం

**హైదరాబాద్, ఆగస్టు 14, ప్రభాతవార్త:** తెలంగాణ మున్సిపల్ చట్ట సవరణ ఆర్డినెన్సుకు గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ఆమోదం తెలిపారు. ఆర్డినెన్స్ 3కి గవర్నర్ ఆమోదం లభించడంతో న్యాయశాఖ గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ ఆర్డినెన్స్ ద్వారా సంగారెడ్డి జిల్లాలో ఇంద్రీశం, జిన్నారం మున్సిపాలిటీల ఏర్పాటుకు ఆమోదం లభించింది. మున్సిపల్ ఛైర్మన్లు, వైస్ ఛైర్మన్లు, కార్పొరేషన్ల మేయర్లు, డిప్యూటీ మేయర్ల ఎన్నికల్లో రాజ్యసభ సభ్యులకు సైతం ఓటుహక్కు కల్పించేలా తెలంగాణ మున్సిపల్ చట్టంలోని సెక్షన్20కి సవరణ చేశారు. ఈ మేరకు గురువారం నోటిఫికేషన్ జారీ చేసింది.

## ఉధృతంగా పారుతున్న ఈసీ, మూసీ నదులు

**హైదరాబాద్ (నార్సింగి), ఆగస్టు 14, ప్రభాతవార్త :** హిమాయత్ సాగర్ 10 గేట్లు ఎత్తి 13,400 క్యూసెక్కుల నీటిని ఒకేసారి దిగువకు వదిలిపెట్టడంతో ఈసీ, మూసీ నదులు ఉధృతంగా పారుతున్నాయి.

బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్‌లోని కిస్మత్‌పూర్ బ్రిడ్జి వద్ద ఈసీనది ఉధృతంగా పారడంతో ప్రజలు పెద్దఎత్తున అక్కడికి వచ్చి జల ప్రవాహం పరవళ్లను చూసి మురిసి పోయారు. లంగర్‌హౌస్ బాపూఘాట్, కార్వాన్, జియాగూడ, అత్తాపూర్, పురాణాపూల్ వరకు మూసీనది ఉగ్రరూపంతో ప్రవహించింది. బాపూ ఘాట్ బ్రిడ్జి, అత్తా పూర్, పురాణా పూల్ బ్రిడ్జిల వద్దకు ప్రజలు పెద్ద ఎత్తున చేరుకొని పరవళ్లు తొక్కుతున్న మూసీ జల సవ్వడిని తమ ఫోన్‌లలో వీడియోలు తీసి సంబర పడ్డారు. సెల్ఫీలు తీసుకొని సోషల్ మీడియాలో పోస్టులు చేశారు. ఇంత ఉధృతంగా మూసీ నది పారడం గతంలో తాము చూడ లేదని చర్చించుకున్నారు.

## వారంలోగా ఇంజినీరింగ్ ఫీజుల నిర్ధారణ కమిటీ నివేదిక

### ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్న కమిటీ

### నాలుగు సబ్‌కమిటీల ఏర్పాటు

**హైదరాబాద్, ఆగస్టు 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలతోపాటు ఇతర ప్రొఫెషనల్ కాలేజీల్లో ట్యూషన్ ఫీజులను నిర్ణయించడానికి ప్రభుత్వం నియమించిన అధికారుల కమిటీ తమ నివేదికను సమర్పించడానికి సిద్ధమైంది. మరో వారం రోజుల్లో కమిటీ తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించనున్నట్టు తెలిసింది. ఇంజనీరింగ్ ఇతర వృత్తి విద్య కాలేజిల్లో ఫీజ్‌ల నిర్ణయం కోసం వేసిన అధికారుల కమిటీ జులై 28న మొదటిసారి సమావేశం అయింది. తరువాత ఈ నెల 4న మరోసారి కమిటీ సమావేశం అయింది. కమిటీ సమావేశంలో నాలుగు సబ్ కమిటీలను ఏర్పాటు చేసుకొని ఆ కమిటీల ద్వారా ప్రతిపాదనలను సిద్ధం చేయాలని కమిటీ నిర్ణయించింది. సబ్ కమిటీల్లో భాగంగా అకాడమిక్, ఇన్ఫ్రాస్ట్రక్చర్, లీగల్, ఫైనాన్స్ సబ్ కమిటీ లను ఏర్పాటు చేసింది. సమావేశంలో వారం రోజుల్లో నివేదికలను ఇవ్వాలని నిర్ణయించారు. రెండుసార్లు సమావేశం అయిన అధికారుల కమిటీ గురువారం సచివాలయంలో విద్య శాఖ కార్యదర్శి యోగితా రాణా దగ్గర సమావేశం అయింది. సమావేశంలో గత రెండు సమావేశాల్లో జరిగిన విషయాలను కార్యదర్శికి కమిటీ వివరించింది. ఉన్నత విద్య మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి బాలకిష్ట రెడ్డి చైర్మన్‌గా ప్రభుత్వం అధికారుల కమిటీని ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. 2025-28 బ్లాక్ పిరియడ్‌కి సంబంధించి ప్రైవేటు ఇంజనీరింగ్‌తోపాటు ఎంబిఏ, ఎంసిఏ, బిఈడి, ఎంఈడి, బి ఫార్మసీ, ఎం ఫార్మసీ తదితర వృత్తివిద్య కోర్సులను అందిస్తున్న కాలేజీల్లో ట్యూషన్ ఫీజును నిర్ధారణ చేయడం కోసం ప్రభుత్వం కమిటీని నియమించిన విషయం తెలిసిందే. ప్రభుత్వం నియమించిన అధికారుల కమిటీలో ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి బలకిష్టారెడ్డి ఛైర్‌పర్సన్‌గా, ఉన్నత విద్యా మండలి కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్ మెంబర్ సెక్రటరీగా ఉన్నారు. సభ్యులుగా సాంకేతిక విద్య శాఖ కమిషనర్ శ్రీదేవసేన, ఎస్‌సిడిడి కమిషనర్ ఎన్ క్షితిజ, స్టేట్ ఆడిట్ శాఖ డైరక్టర్ ఎం వెంకటేశ్వరరావు, డిటిసిపి డైరక్టర్ ఎస్ దేవేందర్ రెడ్డి, జెఎన్‌టియు హైదరాబాద్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె వెంకటేశ్వర రావు, ఓయూ ఇంజనీరింగ్ కాలేజీకి చెందిన ఇంజనీరింగ్ విభాగాపు డీన్ ప్రొఫెసర్ ఏ కృష్ణయ్య మరో ఇద్దరు సబ్జెక్టు నిపుణులను కమిటీ ఛైర్మన్ నియమించుకోనే అవకాశం కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం కమిటీని ఏర్పాటు చేసింది.

## పరిగిలో భూప్రకంపనలు

### నియోజకవర్గంలో అత్యధిక వర్షపాతం 149.8 మి.మీ

### బసిరెడ్డిపల్లి, రంగాపూర్, న్యామత్‌నగర్‌లో మూడు సెకన్లు కంపించిన భూమి

### భారీ వర్షాలతో పొంగిపొర్లుతున్న వాగులు

### ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్, ఎస్పీ నారాయణరెడ్డి



పరిగి నస్కల్ మార్గంలో వాగులు, వరదల ఉధృతిని సమీక్షిస్తున్న వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్, ఎస్పీ నారాయణరెడ్డి.

**పరిగి, ఆగస్టు 14, ప్రభాత వార్త:** వికారాబాద్ జిల్లా పరిగి నియో జకవర్గంలో ఎడతెరిపి లేకుండా బుధ వారం సాయంత్రం నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు పొంగి పొర్లుతు న్నాయి. ప్రాజెక్టులు, చెరువులు నిండుకుండలా మారాయి. పరిగి పరిసర ప్రాంతాల్లో బుధవారం రాత్రి నుండి గురువారం ఉదయం వరకు ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షానికి రాత్రి నుండి పరిగి నస్కల్ మార్గంలోని వాగులు పొంగి రాకపోకలకు అంతరాయం కలిగించాయి.. అధికారులు సమీక్షించి వాహనాల రాక పోకలను నిలిపి చర్యలను చేపట్టా రు. భారీ వర్షాలతో పాటు పరిగి మండలంలోని రంగా పూర్, బసిరెడ్డి పల్లి, న్యామత్ నగర్, హను మాన్ గండి గ్రామా లలో గురువారం తెల్ల వారుజామున 3:50 నిమిషాల సమయంలో భూ ప్రకంపనలు వచ్చాయని, రెండు మూడు సెకన్లపాటు భూమి కంపించిందని, భయంతో ఆయా గ్రామాల ప్రజలు ఇళ్ల నుండి బయటకు వచ్చారు. భారీ వర్షాలు దాటికి కొన్ని ప్రాంతాల్లో పంటల దెబ్బ తిన్నాయని, పలు కాలనీలో రోడ్లు బురదమయం అయ్యాయి.. జిల్లా లోనే అత్యధిక వర్షపాతం 149.8 మి.మీగా పరిగిలో నమోదు అయిందని తహాశీల్దార్ వెంకటేశ్వరి తెలిపారు.

భారీవర్షానికి వాగులు పారి, వరద నీరు లక్నాపూర్ ప్రాజెక్టుకు చేరి, పూర్తిగా నిండి అలుగు పారుతుంది..పరిగి నియోజక వర్గంలోని పలు గ్రామాల్లో చెరువులు నిండి అలుగులు పారుతున్నాయి.. వరదల దాటికి పరిగి పెద్దవాగు ప్రవ హిస్తుండడంతో రాకపోకలకు అంతరాయం కలిగాయి. దోమ మండలంలోని గొడు గోనిపల్లి, పాలేపల్లి వాగులు పారడంతో పరిగి నుండి మహబూబ్‌నగర్ రహదారిపై రాకపోకలకు అంతరాయం జరిగింది. వరద ప్రభావిత ప్రాంతాలు, భూప్రకంపనలు వచ్చాయన్న సమాచారాన్ని తెలుసుకున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్, ఎస్పీ నారాయణరెడ్డి సంబం ధిత అధికారులతో కలిసి ఆయా ప్రాంతాలను సందర్శించి, ప్రజలకు, అధికారులకు పలు సూచనలు అందించారు.. కలెక్టర్ మాట్లా డుతూ వికారాబాద్ జిల్లాకు రెడ్‌అలర్ట్ ప్రకటించామని, ఈనెల 17వ తేదీ వరకు అత్యధిక వర్షపాతం నమోదు అవ్వచ్చని తెలిపారు. ప్రజలు అత్యవస రమైతే తప్ప బయటకిరావద్దని సూచించారు. భూకంపం విషయంపై సైంటిస్టులకు సమాచారం అందించామన్నారు. పరిశోధన అనంతరం భూ కంప తీవ్రతపై స్పష్టత వస్తుందని తెలిపారు.


తెలంగాణ ప్రభుత్వం
రెవెన్యూ (భూసేకరణ) శాఖ

ఫారం-VI
(ప్రాథమిక నోటిఫికేషన్)
(చట్టం 30/2013లోని యొక్క సెక్షన్ 11(1) మరియు నియమము 19లోని ఉప నియమము (1) ప్రకారము)

జిల్లా కలెక్టర్, జగిత్యాల గారి ఫైల్ నెం. G1 / 59 / 2022 తేది: 13.08.2025
రెవెన్యూ డివిజనల్ అధికారి జగిత్యాల ఫైల్ నెం. E / 45 / 2022 తేది: 07.07.2025

జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలోని నందగిరి గ్రామ పరిధిలో గల ఈ దిగువ షెడ్యూల్ నందు చూపబడిన భూమి విస్తీర్ణం (1.08) ఎకరముల భూమి ప్రజా ప్రయోజనార్థమై అనగా కాళేశ్వరం ప్రాజెక్ట్ అనుసంధానము-II పనిలో భాగముగా శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్ట్ నుండి మిడ్ మానేరు రిజర్వాయర్ లోనికి రోజుకు అదనపు 1.10 TMCల (361 క్యూసెక్కుల) నీటిని ఎత్తిపోయుట కొరకు దిగువన యు. టి. గ్రావిటీ కెనాల్ నిర్మాణము చేయుటకు అవసరమున్నదని తెలంగాణ ప్రభుత్వం/జిల్లా కలెక్టర్, జగిత్యాల గారు భావిస్తున్నారు.

సదరు భూసేకరణ చట్టంలోని సెక్షన్-10-A క్రింద ఇవ్వబడిన అధికారాల అమలులో, తెలంగాణ ప్రభుత్వం జి.ఓ.యం.ఎస్.నెం.35 ఐ & సి.ఎ.డి (ఎల్.ఎ.ఆర్ & ఆర్/ఎ2) శాఖ, తేది: 30.06.2017 ద్వారా కాళేశ్వరం ప్రాజెక్టుకు భూసేకరణ చట్టం 2013 (30/2013) లోని చాప్టర్-II & III లలోని నిబంధనల నుండి మినహాయింపు ఆదేశాలను జారీచేస్తూ, తెలంగాణ రాజపత్రం నెం. 206, తేది: 19.07.2017 ద్వారా ప్రచురించబడినది. అందువల్ల ఈ భూసేకరణ కూడా కాళేశ్వరం ప్రాజెక్ట్ క్రింద వస్తోంది కావున, ప్రస్తుత భూసేకరణకు, భూసేకరణ చట్టం 2013(30/2013) లోని చాప్టర్-II & III లలోని నిబంధనల విధానాన్ని అనుసరించవలసిన అవసరం లేదు.

షెడ్యూల్
నందగిరి గ్రామం పెగడపల్లి మండలం జిల్లా : జగిత్యాల

| క్రమ సంఖ్య | సర్వే నెం. | వర్గీకరణ | భూమి స్వభావం | సబ్ డివిజన్ కార్డు క్రమము భూసేకరణ విస్తీర్ణం | పట్టాదారు పేరు | దిక్కులు | నిర్మాణములు |
|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 8 | 9 |
| 1 | 232/A/1 | పట్టా | ఖుష్కి | 0.14 | కోరెం రాధ భర్త లక్ష్మీ రాజం | తూర్పు-281 పడమర-రోడ్డు ఉత్తరం-232 తూర్పు-232 | లేదు |
| 2 | 232/A/2 | పట్టా | ఖుష్కి | 0.06¼ | మారంపెల్లి లచ్చమ్మ భర్త లచ్చయ్య | తూర్పు-281 పడమర-232 ఉత్తరం-232 దక్షిణం-281 | సిమెంటు పైపు-1, బావులు-2, మోతుకు-1 |
| 3 | 232/B | పట్టా | ఖుష్కి | 0.08¾ | న్యాలకొండ శ్రీనివాస రెడ్డి తండ్రి వెంకట్ రెడ్డి | తూర్పు-281 పడమర-281 ఉత్తరం-232 దక్షిణం-281 | లేదు |
| 4 | 281/A/2/1 | పట్టా | ఖుష్కి | 0.04 | గడ్డం తిరుపతి రెడ్డి తండ్రి కృష్ణ రెడ్డి | తూర్పు-281 పడమర-281 ఉత్తరం-231 దక్షిణం-280 | బావి-1 |
| 5 | 281B | పట్టా | ఖుష్కి | 0.03 | మారంపెల్లి లచ్చమ్మ భర్త రాఘుయ్య | తూర్పు-282 పడమర-281 ఉత్తరం-231 దక్షిణం-281 | లేదు |
| 6 | 281C/2 | పట్టా | ఖుష్కి | 0.03 | గంగాధర పాపయ్య తండ్రి పేదయ్య | తూర్పు-282 పడమర-281 ఉత్తరం-232 దక్షిణం-281 | లేదు |
| 7 | 282/A/1/1 | పట్టా | ఖుష్కి | 0.01 | మారంపెల్లి లచ్చమ్మ భర్త రామయ్య | తూర్పు-282 పడమర-281 ఉత్తరం-232 దక్షిణం-281 | లేదు |
| 8 | 282/A/2 | పట్టా | ఖుష్కి | 0.07 | గడ్డం తిరుపతి రెడ్డి తండ్రి కృష్ణ రెడ్డి | తూర్పు-282 పడమర-281 ఉత్తరం-231 దక్షిణం-282 | లేదు |
| 9 | 282/B/2 | పట్టా | ఖుష్కి | 0.01 | మారంపెల్లి లక్ష్మి భర్త చంద్రయ్య | తూర్పు-282 పడమర-281 ఉత్తరం-231 దక్షిణం-282 | లేదు |
| | మొత్తం | | | 1.08 | | | |

ఇట్టి ప్రకటన భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం - 2013, లోని సెక్షన్ 11(1) ప్రకారం సంబంధిత భూ యజమానులకు తెలియచేయుటకు గాను నోటిఫికేషన్ జారీచేయనైనది. ఇట్టి భూమి యొక్క ప్లాన్, మరియు వివరములు జిల్లా కలెక్టర్ జగిత్యాల, రెవెన్యూ డివిజనల్ అధికారి, జగిత్యాల మరియు తహసీల్దారు పెగడపల్లి వారి కార్యాలయములలో ఉంచనైనది. సంబంధిత వ్యక్తులు ఏదైనా పని దినములలో కార్యాలయ పని వేళలో తనిఖీ చేసుకోవచ్చును.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం / జిల్లా కలెక్టర్, జగిత్యాల గారు రెవెన్యూ డివిజనల్ అధికారి, జగిత్యాల గారిని మరియు వారి సిబ్బంది ఇట్టి భూసేకరణకు సంబంధిత సెక్షన్ - 12 ప్రకారం పైన తెలిపిన భూములలో ఏదేని ప్రదేశంలో ప్రవేశించి సర్వే జరిపి భూకమతాన్ని కొలిచే అధికారం, భూమిని తవ్వడానికి లేదా భూ స్వరూపం తెలుసుకొనుటకు బోర్ వెయ్యడానికి మరియు అవసరమైన ఇతర చర్యలు చేపట్టడానికి అనుమతించనైనది.

సదరు సెక్షన్ 11(4) ప్రకారం భూసేకరణకు ప్రతిపాదించబడిన భూమి విషయములో జిల్లా కలెక్టర్, జగిత్యాల గారి అనుమతి లేకుండా ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేసిన తేది నుండి ఆ నోటిఫికేషన్‌లో ఉదహరించబడిన భూములకు సంబంధించి ఎవరు ఎటువంటి కొనుగోలు / అమ్మకాలు / తాకట్టుకు సంబంధించిన చర్యలు లేదా ఏ విధమైన లావాదేవీలు జరుపరాదని తెలియచేయనైనది.

ఇట్టి ప్రాథమిక నోటిఫికేషన్ జారీ అనంతరం పైన చూపిన భూములలో ఏలాంటి సంబంధం ఉన్న వ్యక్తులైన భూసేకరణపై సెక్షన్-15 (1) ప్రకారం అభ్యంతరాలు ఉన్నచో, ఇట్టి నోటిఫికేషన్ జారీ చేసిన (60) దినములలో జిల్లా కలెక్టరు, జగిత్యాల / భూసేకరణ అధికారి రెవెన్యూ డివిజనల్ అధికారి, జగిత్యాల గారి ముందు వారి అభ్యంతరాలను వ్రాతపూర్వకంగా తెలియచేయవచ్చును.

సం/- భూసేకరణ అధికారి & రెవెన్యూ డివిజనల్ అధికారి జగిత్యాల | సం/- అదనపు కలెక్టరు జగిత్యాల | సం/- జిల్లా కలెక్టర్ జగిత్యాల

DIPR.RO.NO: 487/LA/PP/Advt/Pub/2025-26


# హిమాయత్‌సాగర్ 10 గేట్లు ఎత్తి నీరు విడుదల

### ఇన్‌ఫ్లో 13 వేల క్యూసెక్కులు.. ఔట్‌ఫ్లో 13,400 క్యూసెక్కులు

### ఈసీ నది పరీవాహక ప్రాంతాల్లో పర్యటించిన ఆర్డీఒ, కమిషనర్లు

### 12 ఇళ్లను ఖాళీ చేయించిన అధికారులు



హిమాయత్‌సాగర్ జలాశయం పది గేట్లు 4 అడుగుల మేర ఎత్తి వరద నీటిని ఈసీ నదిలోకి వదిలిపెట్టిన దృశ్యం

**హైదరాబాద్ (నార్సింగి), ఆగస్టు 14, ప్రభాతవార్త :** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు హైదరా బాద్ నగర శివారుల్లో ఉన్న హిమాయత్ సాగర్ జలా శయం పూర్తిగా నిండిపోయింది. రంగారెడ్డి జిల్లా పరిధి లోని షాబాద్, చేవెళ్ల, మొయినాబాద్ మండలాల్లో భారీ వర్షాలు కురువడంతో నాదర్‌గూడెం, వెంకటాపూర్, అమ్డాపూర్ వాగులు 10 ఫీట్ల ఎత్తులో ఉధృతంగా పారుతూ, పెద్దఎత్తున వరదనీటిని తీసుకువచ్చి హిమా యత్ సాగర్‌లో కలుపుతున్నాయి. దీంతో హిమాయత్ సాగర్ జలాశాయంలోని నీటి మట్టం గంట గంటకు పెరిగిపోతుంది. సోమ, మంగళవారం 4.గేట్లను ఎత్తి 2,400క్యూసెక్కుల నీటిని వదిలిన అధికారులు, గురువారం ఉదయం 8.గంటలకు ఇన్‌ఫ్లో 17.వేల క్యూసెక్కులకు పెరుగడంతో వెంటనే అప్రమత్తమై 8.గేట్లు 3.ఫీట్లమేర ఎత్తి 8.వేల క్యూసెక్కుల నీటిని దిగువకు వదిలిపెట్టారు. ఈ జలాశయంలోకి వరద నీటిని తీసుకువచ్చే వాగులు పదిఫీట్ల మేర వస్తుండడంతో సాయంత్రం నాలుగు గంటలకు 10.గేట్లు 4.ఫీట్లమేర ఎత్తి ఈసీలోకి వరద నీటిని వదిలిపెట్టారు. 13.వేల క్యూసెక్కుల నీరు ఇన్‌ఫ్లో ఉండగా 13,400.క్యూసెక్కుల నీటిని దిగవకు వదిలి పరిస్థితిని ఎప్పటికప్పుడు అంచనా వేస్తున్నారు. గురువారం రాత్రి మళ్లీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ ప్రకటించడంతో అధికారులు మరింత అప్రమత్తమై ఈ జలాశయంలోకి వరద నీటిని తీసుకు వచ్చే వాగులలో ఎంతమేర నీరు వస్తుందో గంట గంటకు తెలుసుకుంటున్నారు. హిమాయత్ సాగర్ జలాశయం పూర్తిస్థాయి నీటి మట్టం 1763.50(2.970 టిఎంసి లు) అడుగులు కాగా ఇప్పుడు 1763.25(2.874టీఎంసిలు) అడుగుల నీరుంది.

**గండిపేట్ :** చారిత్రక గండిపేట్ జలాశయం పూర్తి స్థాయి నీటి మట్టం 1790 అడుగులు కాగా ప్రస్తుతం 1785.70 అడుగుల నీరు వచ్చి చేరింది. మరో నాలుగు అడుగుల నీరు వస్తే ఈ జలాశయం కూడా నిండిపోతుంది. గండిపేట జలాశయంలోకి 4.వేల క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుందని జల మండలి అధికారులు తెలిపారు. రెండు రోజుల భారీ వర్షానికి రెండు ఫీట్ల నీరు గండిపేటకు వచ్చి చేరింది. ఈ జలాశయంలోకి శంకర్‌పల్లి, మోమిన్‌పేట్ మండలాల నుంచి వరద నీటిని తీసుకు వచ్చే వాగులు గురువారం ఉదయం 7.ఫీట్ల మేర వచ్చాయని, సాయంత్రానికి 5.ఫీట్లకు పడిపోయిందని అధికారులు తెలిపారు.

# సమాజాన్ని చైతన్యపరిచే 'ఆపద్బాంధవుడు'





శ్రీ లక్ష్మీ ఎడ్యుకేషనల్ ఛారిటబుల్ ట్రస్ట్, సంతోష్ ఫిలింస్ బ్యానర్స్ పై పలు బాలల చిత్రాలు రూపొందించి ప్రేక్షకుల ఆదరణతో పాటు ప్రతిష్టాత్మక అవార్డులు దక్కించుకున్నారు దర్శక నిర్మాత భీమగాని సుధాకర్ గౌడ్. ఆయన రచన, దర్శకత్వంలో తెరకెక్కించిన చిత్రం "ఆపద్బాంధవుడ్ను శ్రీ పెంచల్ రెడ్డి. డి. లీలావతి నిర్మించారు. ఈ చిత్రంలో పెంచల్ రెడ్డి, సుధాకర్ గౌడ్, ఝాన్సీ, ప్రతిమ, నాగేశ్వరరావు కీలక పాత్రల్లో నటించారు. ఈ చిత్రం ప్రెస్ మీట్‌ను ఈ రోజు హైదరాబాద్ ఫిలింఛాంబర్‌లో నిర్వహించారు . ఈ కార్యక్రమంలో దర్శకుడు భీమగాని సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ, వ్యాపారం, కుటుంబం, సమాజ సేవ.. ఈ మూడింటిని సమన్వయం చేసుకుంటూ సేవా రత్నగా గుర్తింపు పొందిన గొప్ప వ్యక్తి శ్రీ పెంచల్ రెడ్డి. ఆయన నాకు ఎంతో కాలంగా తెలుసు. దర్శకులుగా మనం సమాజం నుంచి, మన చుట్టూ ఉన్న వాళ్ల దగ్గర నుంచే స్ఫూర్తి పొందుతాం. అలా మీ జీవితం ఆధారంగా లఘు చిత్రం రూపొందించాలని ఉంది అని అడిగినప్పుడు ఆయన నాకంటే గొప్పవాళ్లు ఎంతోమంది ఉన్నారు, నాకంటే ఎక్కువగా సేవ చేసిన వాళ్లున్నారు అని తిరస్కరించేవారు. చివరిసారి ప్రయత్నం చేసినప్పుడు మాత్రం మౌనంగా ఉండిపోయారు. ఆయన మౌనాన్నే అంగీకారంగా తీసుకుని నేను "ఆపద్బాంధవుడ్ను చిత్రాన్ని రూపొందించాను. ఈ చిత్రంలో ఆయన నటించడం విశేషం. నేనూ ఆయన మిత్రుడిగా నటించాను. ఇది సజీవ పాత్రలతో సాగే ఫిలిం. దీన్ని బయోపిక్ లా, లైవ్‌గా, సరికొత్త పద్ధతిలో తెరకెక్కించాం. నేటి బాలలే రేపటి పౌరులు అని నమ్మే నేను గతంలో ఆదిత్య క్రియేటివ్ జీనియస్, విక్కీస్ డ్రీమ్, డాక్టర్ గౌతమ్, అభినవ్ వంటి చిల్డ్రన్ ఫిలింస్ చేశాను. ఇప్పుడు మాస్టర్ సంకల్ప్ అనే చిల్డ్రన్ ఫిలిం చేశాం. సెప్టెంబర్ 5న ఈ చిత్రాన్ని రిలీజ్ చేసేందుకు సన్నాహాలు జరుపుతున్నాం. వయసైన పెద్దవాళ్ల కుటుంబ సభ్యుల నిరాదరణకు గురై వృద్ధాశ్రమాల్లో గడుపుతున్నారు. వయోధికులు తమ సంపాదనను కేవలం వారసులకే కాకుండా కొంత సమాజ సేవకు ఉపయోగిస్తే ఎంతో ఆత్మసంతృప్తి పొందుతారు. అలాంటి ఆత్మ సాక్షాత్కారం పొందిన వ్యక్తి పెంచల్ రెడ్డి గారు. "ఆపద్బాంధవుడ్ను చిత్రాన్ని ఎన్నో ఇన్‌స్టిట్యూషన్స్ లో ప్రదర్శించాం. వాళ్లందరి దగ్గర నుంచి ప్రశంసలు దక్కాయి. ఈ లఘు చిత్రం ప్రేక్షకుల్లో, సమాజంలో చైతన్యం తీసుకొస్తుంది. పెంచల్ రెడ్డి లాంటి సమాజ సేవకులు ముందుకొచ్చినప్పుడే ఈ దేశం బాగుపడుతుంది. ఆయన పేద విద్యార్థులు, అన్నార్థులు, పేద మహిళలు..ఇలా ఎంతోమందిని ఛారిటీ ద్వారా ఆదుకున్నారు. "ఆపద్బాంధవుడ్ను వంటి సజీవ చిత్రాన్ని ఏపీ, తెలంగాణ, ఇండియన్ గవర్నమెంట్స్ అనుమతి ఇచ్చి వాలెంటరీ ఆర్గనైజేషన్స్ ద్వారా ప్రదర్శిస్తే ఎంతోమందిలో సేవాభావం కలిగించినవారం అవుతాం. విద్యార్థుల్లో, యువకుల్లో కూడా మనమూ పెంచల్ రెడ్డిలా సేవ చేయాలనే స్ఫూర్తి కలుగుతుంది. శ్రీ లక్ష్మీ ఎడ్యుకేషనల్ ఛారిటబుల్ ట్రస్ట్, సంతోష్ ఫిలింస్ బ్యానర్స్ పై ఏవో కమర్షియల్ సినిమా తీయొచ్చు, డబ్బు చేసుకోవచ్చు. కానీ డబ్బు కంటే సమాజానికి ఒక మంచిని చెప్పే సినిమా చేయడం ముఖ్యమని భావించాం అన్నారు. పెంచల్ రెడ్డి మాట్లాడుతూ, చిన్న వ్యవసాయ కుటుంబం నుండి వచ్చాను. జి వి కె కంపెనీ లో చిన్న ఉద్యోగిగా చేరాను. ఆలా నేను అంచెలంచెలుగా ఎదిగాను. నేను సంపాదించిన సంపాదనలో యాభై శాతం విరాళాల రూపంలో చారిటిలకు ఇస్తున్నాను. అదే నాకు సంతృప్తి ఇస్తుంది. స్కూల్స్, కాలేజస్, టెంపుల్స్, సీనియర్ సిటిజన్స్ అందరికి సహాయం చేస్తున్నాను. డైరెక్టర్ సుధాకర్ నా బయోపిక్ ని సినిమా రూపంలో తీస్తానన్నప్పుడు వద్దన్నాను. కానీ అయన వదలకుండా నన్ను ఒప్పించి సినిమా మొదలుపెట్టారు. వారికి ధన్యవాదములు తెలియచేస్తున్నాను అన్నారు.




# 'సితారే జమీన్ పర్' లోఅమీర్‌ఖాన్

తాజాగా జవాన్లతో కలిసి సితారే జమీన్ పర్ సినిమా చూసిన అమీర్ ఖాన్..ఈ సందర్భంగా మాట్లాడుతూ, నేనుప్రతి సినిమాకు భయపడతాను. బాలీవుడ్ స్టార్ హీరో అమీర్‌ఖాన్ గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరంలేదు. అద్భుతమైన నటనతో విలక్షణ నటుడిగా పేరు సొంతం చేసుకు న్నారు. అటు బాలీవుడ్‌లో సినిమాలు చేస్తూనే.. ఇటు సౌత్ హీరోలతోసత్సంబంధాలు కొనసాగిస్తూ మంచి పేరు అందుకున్నారు. ముఖ్యంగా సౌత్ హీరోల సినిమాలలో కూడా నటిస్తూ ఇటు సౌత్ ఆడియన్స్ ని కూడా అలరిస్తున్న విషయం తెలిసిందే. ఇక అందులో భాగంగానే తాజాగా ఆయన రజనీకాంత్ హీరోగాలోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో వచ్చిన కూలీ సినిమాలో 15 నిమిషాల క్యామియో పాత్ర పోషించారు. ఇప్పటికే థియేటర్లలోకి వచ్చిన ఈ సినిమా ప్రేక్షకులను ఆకట్టు కుంటున్నట్లు సమాచారం.



'వార్2 మూవీ రివ్యూ ఇదిలా ఉండగా.. ఒకవైపుసౌత్‌సినిమాలలో గెస్ట్ అప్పి యరెన్స్ ఇస్తున్న అమీర్‌ఖాన్ మరొక వైపు బాలీవుడ్లో నటించిన చిత్రం 'సితారే జమీన్ పర్'.అటుఈసినిమాతో మంచి విజయాన్ని సొంతం చేసుకున్నారు..ముఖ్యంగా ఈ సినిమాని ఓటీటీలోకి అందుబాటులోకి తీసుకు రాకుండా యూ ట్యూబ్లో రెంటల్ పద్ధతిలో అందుబాటులోకి తీసుకొచ్చి అందరినీ ఆశ్చర్యపరిచారు అమీర్‌ఖాన్. ఈ సినిమాతో ఇప్పటికే రూ.260 కోట్లకు పైగా కలెక్షన్స్ వసూలు చేసినట్లు సమాచారం. ఇదిలా ఉండగా ప్రతి సినిమాకి భయపడతాను అంటూ పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు అమీర్ ఖాన్. మృణాల్ బ్యాడ్ టైం మరీ ఇంతలానా..? తాజాగా జవాన్లతో కలిసి సితారే జమీన్ పర్ సినిమా చూసిన అమీర్ ఖాన్.. ఈ సందర్భంగా మాట్లాడుతూ, నేను ప్రతి సినిమాకు భయపడతాను. రిస్క్ ఉన్న సినిమాలను అంగీకరించడం అలవాటైపోయింది. అందుకే ప్రతి ప్రాజెక్టుకి కూడా భయం ఉంటుంది.. ఆ భయమే నన్ను మరింత కష్టపడేలా చేస్తోంది. అంటూ తెలిపారు అమీర్ ఖాన్. ప్రస్తుతం అమీర్‌ఖాన్ చేసిన ఈ కామెంట్లు సోషల్ మీడియాలో వైరల్‌గా మారుతున్నాయి. ఏదేమైనా ప్రేక్షకుడిని మెప్పించి తనకంటూ ఒక గుర్తింపు సొంతం చేసుకోవాలి అంటే హీరోలు ఈ మాత్రం కష్టపడాల్సిందే అని నెటిజన్స్ కూడా కామెంట్లు చేస్తున్నారు. ఇక సితారే జమీన్ పర్ మూవీ విషయానికి వస్తే.. ఏడాది జూన్ 20వ తేదీన విడుదలైన స్పోర్ట్స్ కామెడీ డ్రామా మూవీగా నిలిచింది ఈ చిత్రం. 2018లో విడుదలైన స్పానిష్ సినిమా ఛాంపియన్స్ ఆధారంగా అమీర్ ఖాన్ ప్రొడక్షన్స్ బ్యానర్ పై అమీర్ ఖాన్, అపర్ణ పురోహిత్ ఈ చిత్రాన్ని నిర్మించారు. ఆర్ఎస్ ప్రసన్న దర్శకత్వం వహించిన ఈ సినిమాలో అమీర్ ఖాన్ హీరోగా.. జెనీలియా హీరోయిన్‌గా నటించింది. దాదాపు రూ.65 95 కోట్ల బడ్జెట్తో తెరకెక్కిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ప్రపంచవ్యాప్తంగా రూ.262 కోట్లు వసూలు చేసి సంచలనం సృష్టించింది. అంతేకాదు ఈ ఏడాది అత్యధిక కలెక్షన్లు సాధించిన హిందీ మూడవ చిత్రంగా కూడా రికార్డు సృష్టించింది. అలాగే ఈ ఏడాది అత్యధిక కలెక్షన్లు రాబట్టిన చిత్రాలలో నాలుగవ భారతీయ చిత్రంగా కూడా పేరు దక్కించుకుంది. ప్రస్తుతం ఈ సినిమాని ఆగస్టు ఒకటి నుండి హిందీతో పాటు తెలుగులో 100 రూపాయల రెంటల్ పద్ధతిలో అమీర్ ఖాన్ టాకీస్..అనే యూట్యూబ్ ఛానల్ ద్వారా అందుబాటులోకి తీసుకొచ్చారు.

# సమంత చేతిలో స్టార్ ఆఫర్స్

సౌత్ స్టార్ హీరోయిన్ సమంత మళ్లీ బిజీ అవ్వబోతుంది. సమంతమొన్నటిదాకామయోసైటిస్‌వల్ల బాధ



పడింది. సౌత్ స్టార్ హీరోయిన్ సమంత మళ్లీ బిజీ అవ్వబోతుంది. సమంత మొన్నటి దాకా మయోసైటిస్ వల్ల బాధపడింది. దాని నుంచి పూర్తిగా కోలుకుని ఇప్పుడు మళ్లీ సినిమాలకు బిజీ అవుతుంది. ఈమధ్యనే బాలీవుడ్ లో సిటాడెల్ వెబ్ సీరీస్ చేసింది సమంత. తెలుగులో తన ప్రొడక్షన్ లో శుభం అంటూ ఓ సినిమా చేసింది అమ్మడు. అందులో కూడా సమంత క్యామియో రోల్ కూడా చేసింది. స్టార్ ఛాన్స్ లు రావట్లేదా.. ఐతే సమంత తెలుగు సినిమా ఎప్పుడు చేస్తుంది. స్టార్ ఛాన్స్ లు రావట్లేదా అంటూ ఫ్యాన్స్ ఎదురుచూస్తున్నారు. లేటెస్ట్ గా ఒక అప్డేట్ సమంత ఫ్యాన్స్ ని సర్ ప్రైజ్ చేస్తుంది. సమంత గ్లోబల్ స్టార్ రాం చరణ్ తో ఆడిపాడుతుందట. రామ్ చరణ్ చేస్తున్న పెద్ది సినిమాలో సమంత స్పెషల్ సాంగ్ చేస్తున్నట్టు తెలుస్తుంది. పుష్ప సినిమాలో సమంత ఉ అంటావా సాంగ్ తో ఊపు ఊపేసింది. ఇప్పుడు మళ్లీ పెద్ది కోసం అలాంటి ఒక స్పెషల్ ఐటెమ్ కు రెడీ అవుతుందని తెలుస్తుంది. మూవీ రివ్యూ : 'కూలీ' మరోపక్క సమంత కర్తీతో కలిసి సినిమా చేస్తుందని టాక్. కార్తి ఖైదీ 2 లో కూడా సమంత హీరోయిన్ గా నటించే అవకాశాలు ఉన్నాయట. లోకేష్ కనకరాజ్ డైరెక్షన్ లో తెరకెక్కిన ఖైదీ సినిమా సూపర్ హిట్ అయ్యింది. ఆ సినిమాలో కార్తికి హీరోయిన్ లేదే అన్న భావన కూడా రాకుండా చేశాడు లోకేష్. ఇక ఇప్పుడు ఖైదీ 2 సిద్ధం చేయబోతున్నారు. ఈ సినిమాలో కార్తి సరసన సమంత హీరోయిన్ గా నటిస్తుందట. సమంత మళ్లీ టాలీవుడ్ లో బిజీ.. దాదాపు ఈ రెండు ఆఫర్లకు సమంత ఒకే చెప్పేసిందట. అఫీషియల్ గా అనౌన్స్ చేయడమే లేట్ అని తెలుస్తుంది. సమంత మళ్లీ టాలీవుడ్, కోలీవుడ్ లో బిజీ అయితే మాత్రం మిగతా హీరోయిన్స్‌కి టఫ్ ఫైట్ ఇస్తుందని చెప్పొచ్చు. తెలుగులో విజయ్ దేవరకొండతో ఖుషి తర్వాత మరో సినిమా చేయలేదు అమ్మడు. ఐతే తన ఓన్ ప్రొడక్షన్ ట్రాలాలా మూవీస్ బ్యానర్ లోనే సమంత ప్రస్తుతం మా ఇంటి బంగారం సినిమా చేస్తుంది.

# చీర కట్టులో డ్రాగన్ బ్యూటీ

డ్రాగన్ బ్యూటీ సాధారణంగానే హీరోయిన్స్ చీరకట్టులో కనిపిస్తే ఖచ్చితంగా ప్రేక్షకుల గుండె జారి గల్లంతు అవుతుంది. అలాంటిది కయాదు చీర కట్టు ఫోటోలు షేర్ చేయడం ద్వారా మతి పోయినంత పని అయింది. అస్సాంకు చెందిన ముద్దుగుమ్మ కయాదులోహార్. ఒక మారుమూల ప్రాంతం నుంచి వచ్చిన కయాదు ప్రస్తుతం ఇండస్ట్రీలో తనకంటూ ప్రత్యేక గుర్తింపును దక్కించుకుంది. అందుకు కారణం కయాదు అందం అనడంలో సందేహం లేదు. అంతే కాకుండా తనకు నటనకు ఆస్కారం ఉన్న పాత్రను ఇస్తే కచ్చితంగా న్యాయం చేస్తుందని పలు సార్లు నిరూపించుకుంది. లక్ కలిసి రాకపోవడం వల్ల ఇండస్ట్రీలో అడుగు పెట్టిన చాలా కాలం పాటు ఎక్కువ ఆఫర్లు దక్కించుకోలేక పోయింది. 2021లో కన్నడ మూవీ ముగిల్పేట సినిమాతో ఇండస్ట్రీలో అడుగు పెట్టిన కయాదు లోహార్‌కి ఈ ఏడాది వచ్చిన డ్రాగన్ సినిమాతో మంచి గుర్తింపు లభించింది. తమిళ్ మూవీ అయినప్పటికీ అది తెలుగులోనూ కయాదుకు మంచి గుర్తింపును తెచ్చి పెట్టింది. ఆ సినిమా వల్ల ప్రస్తుతం ఆమె చేతిలో పది సినిమాలు ఉన్నాయి. రజనీకాంత్ పెదరాయుడు ఎందుకు చేశాడంటే..? టాలీవుడ్ హీరోలకు కయాదు లోహార్ మోస్ట్ వాంటెడ్ తెలుగులో 2022లోనే అల్లూరి అనే సినిమాను చేసిన కయాదు లోహార్ ఆ సమయంలో పెద్దగా నోటెడ్ కాలేదు. కానీ ఎప్పుడైతే ఈ అమ్మడు డ్రాగన్ సినిమాతో వచ్చిందో అప్పటి నుంచి తెలుగు హీరోలు సైతం ఈమె వైపు చూస్తున్నారు. ముఖ్యంగా తెలుగు టైర్ 2 హీరోలు ఈమెతో రొమాన్స్‌కి ఆసక్తి చూపిస్తున్నారు. అందమైన రూపంతో పాటు, మంచి ఫిజిక్ ఈ అమ్మడి సొంతం. సినిమాలో ఎలాంటి పాత్ర అయినా ఈమె చేస్తే బాగుంటుంది అనే విధంగా ఈమె హావ భావాలు ఉంటాయి, నటన కూడా ప్రతి సినిమాలోనూ మెరుగు పరుచుకుంటూ విమర్శకుల ప్రశంసలు దక్కించుకుంటూ వెళ్తుంది. అందుకే కయాదు లోహార్‌కి సోషల్ మీడియాలో ఫాలోయింగ్ విపరీతంగా పెరుగుతుంది. దాదాపుగా మూడు మిలియన్‌ల ఫాలోవర్స్ ఉన్న కయాదు తాజాగా చీర కట్టు ఫోటోలు షేర్ చేసి కన్నుల విందు చేసింది. ఆ తెలుగు డైరెక్టర్లంతా ఏమయ్యారు? కొత్త ప్రాజెక్టులు ఇంకెప్పుడు? చీరకట్టు అందాలతో గుండె జారి గల్లంతు సాధారణంగానే హీరోయిన్స్ చీర కట్టులో కనిపిస్తే ఖచ్చితంగా ప్రేక్షకుల గుండె జారి గల్లంతు అవుతుంది. అలాంటిది కయాదు చీర కట్టు ఫోటోలు షేర్ చేయడం ద్వారా మతి పోయినంత పని అయింది. ఆకట్టుకునే అందంతో పాటు మంచి ఫిజిక్‌తో చీర కడితే ఏ స్థాయిలో అందంగా ఉంటారో కయాదును చూస్తే అర్థం అవుతుందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. కయాదు లోహార్ యొక్క అందం ముందు ఎంతటి వారు అయినా దిగదుడుపే అంటూ ఈ బ్లూ చీర కట్టులో ఆమెను చూస్తూ ఉంటే అనిపిస్తుందని ఫాలోవర్స్, అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు. చీర కట్టులో సింపుల్ మేకోవర్‌తో, డీసెంట్ హెయిర్ స్టైల్‌తో సిగ్గుపడుతున్నట్లుగా ఫోటోలకు ఫోజులు ఇవ్వడం ద్వారా కయాదు చూపు తిప్పనివ్వడం లేదు. ఈ స్థాయి అందం ఉన్న కయాదు ఇండస్ట్రీలో ఇన్నాళ్లు గుర్తింపు దక్కించుకోలేక పోవడం విడ్డూరంగా ఉందనే కామెంట్స్ వస్తున్నాయి.

# బిగ్‌బాస్ 9 లోకి లక్స్‌పాప..



తెలుగులో కొన్నాళ్లు సందడి చేసి అటు బాలీవుడ్ షిఫ్ట్ అయిన అమ్మడు అక్కడ సినిమాలతో పాటు వెబ్ సీరీస్ లు కూడా చేసింది. లక్స్ పాప లక్స్ పాప లంచుకొస్తావా అంటూ బాలయ్యతో ఆడి పాడిన బ్యూటీ ఆశా షైనీ గుర్తుంది కదా.. ఆ అమ్మడు ఇప్పుడు ఫ్లోరా షైనీ గా పేరు మార్చుకుంది. తెలుగులో కొన్నాళ్లు సందడి చేసి అటు బాలీవుడ్ షిఫ్ట్ అయిన అమ్మడు అక్కడ సినిమాలతో పాటు వెబ్ సీరీస్ లు కూడా చేసింది. కొన్ని అడల్ట్ సీరీస్ లతో కూడా అమ్మడు వార్తల్లో నిలిచింది. తెలుగులో ఒక మోస్తారు ఇమేజ్ తెచ్చుకున్న ఫ్లోరా షైనీ మళ్లీ తెలుగు ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈసారి స్మాల్ స్క్రీన్ పై ఒక క్రేజీ రియాలిటీ షోలో అమ్మడు వస్తుందట. మృణాల్ బ్యాడ్ టైం మరీ ఇంతలానా..? బిగ్ బాస్ సీజన్ 9 లో ఫ్లోరా షైనీ.. బిగ్ బాస్ సీజన్ 9 లో ఫ్లోరా షైనీ వస్తుందట. ఇప్పటికే ఆమె ఎంపిక కన్ఫర్మ్ అయినట్టు తెలుస్తుంది. సీజన్ 9 లో సెలబ్రిటీస్ తో పాటుగా కామన్ మ్యాన్ కూడా ఉంటారు. మునుపటి సీజన్లలో లా ఒకరు కాకుండా ఈసారి కామన్ మ్యాన్ కూడా 5 దాకా వస్తారని తెలుస్తుంది. బిగ్ బాస్ సీజన్ 9 లో ఫ్లోరా షైనీ ఎంట్రీ దాదాపు ఫిక్స్ అన్నట్టే చెబుతున్నారు. అందుకోసం ఆమెకు భారీ రెమ్యునరేషన్ అందిస్తున్నారట. తెలుగు ఆడియన్స్ దాదాపు ఆమెను మర్చిపోయారు. ఎప్పుడో 10, 15 ఏళ్ల క్రితమే ఆమె తెలుగు సినిమాలు ఆపేసింది. ఫ్లోరా షైనా రాకతో బిగ్ బాస్ 9 రసవత్తరంగా మారుతుందని చెప్పొచ్చు. ఈ సీజన్ అసలే రణరంగం అంటూ హోస్ట్ నాగార్జున ముందే చెప్పేస్తున్నారు. షో కాన్సెప్ట్ అంతా కూడా కొత్తగా ఉంటుందట. ..

రజనీకాంత్ పెదరాయుడు ఎందుకు చేశాడంటే..? బిగ్ బాస్ అగ్నిపరీక్షలో కామన్ మ్యాన్.. బిగ్ బాస్ కామన్ మ్యాన్ సెలక్షన్ ప్రాసెస్ లో భాగంగా బిగ్ బాస్ అగ్నిపరీక్ష అంటూ ఒక షో మొదలైంది. ఆగస్టు22 నుంచి సెప్టెంబర్ 5 వరకు అది జియో హాట్ స్టార్ లో వస్తుంది. అందులో పాల్గొన్న 15 మంది కామన్ మ్యాన్ నుంచి ఐదుగురు హౌస్ లోకి సీజన్ 9 కంటెస్టెంట్స్‌గా వస్తారు. మరి వీరిలో ఎవరు ఆ ఛాన్స్ అందుకుంటారు అన్నది తెలియాల్సి ఉంది. బిగ్‌బాస్ సీజన్9 షోకి ముందే బిగ్ బాస్ అగ్నిపరీక్ష ఆడియన్స్‌ని ఎంగేజ్ చేస్తుంది. తప్పకుండా సీజన్9 కి జరిగిన 8సీజన్ల కన్నా ఎక్కువ రేటింగ్ తీసుకొచ్చేలా బిగ్‌బాస్ టీం ప్రయత్నాలు చేస్తుంది. సెప్టెంబర్ 6 నుంచి బిగ్ బాస్ సీజన్ 9 మొదలవుతుందని తెలుస్తుంది.




ఆశ్లీ క్రియేషన్స్ నిర్మిస్తున్న మిస్టీరియస్" చిత్రంలోని లిరికల్ సాంగ్ "అడుగు అడుగునా"ను హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సీ.వి. ఆనంద్ గారి చేతుల మీదుగా ఈ రోజు ఆవిష్కరించారు.పోలీసు అధికారుల అంకితభావం, నిబద్ధతను ప్రతిబింబించేలా చిత్రీకరించిన ఈ పాటను వీక్షించిన కమిషనర్ సీ.వి. ఆనంద్ గారు, కోమటిరెడ్డికి, అమెరికాలో స్థిరపడి ఉన్నా ఎన్నో సవాళ్లను అధిగమించి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్న నిర్మాత జయ్ వల్లందాస్‌కి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

విడుదల కార్యక్రమంలో హీరో రోహిత్ సాహిని, గౌతమ్, దర్శకుడు మహి కోమటిరెడ్డి, నిర్మాత జయ్ వల్లందాస్, సహనిర్మాత రామ్ ఉప్పు (బన్నీ రామ్) తదితరులు పాల్గొన్నారు.

# 'అడగడుగునా 'లిరికల్ సాంగ్ ఆవిష్కరణ


గాయకుడు ఎంఎల్ఆర్ కార్తికేయన్ గాత్రాన్ని, పాటను అద్భుతంగా విజువలైజ్ చేసిన తీరును ప్రశంసించారు. పోలీస్ సేవాస్ఫూర్తిని హృదయానికి హత్తుకునేలా ఆలపించినందుకు ఆయనను అభినందించగా, పాట రచనతో పాటు సంగీత దర్శకుడిగా వ్యవహరించిన ఎంఎల్ రాజాను కూడా మెచ్చుకున్నారు. కొత్త కోణంలో సస్పెన్స్ థ్రిల్లర్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి ప్రయత్నించిన దర్శకుడు మహి

మా చిత్రంలోని లిరికల్ పాటను సమయాన్ని కేటాయించి విడుదల చేసిన కమిషనర్ సీ.వి. ఆనంద్ గారికి నిర్మాత జయ్ వల్లందాస్, దర్శకుడు మహి కోమటిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. అడుగు అడుగునా" లిరికల్ వీడియో ఈ రోజు నుంచే ఆశ్లీ మ్యూజిక్ యూట్యూబ్ ఛానల్‌లో అందుబాటులో ఉంది. అందరూ వీక్షించి మా చిత్ర బృందాన్ని ఉత్తేజపరచాలని నిర్మాత జయ్ వల్లందాస్ కోరారు.

# స్టార్ హీరోయిన్‌గాదూసుకుపోతున్న బాలీవుడ్ నటి అలియాభట్

బాలీవుడ్ బ్యూటీ అలియా భట్ తెలుగు సినీ ప్రియులకు కూడా సుపరిచితురాలే. బీ టౌన్ లో స్టార్ హీరోయిన్‌గా కొంతకాలంగా దూసుకుపోతున్న ముద్దుగుమ్మ సౌత్ సినిమాల్లో నటించడానికి ఎప్పుడూ రెడీగా ఉంటుందనే చెప్పాలి. ఇప్పటికే తెలుగులో ఆర్‌ఆర్‌ఆర్ మూవీతో సందడి చేసిన విషయం తెలిసిందే. ఎస్ ఎస్ రాజమౌళి దర్శకత్వం వహించిన ఆ సినిమాలోతనయాక్టింగ్ తో సీతగా మెప్పించింది. మూవీలో ఆలియా కనిపించేది కొద్దిసేపే అయినా ఆడియన్స్‌ను ఫిదాచేసిందనే చెప్పాలి.ఇప్పుడు తెలుగులో మరోమూవీ చేసేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది.యంగ్ అడల్ట్ మూవీలో నటించనుంది అమ్మడు. వెంకటరమణ నేపథ్యమంతా విశా! 18 ప్లస్ వాళ్లు చూసే కంటెంట్ తో రూపొందే ఆ సినిమా షూటింగ్ అక్టోబర్ లో ప్రారంభం కానుంది. కళాశాల వాతావరణంలో కొత్త క్యాస్టింగ్ తో ఫ్రెష్ గా తీయబోతున్నారని సమాచారం. అమెజాన్ ప్రైమ్ వీడియో ఒరిజినల్ గా రూపొందనున్న ఆ మూవీకి నిర్మాతల్లో ఒకరిగా కూడా ఆలియా భట్ వ్యవహరించనుంది. ఎటర్నల్ సన్ షైన్ పిక్చర్స్ బ్యానర్‌పై నిర్మించనుండగా, చాక్ బోర్డు ఎంటర్టైన్మెంట్ బ్యానర్ సహా నిర్మాణ సంస్థగా వ్యవహరించనుంది.

శ్రీతి ముఖర్జీ దర్శకురాలిగా పరిచయం అవ్వనున్నారు. వార్2 డైరెక్టర్ అయాన్ ముఖర్జీ బంధువు అయిన ఆమె.. ఇప్పుడు ఆలియా భట్ తో డెబ్యూ మూవీ చేస్తుండవార్2ఖి మూవీ రివ్యూ అయితే అలియా శ్రీతి కాంబినేషన్ లో రానున్న సినిమా కథ వెనుక ఇంట్రెస్టింగ్ కథ ఉందని తెలిసింది. నిజానికి అలియా భర్త, స్టార్ హీరో రణబీర్ కపూర్ నటించిన వేక్ అప్ సిడ్ మూవీ అంటే ఆమెకు చాలా ఇష్టమట. ఆ మూవీ కథను అమ్మాయిల కోణంలో, కాస్త బోల్డ్ గా చెబితే బాగుంటుందని శ్రీతి ముఖర్జీకి చెప్పిందట అలియా. దీంతో ఇంకేముంది.. శ్రీతికి కాన్సెప్ట్ నచ్చి స్టోరీని డెవలప్ చేసినట్లు సమాచారం. ఇప్పుడు అలియా.. ఆ కథతో తీయనున్న సినిమాలో యాక్ట్ చేస్తున్నారు. తెలుగు సహా అన్ని భాషల్లో స్ట్రీమింగ్ అవ్వనుంది ఆ చిత్రం. అదే సమయంలో మరిన్ని మూవీల్లో నటిస్తూ అలియా బిజీగా ఉంది. చాముండా మూవీలో యాక్ట్ చేస్తున్నారు. కల్కి 2లో కూడా నటించనున్నారని టాక్ వస్తోంది. మరి అప్ కమింగ్ మూవీస్ తో ఎలాంటి హిట్స్ అందుకుంటారో వేచి చూడాలి.



## ముచ్చెన్నెలు మురిసె



పింగళి వెంకయ్య తెలుగు బిడ్డ
మహనీయుని హస్తాలతో
పురుడు పోసుకున్న మువ్వన్నెల
జాతీయ జెండా !
త్రివర్ణ పతాకమై ఎగిరే జెండా
ఆంగేయుల గుండెల్లో
ఫిరంగులు పేల్చిన జెండా
త్యాగధనుల ఫలితమై గుర్తుండ
గగన వీధుల్లో ఎగురుతుండ!
ప్రతి భారతీయుని కనుల నిండ
స్వాతంత్ర్య ఉత్సావాల పండగ
ఈ జెండాను చూస్తే శత్రువుల
గుండెల్లో దడ దడ !
భారతమాత మురిసిపోతుండ
ఎర్రకోటపై ఎగిరే జాతీయ జెండా
సమస్త భారతావనికి అండా దండా
ఈ మువ్వన్నెల జెండా!!

-బోనగిరి పాండురంగ

## సిరిపట్టు పీతాంబరానికీ అవార్డు..

చేనేత కూడా ఓ కళ.. దానిపై మన నేతకారులు చేసే ప్రయోగాలోన్నో ! అలా జారీ బుటాల్లో తెలంగాణ చరిత్ర ఆనవాళ్లను తీర్చిదిద్ది అందరినీ మెప్పించడమే కాదు, కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డునీ అందుకున్నారు వెల్ది రేఖ..



రేఖది రాజన్న సరిసిల్ల జిల్లా కేంద్రం. చదివించి పదో తరగతే. తాత, తండ్రుల కారణంగా నేతపై ఆసక్తిని పెంచుకున్నారు. భరనత వెల్ది హరిప్రసాద్ కూడా నేతకారుడే. పది హేనేళ్లుగా ఆయనకు సాయపడుతూ తన దగ్గరే నేతలో శిక్షణ తీసుకున్నారామె. చీరలను నేయడమే కాదు, మార్కెటింగ్‌పైనా అవగాహన పెంచుకున్నారు. తాజాగా చేనేత మగ్గంపై రాజన్న సిరిపట్టు పీతాంబరం చీరను నేశారు. దానిమీద కాకతీయులు, వేములవాడ రాజన్న చిత్రాలకు చోటిచ్చి చూపరులను ఆకర్షించారు. ఆ ప్రతిభకు గుర్తుగా కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డుకు ఎంపికయ్యారు. ' 48 అంగుళాల వెడల్పు, అయిదు మీటర్ల పొడవుతో ఆ చీరను తీరినచదిద్దా. బరువు 600 గ్రాములే. చీర అంచుల్లో కాకతీయుల శౌర్యానికి గుర్తు అయిన కళాతోరణం, కొంగు మీద వేములవాడ రాజన్న గోడమొక్కల చిత్రాలకు చొటిచ్చా. చీరంతా బుటాలుగా నూలు వడుకుతున్న మహిళల చిత్రాలుంటాయి. నేయడానికి 45 రోజులే పట్టినా డిజైనింగ్‌కి రెండేళ్లు కేటాయించా'ననే రేఖ.. భర్తతో కలిసి చేనేత రంగంలో చాలా అద్భుతాలే సృష్టించారు. రాష్ట్రపతి, ప్రధానుల ప్రశంసలూ పొందారు. మిస్ వరల్డ్ పోటీల్లో అగ్గి పెట్టెలో ఇమిడే 30 పట్టుచీరలు, పట్టుపీతాంబరాలను రాష్ట్ర పర్యాటక శాఖకు అందించారు. ఈ చీరలను ధరించి పోటీదారులు అందాల పోటీల్లో ర్యాంప్ వాక్‌నీ చేశారు. తాజా అవార్డు నా బాధ్యతను మరింత పెంచింది. నైపుణ్యాలను మరింత పెంచుకోవాలన్న ఆశను కలిగించింది. గొల్లభామ చీరల్లా సిరిపట్టు పీతాంబరానికీ ఆదరణ పెరగాలని కోరుకుంటున్నా అంటారు రేఖ.



## ఎక్కువ తల్లిపాలు దానం చేసిన తొలి మహిళ !



M.Selva Brindha

బిడ్డ మనసు తల్లికే తెలుసు. అయితే తను కన్నతల్లే కానక్కర్లేదు.. వెన్న లాంటి అమ్మ మనసుంటే చాలంటోంది సెల్వ దించా. ఇద్దరు బిడ్డలకు తల్లైన ఆమె.. అమృతతుల్యమైన చనుబాలను దానమిచ్చి అమ్మతనానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచింది. రెండేళ్ల పాటు సుమారు 300 లీటర్ల తల్లిపాలు దానంచేసి.. ఎంతోమంది నవజాత శిశువుల కడుపు నింపిన ఆమె.. ఆసియాలోనే ఇంత ఎక్కువ మొత్తంలో తల్లిపాలు దానం చేసిన తొలి మహిళగా ఘనత సాధించింది. అంతేకాదు.. 'ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్', 'ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్'లోనూ చోటు దక్కించుకున్న సెల్వ.. ఇటీవలే వీటికి సంబంధించిన సర్టిఫికెట్లు కూడా అందుకుంది.

ఈ నేపథ్యం లో ఈ సూపర్ మామ్ గురించి తెలుసుకుందాం..

స్వీయామభవంతో...! సెల్వది తమిళనాడులోని తిరుచిరాపల్లి. ఇంజినీరింగ్ పూర్తిచేశాక వివాహ బంధంలోకి అడుగుపెట్టిన ఆమె ప్రస్తుతం ఇద్దరు బిడ్డల తల్లి. మొదటి కాన్పుతో పోల్చితే.. 2023లో తన కూతురికి జన్మనిచ్చిన సమయంలో ఆమెలో చనుబాల ఉత్పత్తి రెట్టింపైంది. అయితే అదే సమయంలో తన పాప అనారోగ్యం కారణంగా ఆసుపత్రిలో చేరాల్సి వచ్చింది. అప్పుడే తల్లిపాల గురించి తెలుసుకున్నానంటోంది సెల్వ 'జాండిస్ కారణంగా నా రెండో బిడ్డను నాలుగు రోజుల పాటు ఆసుపత్రిలో ఎన్ఐసియులో ఉంచాల్సి వచ్చింది. ఆ సమయంలో బ్రెస్ట్ పంప్ సహాయంతో పాలు తీసి పాపకు పట్టమని డాక్టర్ చెప్పారు. ఈ కోరికనే మా పాపకు సరిపోగా.. అదనంగా మరిన్ని పాలు ఉత్పత్తయ్యేవి. వాటిని అక్కడే చికిత్స పొందుతున్న మరింతమంది చిన్నారులకు అందించారు. అప్పుడే ఇలాంటి నవజాత శిశువులకు తల్లిపాలు ఎంత ముఖ్యమో నాకు అర్థమైంది. అందుకే అదనంగా ఉత్పత్తయ్యే పాలు దానం చేయాలని ఆ క్షణమే నిర్ణయించుకున్నా. అంటోంది అమ్మ.

**అదో గొప్ప అనుభూతి !** తల్లిపాలు దానం చేయాలనుకున్న సెల్వ నిర్ణయాన్ని ఆమె భర్త ప్రవీణ్ కూడా ప్రోత్సహించారు. దీంతో డాక్టర్ సలహాలు, సూచనలు తీసుకున్న ఆమె.. 2023 ఏప్రిల్ నుంచి ఈ ప్రక్రియ మొదలుపెట్టింది. ఈ విధంగానే 2025 ఫిబ్రవరి వరకు.. దాదాపు 22 నెలల పాటు సుమారు 300.17 లీటర్ల తల్లిపాలు ట్రిచీ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి అందించబడింది. వైద్యుల సూచనల ప్రకారం తొలుత చనుబాలు ఇంట్లోనే ఫ్రిజ్‌లో భద్రపరిచే దాన్ని. వాటిని స్థానికంగా ఉన్న 'అమృతం బ్రెస్ట్ మిల్క్ డొనేషన్' అనే స్వచ్ఛంద సంస్థకు చెందిన వలంటీర్ల సహాయంతో ప్రభుత్వాసుపత్రికి పంపించింది. అక్కడి వైద్యులు వీటిని ఓసారి పరీక్షించి.. చికిత్స పొందుతున్న చిన్నారులకు పట్టేవారు. వివిధ అనారోగ్యాలతో సతమతమవుతోన్న ఎంతోమంది పసిపిల్లలకు ఈ పాలు అందించడం ఓ గొప్ప అనుభూతి. ఇవి వాళ్ల ఆకలి తీర్చడమే కాదు.. వారి ఇమ్యూనిటీని పెంచి ఆయా ఆరోగ్య సమస్యలతో పోరాడే శక్తినిస్తాయి. రక్తదానం, అవయవ దానం ఎంత గొప్పవో... చనుబాలు దానం చేయడం కూడా అంతే గొప్ప విషయం. కాబట్టి చనుబాలు దానమివ్వడానికి మహిళలు ముందుకు రావాలి.. అని కోరుతోంది సెల్వ ఇలా ఆసియాలోనే ఎక్కువ మొత్తంలో తల్లిపాలు దానం చేసిన తొలి మహిళగా ఘనత సాధించిన ఆమె, 'ఆసియా బుక్ రికార్డ్ ఆఫ్స్', ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లోనూ చోటు దక్కించుకుంది. వీటికి సంబంధించిన సర్టిఫికెట్లు ఇటీవల అందుకోవడంతో సెల్వ కథ నెట్టింట్లో వైరల్‌గా మారింది. ఎంతోమంది ఆమె చేసిన మంచి పనిని ప్రశంసిస్తున్నారు.



## ఐదు వందల అడుగులు వేయాలి

**మహిళలు ఇంటిపనీ, వంటపనీ, కుటుంబ బాధ్యతల్ని ఎంత గొప్పగా సమన్వయం చేసుకుంటున్నా..** కాసేపు వ్యాయామం చేయడానికి బద్ధకనఇస్తారట. రోజంతా పనిచేస్తున్నా.. ఇక ప్రత్యేకంగా వ్యాయామం చేయాలా అని కొందరు, బాధ్యతల భారంతో అలసిపోతున్నాం.. అంత ఓపికేఉండటం లేదు అని మరికొందరూ ఎక్సర్‌సైజ్‌లు చేయడాన్ని తప్పించుకుంటున్నారంటోంది ఓ అధ్యయనం. అయితే, పనెంత చేసినా, ప్రశాంతంగా నడిచే నడక, కసరత్తులే లెక్క అని చెబుతున్నారు నిపుణులు. మరి ఈ పని ఇకనైనా ప్రారంభిద్దాం అనుకుంటేఒ పదిహేను రోజుల పాటు ఓ ఐదు వందల అడుగులైనా నడవండి. అది క్రమంగా అలవాటుగా మారుతుంది అంటున్నారు. అంతేకాదు మరికొన్ని సూచనలూ చేస్తున్నారు. ఉదయం లేచి వాకింగ్ చేసే అలవాటు లేనప్పుడు కనీసం రాత్రి భోజనం చేశాక చేయండి. దీనివల్ల నడుము చుట్టూ ఉన్న కొవ్వు త్వరగా కరుగుతుంది. నిద్రా హాయిగా పడుతుంది. అంతేకాదు, రక్తంలో చక్కె స్థాయులు అదుపులోకి వస్తాయి. ఇన్సులిన్ శాతం పెరుగుతుంది. నడిస్తే రక్తంలో ట్రైగ్లిరాయిడ్లు అదుపులోకి వస్తాయి. ఫ్యాటీ లివర్ వంటి వ్యాధులూ ఇబ్బంది పెట్టవు. కొలెస్ట్రాల్ నియంత్రణలోకి వస్తుంది. మర్నాడు ఉదయమూ ఉత్తేజంగా లేవగలుగుతారట. ఇది ఉత్పాదక సామర్థ్యంపైనా ప్రభావం చూపిస్తుందట.



## మనం తెలుసుకోవాలి..

మన దేశంలో బాలికల కోసం 1847 వరకు ప్రత్యేకంగా పాఠశాల లేదు. బాల్య వివాహాలు, విద్య నిరాకరణకు వ్యతిరేకంగా ఈశ్వరచంద్ విద్యాసాగర్, రాజా రామ్మోహన్ రాయ్ వంటి అభ్యుదయ వాదులు పోరాటం జరిపారు. అలాగే కాళీకృష్ణమిత్ర, విద్యావేత్త పేరీ చరణ్ సర్కార్ బాలికలకు విద్యనందించాలని ప్రచారం చేశారు. వీటి ఫలితంగా 1847లో బెంగాల్‌లో కాళీకృష్ణ బాలికల ఉన్నత పాఠశాల స్థాపన జరిగింది. ఆ తర్వాత సంఘసంస్కర్తలు జ్యోతిరావ్ పూలే, సావిత్రీబాయి పూలే 1848లో పుణెలో బాలికల పాఠశాలలను ప్రారంభించగా, మరో రెండు బాలికల పాఠశాలలను 1851–52లో తెరిచారు.



## మురిసేలా మందారం..

మన ముంగిట్లో హైబిస్కస్ రోజా సైనెన్సిస్. ఇది ఎరుపు, పసుపు, తెలుపు, కాషాయం, గులాబీ.. ఇలా బోలెడు రంగులు, వివిధ ఆకృతుల్లో చెట్టు నిండా పూలతో కనువిందు చేస్తుంది. ఈ పూలలోని మకరందం కోసం సీతాకోక చిలుకలు, హమ్మింగ్ బర్డ్స్ దీనిపై వాలుతూ మరింత ఆకర్షణ తెస్తాయి.



మొక్కలెన్ని ఉన్నా.. మందారం ప్రత్యేకం. రకరకాల వర్ణాలు, ఆకృతుల్లో.. పెద్ద పెద్ద పూలతో నిండుగా విరబూ స్తుంది. నేలలోనే కాదు కుండీల్లోనూ చక్కగా విరబూస్తుంది. మరి దీన్నెలా పెంచాలో చూద్దామా..

ఈ మొక్క ఉష్ణ సమశీతోష్ణ మండల వాతావరణంలో సులువుగా ఎదుగుతుంది. మందారాన్నే దీన్ని చైనీస్ రోజ్ అని కూడా అంటారు. దీని శాస్త్రీయ నామం.. ఈ పువ్వు, ఆకుల్లో ఔషధ గుణాలెన్నో అందుకే ఆయుర్వేద వైద్యంలో విరివిగా వాడతారు. మందార మొక్కకు ఆరు నుంచి ఎనిమిది గంటల పాటు నేరుగా సూర్యరశ్మి తగిలేచోట నాటుకోవాలి. కుండీల్లో పెంచాలనుకున్నప్పుడు మూడొంతుల ఎర్రమట్టికి ఒక వంతు వర్మీ కంపోస్ట్, రెండు టేబుల్ స్పూన్ల వేపపిండి కలిపి కుండీల్లో నింపుకోవాలి. నేలలో పిహెచ్ బ్యాలెన్స్ చేసేందుకు వేర్ల దగ్గర మట్టిని గుల్లచేసి రెండు చెంచాల ఎప్సమ్ సాల్ట్ వేయాలి. ఇలా నెలకోసారి చేస్తే సరి. లేదంటే నిమ్మతొక్కల పొడి, వెనిగర్ వంటివీ చల్లుకోవచ్చు. పూలు ఎక్కువగా రావాలంటే మాత్రం ప్రతి పదిహేను రోజులకోసారి 16:16:16 ఆల్‌పర్పస్ ప్లాంట్ ఫుడ్‌ని అందించాలి. పొటాషియం ఎక్కువగా ఉన్న ఎన్‌పికె ఎరువునీ ఈ కాలంలో వాతావరణంలో వేడి ఎక్కువగా ఉంటుంది కాబట్టి రెండు పూటలా నీళ్లు అందించాలి. ఈ మొక్కకు చీడపీడల సమస్య ఎక్కువ. తెల్లతోమ, పేనుబంక, బూడిద తెగులు వంటివి కనిపిస్తాయి. ప్రారంభదశలో వ్యాధిని గుర్తిస్తే ఆకుల్ని కత్తిరించి దూరంగా పడేయాలి. లేదంటే సబ్బునీళ్లతో బలంగా మొక్కపై నీళ్లను చల్లడం వల్లా ఉపయోగం ఉంటుంది. ఈమొక్కల ముదురు కాండాలను కణుపుల వరకూ కత్తిరించి అంటుకట్టకుని కూడా పెంచొచ్చు.




## జుట్టుకు సహజ చిట్కాలు !

**జుట్టును స్ట్రెయిట్‌గా, కర్లీగా, అలల మాదిరిగా.. ఇలా ఎలా పడితే అలా మార్చుకోవడానికి ప్రస్తుతం చాలామంది అమ్మాయిలు మార్కెట్లో దొరికే వివిధ రకాల హెయిర్‌స్టైలింగ్ టూల్స్ ఉపయోగించడం పరిపాటే! అయితే వీటి వల్ల జుట్టు అప్పటికప్పుడు అందంగా కనిపించచ్చు.. కానీ వీటి నుంచి వెలువడే** అధిక వేడి కారణంగా కుదుళ్లు, జుట్టు ఆరోగ్యం దెబ్బతింటుందని చెబుతున్నారు నిపుణులు. చివర్లు చిట్లిపోవడం, జుట్టు పొడిబారిపోవడం, గడ్డి లాగా తయారవడం, తెగిపోవడం.. వంటివి జరుగుతూయి. అయితే ఇలా వేడి కారణంగా దెబ్బతిన్న జుట్టును తిరిగి పూర్వపు స్థితికి తెచ్చుకోవాలంటే కొన్ని సహజసిద్ధమైన చిట్కాలు పాటించాలంటూన్నరు నిపుణులు. అవేంటో తెలుసుకుందాం ...



**కొబ్బరినూనె మాస్క్‌తో...** తేమ కోల్పోయి పొడిబారిన జుట్టును తిరిగి రిపేర్ చేయడానికి కొబ్బరినూనె చక్కటి ప్రత్యామ్నాయం అంటూన్నారు నిపుణులు. ఇది జుట్టు కోల్పోయిన తేమను తిరిగి అందించి వెంట్రుకలు కుదుళ్ల నుంచి బలంగా పెరిగేలా చేస్తుంది. ఇందుకోసం.. ఒక టేబుల్‌స్పూన్ ఆర్గాన్ ఆయిల్, రెండు టేబుల్‌స్పూన్ల కొబ్బరి నూనెలో.. ఒక విటమిన్ 'ఇ' క్యాప్సూల్, కొద్దిగా షియా బటర్ వేసి.. వీటన్నింటినీ బాగా కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని జుట్టుకు పట్టించి గంట తర్వాత గాఢత తక్కువగా ఉండే షాంపూతో తలస్నానం చేయాలి. ఇఆ తరచూ చేయడం వల్ల వేడి వల్ల డ్యామేజ్ అయిన జుట్టు తిరిగి తేను సంతరించుకుంటుంది. ఈ చిట్కా జుట్టు రాలడాన్ని తగ్గించడంలోనూ సమర్థంగా పనిచేస్తుంది.

**మీది కర్లీ హెయిరా ?** ఉంగరాల జుట్టున్న వారి వెంట్రుకలుసాధారణంగానే పొడిబారినట్లుగా, గడ్డిలాగా కనిపిస్తాయి. అలాంటి వారు తమ జుట్టుకు హీటింగ్ ఉత్పత్తుల్ని వాడితే అది మరింత డ్యామేజ్ అవుతుంది. ఈ సమస్య నుంచి ఉపశమనం పొందాలంటే ఎప్సంసాల్ట్ చక్కటి ప్రత్యామ్నాయం! ఇందుకోసం.. కండిషనర్, ఎప్సంసాల్ట్.. రెండింటినీ సమపాళ్లలో తీసుకొని కొద్దిగా వేడిచేయాలి. షాంపూతో తలస్నానం చేసిన తర్వాత ఈ మిశ్రమాన్ని కుదుల్లు, జుట్టుకు పటించాలి. ఆపై అరగంట పాటు అలాగే ఉంచుకొని చల్లటి నీళ్లతో కడిగేస్తే సరిపోతుంది. ఈ చిట్కా వల్ల పొడిబారిన కుదుళ్లు, జుట్టు తిరిగి తేమను సంతరించుకుంటాయి.



**కెఫీన్‌తో రిపేర్!....** బ్లో డ్రయర్స్, ఇతర హెయిర్‌స్టైలింగ్ టూల్స్ వల్ల జుట్టు చిక్కులు కడుతుంది. ఇలాంటి జుట్టును రిపేర్ చేయడం టీతోనే సాధ్యమంటున్నా నిపుణులు. ఇందుకోసం ముందుగా.. కొన్ని తేయాకులు/టీ పొడిని వేసి మరిగించాలి. ఈ మిశ్రమం చల్లారాక జుట్టు, కుదుళ్లపై నుంచి పోసి.. ఆపై జుట్టుకు టవల్ చుట్టేయాలి. ఇలా ఇరవై నిమిషాల పాటే ఉంచుకొని ఆపై చల్లటి నీటితో తలస్నానం చేస్తే చక్కటి ఫలితం ఉంటుంది. ఈ టీ మిశ్రమంలోని కెఫీన్ జుట్టుకు, కుదుళ్లకు సహజసిద్ధమైన తేమను అందిస్తుంది. తద్వారా జుట్టు సిల్కీగా తయారై.. చిక్కులు కట్టకుండా జాగ్రత్తపడచ్చు.



## కలశారాధన అంతరార్థం

హైందవ ధర్మంలో కలశాన్ని దైవస్వరూపంగా ఆరాధించటం ఆనవాయితీ. దీని వెనుక పౌరాణిక నేపథ్యం ఉంది. శ్రీమహావిష్ణువు నాభి నుంచి పద్మం పుట్టింది. అందులో సృష్టి కారకుడైన చతుర్ముఖ బ్రహ్మ ఉద్భవించాడు. ఆయన ఈ జనావళిని సృష్టించాడు. 'కలశం'లోని నీరు సృష్టి ఆవిర్భవించటానికి కారణభూతమైన జలానికి ప్రతీక. అది అందరికీ జీవశక్తి ప్రదాత. కలశం మీద ఉంచిన మామిడాకులు, నారికేళం ఈ సృష్టికి ప్రతీకలు. కలశం చుట్టూ కట్టిన దారం ఈ సృష్టితో కలిపి ఉంచే ప్రేమకు సూచన. అందుకే కలశాన్ని శుభప్రదంగా భావించి, ఏ దైవ కార్యక్రమంలోనైనా స్థాపన చేసి ఆరాధిస్తారు. ఆ కలశంలోకి సమస్త నదుల జలాల్ని ఆహ్వానిస్తారు. సర్వ వేద విజ్ఞానాన్నీ, సకల దేవతల ఆశీస్సుల్ని అందులోకి ఆవాహన చేస్తారు. అలా చేసిన తర్వాత కలశంలోని జలాన్ని అభిషేకంతో సహా అన్ని రకాల క్రతువులకూ వాడతారు. దేవతలు, రాక్షసులు క్షీ రసాగరాన్ని మధించినప్పుడు.. అందులోంచి ధన్వంతరి స్వామి అమృత కలశంతో ప్రత్యక్షమయ్యాడు. ఆ కలశంలోని అమృతం జరామరణ భయం లేకుండా చేస్తుంది. త్రిమూర్తులైన బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు తమ భార్యలైన సరస్వతి, లక్ష్మి, పార్వతీదేవిలతో కలశంలో నివసిస్తారని పురాణాలు చెబుతు న్నాయి. అలాగే లక్ష్మీదేవి పద్మంలో కొలువై ఉండగా.. ఆమెకు చెరో వైపున రెండు ఏనుగులు తమతొండాలతో కలశ జలాన్ని అభిషేకిస్తున్న దృశ్యం చిత్రాల్లో కనిపిస్తుంది.





ఆధ్యాత్మికం

## తిరంగా బర్ఫీ



**కావలసినవి :** వేపుడు సెనగలు–రెండు కప్పులు, పంచదార కప్పు, బాదం, జీడిపప్పు, పిస్తా పలుకులు–పది చొప్పున, యాలకుల పొడి–చిటికెడు, నెయ్యి–నాలుగు టేబుల్‌స్పూన్లు, మీగడ–పావుకప్పు, చిక్కటిపాలు – అరకప్పు, ఆరెంజ్‌ఫుడ్ కలర్, గ్రీన్‌ఫుడ్ కలర్–టీస్పూన్ చొప్పున.

**తయారీ :** వేపుడు సెనగలను పొట్టు తీసుకుని పక్కన పెట్టుకోవాలి. పంచదార, బాదం, జీడిపప్పు పలుకులను మిక్సీ జార్‌లో వేసి పొడి చేసుకోవాలి. తర్వాత సెనగలు వేసి మెత్తగా పొడి చేసుకోవాలి. ఈ రెండిటిని వెడల్పాటి గిన్నెలో వేసి, నెయ్యి, మీగడ జతచేసి బాగా కలపాలి. మీగడ బదులు మిల్క్‌పౌడర్ కూడా వేసుకోవచ్చు. కొంచెం కొంచెంగా పాలు పోస్తూ పిండిని ముద్దలా చేయాలి. దీన్ని మూడు భాగాలు చేసుకోవలి. ఒకదాంట్లో ఆరెంజ్‌ఫుడ్ కలర్, మరోదాంట్లో గ్రీన్‌ఫుడ్‌కలర్ వేసిబాగా కలపాలి. ప్లేటుకు నెయ్యిరాసి జీడిపప్పు, బాదం, పిస్తా పలుకులు వేసుకోవాలి. ముందుగా ఆరెంజ్ రంగులో ఉన్న ముంద వేసి ప్లేటునిండా పరచాలి. తర్వాత తెల్లని ముద్దను, చివరగా పచ్చ రంగు ఉన్న ముద్దను వేసి సమానంగా పరచాలి. గంటపాటు కదపకుండా పక్కనపెట్టేయాలి. తర్వాత చాకుతో నలుచదరంగా ముక్కలు చేసుకోవాలి. అంతే మూడు రంగుల ముచ్చటైన బర్ఫీ రెడీ.



## వరల్డ్ గేమ్స్‌లో.. స్కేటింగ్‌లో ఆర్యకు పతకం మిస్

**న్యూఢిల్లీ:** వరల్డ్ గేమ్స్ 2025లో ఇన్‌లైన్ స్కేటింగ్‌లో ఆర్యన్‌పాల్ 4వ స్థానంలో నిలిచి చారిత్రాత్మక పతకాన్ని కోల్పోయాడు. అంతకు ముందు పూల్ హేబాల్ మిక్స్‌డ్ ఈవెంట్ కాంస్య పతక మ్యాచ్‌లో క్యూయిస్ట్ శివమ్ అరోరా వైఫల్యం చెందిన తర్వాత భారత్ వరుసగా ఓటమి చెంది నాల్గవ స్థానంలో నిలవడం ఇది రెండవసారి. చైనాలోని చాంగ్డులో గురువారం జరిగిన ఇన్‌లైన్ స్కేటింగ్ ప్రోగ్రామ్‌లో ఆర్యన్‌పాల్ సింగ్ ఘుమాన్ ఓటమిపాలై స్వల్ప దూరంలో పతకాన్ని సాధించడంలో విఫమయ్యాడు. పురుషుల 200 మీటర్ల డ్యూయల్ టైమ్ ట్రయల్స్ ఈవెంట్‌లో ఆడుతున్న ఆర్యన్‌పాల్, క్వాలిఫైయింగ్ రౌండ్‌లో 17.818 సెకన్ల సమయంతో 8వ స్థానంలో నిలిచి ఫైనల్‌కు చేరుకున్నాడు. అతను ఫైనల్స్‌లో తన సమయాన్ని గణనీయంగా 17.664 సెకన్లకు పెంచుకున్నాడు, కానీ కొలంబియాకు చెందిన జాన్ ఎడ్వర్ టాస్కాన్ హోల్గుయిన్ చేతిలో 0.083 సెకన్ల తేడాతో పతకాన్ని కోల్పోయాడు. ఆర్యన్‌పాల్ ఇంకా ట్రాక్‌లో మరో రెండు ఈవెంట్‌లు ఉన్నాయి, పురుషుల స్ప్రింట్ 500 మీటర్లు + డి మరియు పురుషుల స్ప్రింట్ 1000 మీటర్ల ఈవెంట్లలో ఆర్యన్ పతకం సాధించడానికి మరో అవకాశం పొందుతాడు. కాగా రాకెట్‌బాల్‌లో జరిగిన మహిళల, పురుషుల వ్యక్తిగత ఈవెంట్లలో భారతదేశానికి చెందిన శిపా దేవి మరియు జ్యోతికళ్యాణ్ కోసెట్టి మొదటి రౌండ్‌లోనే నిష్క్రమించారు.

### మహిళల టి20లో 0 రన్‌కే

# 10 మంది ఔట్

### నాలుగు పరుగులకే ఆలౌట్

### 2 బంతుల్లోనే మ్యాచ్ గెలుపు






**న్యూఢిల్లీ:** క్రికెట్‌లో రికార్డులు బద్దలు కొట్టడం, తక్కువ స్కోరుకే ఆలౌట్ అవ్వడం సాధారణమే. అసలు టీ20 క్రికెట్ అంటేనే ఉత్కంఠ భరితమైన మ్యాచ్‌లు, భారీ స్కోర్లు, సిక్సర్ల వర్షం. కానీ, కొన్నిసార్లు క్రికెట్ అనూహ్యమైన పరిస్థితులను సృష్టిస్తుంది. అలాంటి ఒక అద్భుతమైన సంఘటన క్రికెట్ చరిత్రలో తాజాగా జరిగింది. రాజస్థాన్‌లో జరిగిన ఒక మహిళల టీ20 మ్యాచ్‌లో ఇంతవరకు ఎవరూ చూడని ఒక అసాధారణమైన సంఘటన జరిగింది. ఒక జట్టులోని 10 మంది బ్యాట్స్‌మెన్‌లు డకౌట్ కావడం, ఆ జట్టు మొత్తం 4 పరుగులకే ఆలౌట్ అవడం, ప్రత్యర్థి జట్టు కేవలం రెండు బంతుల్లోనే మ్యాచ్ గెలుచుకోవడం జరిగింది. ఇది క్రికెట్ చరిత్రలోనే ఒక వింతైన రికార్డు. ఈ మ్యాచ్ క్రికెట్ ప్రపంచాన్ని ఆశ్చర్యంలో ముంచెత్తింది. రాజస్థాన్ క్రికెట్ అసోసియేషన్ సీనియర్ మహిళల టీ20 టోర్నమెంట్ నిర్వహించింది. జైపూర్‌లోని సవాయ్ మాన్‌సింగ్ స్టేడియంలో సికర్, సిరోహి జిల్లాల మధ్య ఈ మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ చేసిన సిరోహి జట్టు బ్యాటింగ్ పేకమేడలా కూలిపోయింది. ఒకరి తర్వాత ఒకరు పెవిలియన్ బాట పట్టారు. 9వ స్థానంలో వచ్చిన బ్యాట్స్‌మెన్ మాత్రమే 2 పరుగులు చేశాడు. మిగిలిన 10 మంది బ్యాట్స్‌మెన్‌లు ఒక్క పరుగు కూడా చేయకుండా డకౌట్ అయ్యారు. ఎక్స్‌ట్రాల ద్వారా మరో 2 పరుగులు రావడంతో, సిరోహి జట్టు మొత్తం స్కోరు కేవలం 4 పరుగులకు ఆలౌట్ అయింది. సిరోహి జట్టు ఇచ్చిన 5 పరుగుల లక్ష్యం సికర్ జట్టుకు చాలా సులువుగా మారింది. సికర్ జట్టు ఓపెనర్లు కేవలం 2 బంతుల్లోనే లక్ష్యాన్ని ఛేదించారు. ఇలా కేవలం 2 బంతుల్లో మ్యాచ్ గెలిచి, 10 వికెట్ల తేడాతో సికర్ జట్టు ఘన విజయం సాధించింది. ఈ రికార్డు పురుషుల క్రికెట్‌లో ఇప్పటివరకు జరగలేదు. ఈ మ్యాచ్ టీ20 క్రికెట్ చరిత్రలో ఒక విచిత్రమైన, మరచిపోలేని సంఘటనగా నిలిచిపోయింది.

### పురుషుల హండ్రెడ్ లీగ్‌లో

# సూపర్ ఛార్జర్స్ థ్రిల్లింగ్ విక్టరీ

### చివరి బంతికి సిక్సర్‌తో గెలుపు



**న్యూఢిల్లీ:** పురుషుల హండ్రెడ్ లీగ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంచైజీకి చెందిన నార్తన్ సూపర్ ఛార్జర్స్ సంచలన విజయం సాధించింది. నరాలు తెగే ఉత్కంఠ నడుమ సధరన్ బ్రేవ్‌తో జరిగిన మ్యాచ్‌లో చివరి బంతికి గెలుపొందింది. గెలుపునకు 5 పరుగులు కావాల్సిన తరుణంలో గ్రహం క్లార్క్ నమ్మశక్యం కాని రీతిలో ఆఖరి బంతిలో సిక్సర్ బాది సూపర్ ఛార్జర్స్‌ను గెలిపించాడు.

తైమాల్ మిల్స్ వేసిన స్లో డెలివరీని క్లార్క్ అద్భుతంగా అందిపుచ్చుకున్నాడు. ఈ సిక్సర్‌తో సధరన్ బ్రేవ్ వరుసగా విజయాలకు బ్రేక్ పడింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన సధరన్ బ్రేవ్ లారీ ఇవాన్స్ (53), జేమ్స్ కోల్స్ (49 నాటౌట్) రాణించడంతో నిర్ణీత 100 బంతుల్లో 5 వికెట్లు నష్టానికి 139 పరుగులు చేసింది.

సూపర్ ఛార్జర్స్ బౌలర్లలో జేకబ్ డఫీ 3, మిచెల్ సాంట్నర్ 2 వికెట్లు తీశారు. అనంతరం ఓ మోస్తరు లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన సూపర్ ఛార్జర్ ఆది నుండి క్రమం తప్పకుండా వికెట్లు కోల్పోతూ గెలుపు కష్టమన్నట్లుగా సాగింది. అయితే గ్రహం క్లార్క్ మ్యాచ్ స్వరూపానేనన మార్చేశాడు. కీలక తరుణంలో 24 బంతుల్లో 3 ఫోర్లు, సిక్సర్ సాయంతో అజేయమైన 38 పరుగులు చేసి తన జట్టును విజయ తీరాలకు చేర్చాడు. అతడికి మిచెల్ సాంట్నర్ (24) సహకరించాడు.

అంతకు ముందు జాక్ క్రాలే (29), హ్యారీ బ్రూక్ (24) ఓ మోస్తరు స్కోర్లు చేసి సూపర్ ఛార్జర్స్‌ను మ్యాచ్‌లో ఉంచారు. బ్రేవ్ బౌలర్లలో ఓవర్టన్ 3, జోఫ్రా ఆర్చర్, తైమాల్ మిల్స్ తలో 2 వికెట్లు తీశారు.

### సిన్సినాటి ఓపెన్‌లో క్వార్టర్స్‌లోకి

# సబలెంకా, స్వియాటెక్



**న్యూఢిల్లీ:** సిన్సినాటి ఓపెన్ క్వార్టర్ ఫైనల్‌కు ప్రపంచ నంబర్ 1 అరినా సబలెంకా, నంబర్ 3 సీడ్ ఇగా స్వియాటెక్ దూసుకెళ్లారు. గురువారం జరిగిన టోర్నీలో డిఫెండింగ్ ఛాంపియన్ సబలెంకా స్పెయిన్‌కు చెందిన జెస్సికా బౌజాస్ మనైరోను 6-1, 7-5 తేడాతో ఓడించింది. ఈ సీజన్‌లో ఇది ఆమెకు 50వ విజయం. 1 గంటా 35 నిమిషాల్లో సొరానా సిర్‌స్టియాపై 6-4, 6-3 తేడాతో ఓటమి పాలైన స్వియాటెక్ వరుసగా మూడో సిన్సినాటి ఓపెన్ క్వార్టర్ ఫైనల్‌కు చేరుకుంది. స్వియాటెక్ మ్యాచ్‌ను మెరుపు వేగంతో ప్రారంభించి, తక్షణ బ్రేక్‌కి దారితీసే క్రమంలో ముగ్గురు క్లీన్ విన్నర్లను ఓడించింది మొదటి సెట్ అంతా ఆమె ఆధిక్యాన్ని కొనసాగించింది. సిర్‌స్టియా చేసిన రెండు డబుల్ ఫాల్ట్‌లు పోల్‌కు రెండవ సెట్‌లో కూడా ఆధిక్యాన్ని అందించాయి. తరువాతి గేమ్‌లో స్వియాటెక్ తన సొంత రెండు ఫాల్ట్‌లతో ముందుకెళ్లింది. స్వియాటెక్ రెండవసారి సర్వ్‌ను వదులుకునే ముందు 4-1 ఆధిక్యాన్ని సాధించింది. ప్రస్తుత క్యాలెండర్‌లో స్వియాటెక్ ఇంకా ఫైనల్‌కు చేరుకోకుండా ఆడిన మూడు జూగితి 1000 ఈవెంట్‌లలో సిన్సినాటి ఒకటి. గత రెండు సంవత్సరాలలో ఆమె ఇక్కడ సెమీఫైనలిస్ట్‌గా నిలిచింది, 2023లో ఆ దశలో కోకో గౌఫ్ చేతిలో, గత సంవత్సరం సబలెంకా చేతిలో ఓడిపోయింది. ఆమె తదుపరి 12వ సీడ్ ఎకటెరినా అలెగ్జాండ్రోవాను 3-6, 7-6 (75), 6-1తో ఓడించిన అన్నా కాలిన్స్కయాను ఎదుర్కొంది.

### సెయింట్ లూయిస్ రాపిడ్ బ్లిట్జ్‌లో..

# గుకేష్ వరుస విజయాలు




**న్యూఢిల్లీ:** సెయింట్ లూయిస్ రాపిడ్ బ్లిట్జ్ టోర్నమెంట్‌లో భారత్ గ్రాండ్ మాస్టర్ గుకేష్ కరువానాను ఓడించాడు. చివరి రెండు రాపిడ్ గేమ్‌లలో గుకేష్ వరుసగా రెండు విజయాలను నమోదు చేశాడు. అమెరికాలోని మిస్సోరిలో జరిగిన 2025 సెయింట్ లూయిస్ రాపిడ్ బ్లిట్జ్ టోర్నమెంట్‌లో గ్రాండ్ మాస్టర్ దొమ్మరాజు గుకేష్ ర్యాపిడ్ ప్రోగ్రామ్ చివరి రౌండ్‌లో టోర్నమెంట్ లీడర్ ఫాబియానో కరువానాను ఓడించి ఆశ్చర్యపరిచాడు. వరుసగా మూడో రోజు, గుకేష్ తన మొదటి మ్యాచ్‌లో 43వ ఎత్తుగడలో కేవలం 2 సెకన్ల వ్యవధిలో రెండు పాన్‌లను తప్పుదారి పట్టించి, యుఎస్‌ఎకు చెందిన లీనియర్ డొమింగ్యూజ్ చేతిలో ఓటమిని ఎదుర్కొన్నాడు. అయితే, తదుపరి అతను బలంగా పుంజుకుని, తరువాతి రౌండ్లలో అమెరికా కు చెందిన వెస్లీ సో, చివరి రౌండ్లో లీడర్ ఫాబియానో కరువానాపై వరుసగా రెండు విజయాలను నమోదు చేశాడు.

గుకేష్ కరువానా నాలుగు మ్యాచ్‌ల విజయ పరుగుకు బ్రేక్ వేసి టోర్నమెంట్‌లో అతనికి తొలి ఓటమిని అందించాడు. రాపిడ్ విభాగంలో 16/18 పాయింట్లతో కొత్త గ్రాండ్ చెస్ టూర్ రాపిడ్ బ్లిట్జ్ రికార్డును నెలకొల్పకుండా అడ్డుకున్నాడు. మూడవ రోజు ఈ రెండు విజయాలతో, గుకేష్ ఇప్పుడు తొమ్మిది రాపిడ్ రౌండ్లలో 10 పాయింట్లతో ఎగబాకాడు, 18గేమ్‌ల బ్లిట్జ్ ప్రోగ్రామ్ వైపు వెళ్లే ముందు పోడియంకు కేవలం ఒక పాయింట్ దూరంలో ఉన్నాడు. ఫాబియానో కరువానా 14 పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగాడు. అతని దేశస్థుడు లెవాన్ అరోనియన్ 13 పాయింట్లతో రెండవ స్థానంలో నిలిచాడు.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.